VISALAANDHRA, VIJAYAWADA-4 Phone 376

● ● ● Regd No. H-303

విశాలాంధ్ర

701882

సంపుటి 14 సంచిక 284] విజయవాడ • 31-12-1964 గురువారం [6 పేజీలు 8 పై

ద. నెల్లూరుజిల్లా సమితి సభ్యులు శ్రీ దశరథరామయ్య అరెస్టు

నెల్లూరు, డిసెంబరు 30

దక్షిణ నెల్లూరుజిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యులు సౌత్ మోపూరు పంచాయితీ అధ్యక్షుడు అయిన శ్రీ సముజాల దశరథ రామయ్యను నేడుదయం రక్షణచట్టం క్రింద అరెస్టుచేశారు. పోటీపార్టీ నాయకులు జక్కా వెంకయ్య జొన్న కోటయ్య గారలనుకూడా అరెస్టు చేశారు. వీరిని రాజమండ్రి సెంట్రల్ జైలుకు తీసుకువెళుతున్నారు

కుష్ఠు సమస్త మహావ్యాధులకు బొల్లి మొదట నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
లెప్రిసిన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంధే రఘురామ గుప్త
అమర జ్యోతి ప్రొడక్ట్స్ మార్కాపురం కర్నూలు జిల్లా

దేశవ్యాపితంగా పోటీ కమ్యూనిస్టుపార్టీ నాయకుల అరెస్టు

త్రిచూర్‌లో శ్రీ సుందరయ్య, గోపాలన్, బసవపున్నయ్య, రామమూర్తి, సూర్జిత్ లనిర్బంధం

దేశరక్షణచట్టాన్ని దుర్వినియోగపరచి ప్రభుత్వం పెద్దయెత్తున సాగించిన దారుణ చర్య

ఆంధ్ర ప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోను విస్తృతంగా అరెస్టులు జరిపినట్లు వార్తలు

విజయవాడ డిసెంబరు 30

దేశరక్షణ చట్టంక్రింద నేటితెల్లవారుజామున దేశమంతటా పోటీకమ్యూనిస్టుపార్టీ నాయకులను, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసారు

దేశవ్యాపితంగా జరిగిన ఈ అరెస్టులలో శ్రీయుతులు సుందరయ్య గోపాలన్ బసవపున్నయ్య పి రామమూర్తి హరికిషన్‌సింగ్ సూర్జిత్ మోటూరు హనుమంతరావు సి హెచ్ కనరన్ మోహన్ పునామియా శంకర్‌లాల్ తివారి ప్రభృతులు ఉన్నారు

కేంద్రం ఆదేశానుసారం ఈ అరెస్టులు జరిగినట్టు తెలుస్తున్నది

అరెస్టు చేయటానికి గల కారణమేమిటో తెలియలేదు

పోటీపార్టీ పొలిట్ బ్యూరో సమావేశం ప్రస్తుతం త్రిచూరులో జరుగుతున్నది. జనవరి 4 వ తేదీ నుండి కేంద్రకమిటీ త్రిచూరులో సమావేశం కానున్నది. పొలిట్‌బ్యూరో సమావేశానికి హాజరవుతున్న పోటీ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుందరయ్య శ్రీ బసవపున్నయ్య శ్రీ రామమూర్తి, శ్రీ సూర్జిత్‌లను నేటి తెల్లవారుజామున దేశ రక్షణ చట్టం క్రింద పోలీసులు అరెస్టు చేసారు.

వీరి నందరిని సెంట్రల్ జైలుకు తీసుకువెళ్ళినట్లు పోలీసు అధికారి ఒకరు పి. టి. ఐ విలేకరికి తెలియచేసారు మరో పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీ గోపాలన్‌ను కూడ త్రిచూర్‌లోనే అరెస్టు చేసారు.

పోటీపార్టీ కేరళరాష్ట్ర కార్యదర్శి సి హెచ్ కనరన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అళికోడ్ రాఘవన్ ఇ. బాలనందన్‌లను పాల్ఘాట్‌లో అరెస్టుచేశారు

కేరళలో అరెస్టు చేయబడినవారిలో శ్రీయుతులు బారెస్సు చెరియన్ పద్మనాభన్ విశ్వనాథమీనన్ నారాయణన్ బాబూ మర్రైకుంజు అలియార్ (వీరంతా ఎర్నాకుళం జిల్లాకు చెందిన వారు) అర్యన్ నంబిసన్ వర్కీ (త్రిచూర్ జిల్లా) ప్రభృతులు వున్నారు.

విజయవాడ

పోటీపార్టీ ఆంధ్ర ప్రదేశ్ కార్యదర్శి శ్రీ మోటూరు హనుమంతరావు, శాసనసభ్యులు శ్రీ తమ్మిన పోతరాజు జనశక్తి సంపాదక వర్గ సభ్యులు శ్రీ డి. వి. సుబ్బారావు శ్రీ ఎ వి కె ప్రసాద్ కృష్ణాజిల్లా పోటీపార్టీ కార్యదర్శి శ్రీ మానికొండ సుబ్బారావు శ్రీ కనకమేడల రామారావు శ్రీమతి మానికొండ సూర్యావతి గార్లను విజయవాడలో నేటి తెల్లవారుజామున అరెస్టు చేశారు

గుంటూరు జిల్లా

శాసనసభ్యుడు శ్రీ గుంటూరు బాపనయ్యను బందరులో అరెస్టుచేశారు పార్లమెంటు సభ్యులు శ్రీ మాదాల నారాయణస్వామి, అమంచర్ల నరసింహారావును గుంటూరులోను శాసనసభ్యులు శ్రీకొరటాల సత్యనారాయణ, శ్రీ కొల్లి లక్ష్మణరావు శ్రీ ముత్తిరెడ్డి శ్రీరాములును రేపల్లెలోను పోలీసులు అరెస్టు చేశారు.

తమిళనాడులో కూడ అనేక మందిని నేటి అర్ధరాత్రి సమయాన అరెస్టుచేసినట్టు తమిళనాడు పోటీపార్టీ కార్యాలయం వారు ప్రకటించారు

అదే విధంగా పోటీపార్టీ కేంద్రకమిటీ సమావేశానికి హాజరయ్యేందుకు వస్తున్న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రకార్యదర్శి శ్రీ శంకర లాల్‌తివారి అస్సాంకుచెందిన శ్రీ భట్టాచార్యను మార్గ మధ్యంలో పోలీసులు అరెస్టు చేసారు

రాజస్థాన్

రాజస్థాన్ రాష్ట్రశాఖ కార్యదర్శి శ్రీ మోహన్‌పునామియా మరొక నాయకుడు శ్రీ రాధావల్లభ్‌లను పోలీసులు నేటిఉదయం దేశరక్షణచట్టంక్రింద జయపూర్‌లో అరెస్టుచేశారు

ఖమ్మంలో

ఖమ్మంమెట్టుజిల్లాలో పోటీపార్టీ నాయకులు శ్రీయుతులు వర్సా సత్యనారాయణ (యం ఎల్ ఎ.), బోడేపూడి వెంకటేశ్వరరావు, కె ఎల్ నరసింహారావు (యం యల్ ఎ) చిర్రావూరి లక్ష్మీనరసయ్య మహమ్మద్ రజబ్‌అలీ పాలెపు సత్యనారాయణ, వి వెంకట నారాయణ వి సూర్యనారాయణ కర్నాటి కృష్ణయ్య వి. నాగేశ్వరరావు, ఏలూరి లక్ష్మీనారాయణ, కాయల వీరయ్య గార్లను నేటి తెల్లవారుజామున పోలీసులు అరెస్టు చేశారు వీరిలో శ్రీయుతులు చిర్రావూరి లక్ష్మీనరసయ్య వర్సా సత్యనారాయణ గార్లను హైదరాబాదు జైలుకు మిగిలిన పదిమందిని రాజమండ్రి జైలుకు తీసుకొని వెళ్ళారు

బెంగుళూరు

మైసూరు రాష్ట్ర పోటీపార్టీ నాయకులు శ్రీ ఎన్ ఎల్ ఉపాధ్యాయ శ్రీ ఎస్ సూర నారాయణ రావును పోలీసులు నేటి తెల్లవారు ఝామున బెంగుళూరులో దేశరక్షణ చట్టం క్రింద అరెస్టు చేశారు

హైదరాబాద్

పోటీపార్టీ హైదరాబాద్ నగర కార్యదర్శి శ్రీ ఎస్ సాంబమూర్తి శ్రీ ఎస్ వి భాస్కరరావు, మహబూబ్‌నగర్ జిల్లాపార్టీ కార్యదర్శి శ్రీ ఎస్. [illegible] నేటి ఉదయం పోలీసులు దేశరక్షణ చట్టం క్రింద అరెస్టు చేశారు

గుడివాడ

శాసనసభ్యులు శ్రీ గంజి రామారావు శ్రీ నాగభూషణం, శ్రీ పుట్టగుంట సుబ్బారావు గార్లను గుడివాడలో నేటి ఉదయం పోలీసులు అరెస్టు చేశారు.

గుంటూరు

శ్రీ పుట్టుంబాక వెంకటపతిని నేడు గుంటూరులో పోలీసులు అరెస్టు చేశారు

ఏలూరు

పోటీపార్టీ నాయకులు శ్రీ ఉద్దరాజు రామం జిల్లా కార్యదర్శి శ్రీ నెక్కలపూడి రామారావు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు శ్రీ గారపాటి సత్యనారాయణ అన్నే వెంకటేశ్వరరావు శ్రీ ఆకుల సుబ్బారావు శ్రీ గాదిరాజు వెంకటరాజు శ్రీ సోమన్ రాజులను నేటిఉదయం పోలీసులు దేశ రక్షణ చటం క్రింద అరెస్టు చేశారు వీరిని హైదరాబాద్ తీసుకు వెళ్ళారు

శ్రీ భూపతి నారాయణమూర్తిని రాజోలులో నేడు పోలీసులు అరెస్టు చేశారు

శ్రీ కనగాల విశ్వనాథాన్ని గన్నవరంలోను శ్రీ పాతూరు వెంకటేశ్వరరావును నూజివీడులోను పోలీసులు అరెస్టు చేశారు.

నెల్లూరు

శ్రీ వెంకయ్య శ్రీ కోటయ్యలను నెల్లూరులో నేటి ఉదయం అరెస్టుచేశారు

తెలంగాణా

శాసనసభ్యులు శ్రీ బి నర్సింహారెడ్డి నల్లా నర్సింహులు శ్రీ రాఘవులు శ్రీ ముకుందరెడ్డి శ్రీ పుండరీకం గార్లను నేటి తెల్లవారుఝామున పోలీసులు అరెస్టుచేశారు.

శ్రీ విశ్వం అలియాస్ అనంతపురంలో శ్రీ బోలా సుబ్బారెడ్డిని గుంటూరులోను పోలీసులు అరెస్టుచేశారు.

మద్రాసు

మద్రాసు నగరంలో గతరాత్రి మొత్తం 19 మందిని అరెస్టుచేశారు. వీరి నందరినీ 151 సెక్షనుక్రింద పోలీసులు అరెస్టుచేశారు. వీరిలో శ్రీయుతులు ఆర్ రామరాజ్ వి పి చింతన్ గారలుకూడ వున్నారు తమిళనాడు పోటీపార్టీ కేంద్ర కార్యాలయంపై రాత్రి ఒంటిగంట పోలీసులు దాడిచేసి కొంతమందిని అరెస్టు చేశారు.

అలెప్పి

అలెప్పీజిల్లాలో మొత్తం 18 మందిని నేటి ఉదయం పోలీసులు అరెస్టు చేసినట్టు పి టి ఐ వార్తాసంస్థ తెలుపుతున్నది. అరెస్టు చేయబడిన వారిలో మాజీమంత్రి శ్రీమతి గౌరీథామస్ శ్రీ పి. కె కుంజన్ కేరళభూమి సంపాదకుడు శ్రీ గోవిందకురుప్‌గారలు ఉన్నారు

శ్రీమతి సుశీలా గోపాలన్ (శ్రీ గోపాలన్ సతీమణి) త్రిచూర్‌లో అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు 9ఏండ్లకుమారైనుకూడ ఆమెతో పాటు ఉంచటానికి పోలీసులుఅనుమతించారు

తిరువనంతపురం

మాజీ శాసన సభ్యుడు శ్రీ అనిరుద్దన్ మరో 12 మంది పోటీపార్టీ కార్యకర్తలను నేటి తెల్లవారుఝామున పోలీసులు తిరువనంతపురంలో అరెస్టు చేశారు.

కలకత్తా

నేటి తెల్లవారుజామున కలకత్తాలో పశ్చిమ బెంగాల్ శాసనమండలి సభ్యుడు శ్రీ మోహిత్ మైత్రా శ్రీ అబ్దుల్ రసూల్ శ్రీ పాంచ్ కృష్ణ చక్రవర్తిలను దేశరక్షణచట్టంక్రింద పోలీసులు అరెస్టు చేశారు

కటక్

ఉత్కళరాష్ట్ర పోటీపార్టీనాయకుడు శ్రీలక్ష్మణ్ పట్నాయక్‌ను గతరాత్రి పోలీసులు అరెస్టు చేశారు

కాలికట్

శ్రీ నయనార్ శ్రీ పి. సి రాఘవన్ నాయర్ శ్రీ గోవిందకుట్టి ప్రభృతులతోసహా మొత్తం 13 మందిని కాలికట్ పట్టణంలో పోలీసులు అరెస్టు చేశారు

[illegible] మేనేజింగ్ ఎడిటర్ శ్రీ సి. ఆర్ గోపాలన్ మరో 16 మందిని నేడు కన్ననూరులో పోలీసులు అరెస్టు చేశారు.

కోయంబత్తూరు

151 వ సెక్షన్ క్రింద కోయంబత్తూరులో పోటీపార్టీ నాయకులు 5 గురిని పోలీసులు గత రాత్రి అరెస్టు చేశారు.

అరెస్టుచేయబడిన వారిలో శ్రీ ఎం భూపతి శ్రీ రమణి శ్రీమతి గీత శ్రీ బాలన్‌లు ఉన్నారు.

పాట్నా

పోటీపార్టీ కేంద్రకమిటీ సభ్యుడు శ్రీ ఎస్ ఎన్ శ్రీవాత్సవ త్రిచూరు వెళుతుండగా మార్గమధ్యంలో జైసిధి రైల్వేస్టేషనులో పోలీసులు అరెస్టుచేశారు ఆయనను పాట్నా తీసుకువచ్చి బాంకీపూర్ జైలులో పెట్టారు స్థానిక నాయకులు శ్రీ రహీంనుకూడ నేటి ఉదయం పాట్నాలో అరెస్టు చేశారు.

ఈ అరెస్టులు ప్రజాస్వామిక ప్రతిపక్షానికి ఒక సవాలు

శ్రీ నంబూద్రిపాద్ ఖండన

త్రిచూర్ డిసెంబరు 30

పోటీ కమ్యూనిస్టుపార్టీ నాయకులను అరెస్టు చేయటం మొత్తం ప్రజాస్వామిక ప్రతిపక్షానికే ఒక సవాలని అందుచేత అరెస్టు చేయబడిన నాయకులను వెంటనే విడుదల చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావలసిందిగా ప్రజాస్వామిక ప్రతిపక్షాలకు యావన్మంది ప్రజలకు శ్రీ నంబూద్రిపాద్ నేడిక్కడ విజ్ఞప్తి చేశారు

నేడిక్కడ పత్రికా విలేకరులతో శ్రీ నంబూద్రిపాద్ మాట్లాడుతూ కేరళలో జరుగనున్న ఎన్నికలలో తమపార్టీ చేపట్టే ఉద్యమానికి వ్యతిరేకంగా ఈ అరెస్టులు సాగాయని ఈ చర్య ప్రజాస్వామిక ఎన్నికలను బూటకం చేయడమేనని ఖండించారు.

కేరళఎన్నికలలో కాంగ్రెసును ఓడించటమే కాక ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పరచే బలం తమ పార్టీకి ఉన్నందున దీనిని నాశనం చేయటం ప్రభుత్వ లక్ష్యమని ఆయన విమర్శించారు.

కేరళ ఎన్నికలలో కాంగ్రెసు ఓటమిచెందే పక్షంలో ఎటువంటి ప్రజాప్రభుత్వం ఏర్పడే అవకాశంలేదని కాంగ్రెసు నాయకులు చేసే ప్రకటనలో వాస్తవం ఉందనేది ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యతో స్పష్టమవుతున్నదని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

దేశంలో ఆహార ఆర్థిక పరిస్థితి తమ చేతులుదాటిపోతున్నదని కాంగ్రెసు గుర్తించి ఈ దారుణ చర్యకు ఒడిగట్టిందని ఆయన ఖండించారు

కాంగ్రెసు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించగల తమ పార్టీని పార్టీ కార్యకలాపాలను నిరోధించేందుకు కాంగ్రెసు ప్రభుత్వం ఈ అరెస్టులు చేసిందని ఆయన అన్నారు

నాయకులను అరెస్టుచేసినదృష్ట్యా పొలిట్‌బ్యూరో కేంద్రకమిటీ సమావేశాలు జరుగుతాయా అని ఒకవిలేకరి ప్రశ్నించగా ఇప్పుడు తానేమీ చెప్పలేనని ఆయన అన్నారు

గతసోమవారంనుండి పొలిట్‌బ్యూరోసమావేశమై కాశ్మీరు నాగాభూమిలాంటి జాతీయ సమస్యలను ఆహార పరిస్థితిని చర్చించిందని ఆయన తెలిపారు

బొంబాయి

దేశరక్షణ చట్టంక్రింద 28 మంది పోటీ పార్టీ కార్యకర్తలను పోలీసులు నేడు బొంబాయిలో అరెస్టు చేశారు.

శ్రీమతి అహల్యా రంగ్నేకర్ శ్రీ ఓక్ శ్రీ ఎ బి. సావంత్ శ్రీ ఎల్ టి సుతే శ్రీమతి విమల రణదివే (బి టి. రణదివే భార్య) గారలు అరెస్టు చేయబడిన వారిలో ఉన్నారు

నాగపూర్

నాగపూర్‌నగర పోటీపార్టీ కార్యదర్శి శ్రీ కాళ్యవ శ్రీ ఎన్ స్వామి, శ్రీ మారుతి కాలేవార్ శ్రీ కాంపాటిల్‌గార్లను నేటిఉదయం పోలీసులు అరెస్టు చేశారు.

జిల్లా మేజిస్ట్రేట్ జారీ చేసిన ఉత్తరువు ప్రకారం ఈ అరెస్టులు జరిగాయి

అమరావతి

మహారాష్ట్రలోని అమరావతి పట్టణ సమీపంలో శ్రీ దత్తాత్రేయ ఠకారం పాటిల్‌ను నేటి తెల్లవారుఝామున పోలీసులు అరెస్టు చేశారు

గుజరాత్

గుజరాత్ రాష్ట్ర పోటీపార్టీ కార్యదర్శి శ్రీ దమన్‌లాల్ మెహతాతో సహా మొత్తం 25 మందిని గుజరాత్ అంతటా పోలీసులు నేటి ఉదయం దేశ రక్షణ చట్టం క్రింద అరెస్టు చేశారు

కొట్టాయం

శ్రీ ఎమ్ జార్జి శ్రీ ఇ యం జార్జి శ్రీ కె ఎమ్ అబ్రహాంలతోసహా 15 మందిని నేడు దేశరక్షణ చట్టం క్రింద కొట్టాయంలో పోలీసులు అరెస్టు చేశారు

వెల్లూరు

పోటీ పార్టీకి చెందిన 7 గురు కార్యకర్తలను గత రాత్రి వెల్లూరులో 151 సెక్షన్‌క్రింద పోలీసులు అరెస్టు చేశారు

అరెస్టుచేయబడినవారిలో జిల్లా కార్యదర్శి శ్రీ వి శా ధరమన్‌కూడ ఉన్నారు.

అరెస్టయినవారిని వెంటనేవిడుదల చేయాలని ఆందోళన సాగించండి

రాష్ట్రంలోని కార్మికులకు ఎ. పి. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి

హైదరాబాద్ డిసెంబరు 30

దేశరక్షణచట్టం క్రింద ట్రేడ్‌యూనియన్‌నాయకులను అనేక మంది పోటీ కమ్యూనిస్టుపార్టీ నాయకులను నేడు అరెస్టు చేసినందుకు తీవ్రంగా ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్ సత్యనారాయణరెడ్డి నేడొక ప్రకటన చేశారు

ప్రకటనలో వారిలా తెలియజేశారు:

ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె ఎల్ నరసింహం గారిని పోటీ కమ్యూనిస్టు నాయకులను దేశ రక్షణచట్టం క్రింద ప్రభుత్వం అరెస్టుచేసింది ఈ అరెస్టులు అకారణంగాను రెచ్చగొట్టేగాను ఉన్నాయి ఇవి దేశరక్షణ చట్టాన్ని దుర్వినియోగపరచి ప్రభుత్వం ప్రజల పౌరసత్వ హక్కులపై ఉద్దేశ్యపూర్వకంగా సాగించిన దాడి. ప్రజాస్వామిక హక్కులను క్రూరంగా అణచివేయడానికి జరిపిన చర్య తప్పవేరుగాదు.

అందుచేత రాష్ట్రంలోని ట్రేడ్ యూనియన్ శాఖలన్నీ ఈఅరెస్టులను ఖండించుతూ అరెస్టుచేసిన వారినందరినీ విడుదలచేయాలని ఆందోళన చేయవలసిందిగా కోరుతున్నాను

రాష్ట్ర వ్యవసాయ కార్మిక నాయకుడు శ్రీ గోవిందయ్య ఖండన

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ నాయకులు శ్రీ కుడుమెళ్ళ గోవిందయ్య ఈ అరెస్టులను ఖండించుతూ ఇలా ప్రకటించారు:

వివిధస్థాయిల్లో పోటీ కమ్యూనిస్టుపార్టీ నాయకులను శ్రీ గుంటూరు బాపనయ్య శ్రీ సుందరయ్య మొదలైనఅనేకమంది వ్యవసాయ కార్మిక నాయకులను ప్రభుత్వం దేశరక్షణ చట్టంక్రింద అరెస్టు చేసింది ఈ ప్రభుత్వ చర్య ఎంతమాత్రం సమర్థనీయం కాదు సరికదా పౌరసత్వ హక్కులను అణగద్రొక్కడమే కాగలదు అందుచే రాష్ట్రంలోని యావన్మంది కష్టజీవులు వ్యవసాయ కార్మికులు ఈ అరెస్టులను ఖండించాలనీ నిర్బంధించబడిన వారినందరిని విడుదలచేయాలనీ పెద్దఎత్తున ఆందోళన చేయవలసిందిగా కోరుతున్నాను

బర్ద్వాన్

శాసన సభ్యుడు శ్రీ సుబోధ్ చౌదరిని బర్ద్వాన్‌లో నేడు పోలీసులు అరెస్టు చేశారు.

మదురై

మదురై జిల్లాలో పోటీపార్టీకి చెందిన 14 మందిని నేటి తెల్లవారు జామున పోలీసులు దేశరక్షణ చట్టంక్రింద అరెస్టు చేశారు

మరికొందరి అరెస్టులు

అరెస్టులయినవారిలో నేటి మధ్యాహ్నం వరకు హైదరాబాద్‌కు అందిన వార్తలప్రకారం ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె యల్ నరసింహం పార్లమెంటు సభ్యుడు శ్రీ టి. లక్ష్మీదాస్ శ్రీ దేవయ్య (కరీంనగర్) శ్రీ పుండరీకము (మెదక్), మొదలైన వారున్నారు.

గార్వాల్‌బస్ ప్రమాదంలో మరణించినవారి సంఖ్య పదికి పెరిగింది.

ప్రదేశ్ కమ్యూనిస్టు కార్యవర్గసమావేశం

జనవరి 8నుండి ప్రారంభం

హైదరాబాద్ డిసెంబరు 29

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం 1965జనవరి8వ తేదీనుండి ఇక్కడ ప్రారంభమౌతుంది సమావేశం 8వ తేదీ సాయంత్రం మూడు గంటల నుండి మొదలవుతుందని నేడిక్కడ పార్టీ కార్యాలయం ప్రకటించింది

అరెస్టులపై ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గం తీవ్ర ఖండన

పార్టీ యూనిట్లు, ప్రజాస్వామిక సంస్థలు అరెస్టులను ఖండించుతూ రాష్ట్రమంతటా ఆందోళన జరపాలని విజ్ఞప్తి

హైదరాబాద్ డిసెంబరు 30

పోటీ కమ్యూనిస్టుపార్టీ నాయకులను పెద్ద యెత్తున ప్రభుత్వం అరెస్టు చేయడం ప్రజల పౌరసత్వహక్కులపైన ప్రజాస్వామిక హక్కులపై, దాడిచేయడమేననీ ఈ అరెస్టులను ఖండించుతూ వారి విడుదలనుకోరుతూ రాష్ట్రమంతటా కమ్యూనిస్టుపార్టీశాఖలు ప్రజాస్వామికపార్టీలు సంస్థలుఆందోళన చేయాలనీ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం నేడు ఒక ప్రకటన చేసింది

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గం విడుదలచేసిన ప్రకటనలో ఇలాఉంది:

పోటీ కమ్యూనిస్టుపార్టీ నాయకులను అర్ధరాత్రిపూట విస్తృతంగా అరెస్టుచేసినట్టు వార్తలు వస్తున్నాయి ఇంతవరకు అందిన పత్రికా వార్తల ప్రకారం ఈ అరెస్టులు చాలా పెద్ద యెత్తున దేశమంతటా జరిగినట్లు విదితమవుతూంది ఈ అరెస్టులు ప్రజల పౌరసత్వ హక్కులపైన ప్రజాస్వామిక హక్కులపైన పెద్దదాడి తమచర్యను సమర్థించుకుంటూ ప్రభుత్వం ఏసాకు చెప్పినప్పటికీ ప్రతిపక్షపార్టీలలో ఒకపార్టీపైప్రభుత్వం దాడి జరిపిందన్న విషయాన్ని కప్పిపుచ్చలేదు కేరళలో జరుగనున్న ఎన్నికల సందర్భంలో ఈ అరెస్టులు జరగటం పౌరసత్వ హక్కులకు దేశరక్షణ చట్టం మహావిపత్కరమైనదన్న వాస్తవాన్ని మరోసారి విస్పష్టంచేస్తున్నది అందుచేత దేశరక్షణ చట్టాన్ని వెంటనే రద్దుచేయాలి

ఈ అరెస్టులను ఖండిస్తూ అరెస్టు చేయబడిన వారిని తక్షణం విడుదల చేయాలని కోరుతూ ముక్త కంఠంతో చాట వలసిందిగా కమ్యూనిస్టు పార్టీ శాఖలన్నింటికీ ప్రజాస్వామిక పార్టీలకు సంస్థలకు యావన్మంది ప్రజలకు మేం విజ్ఞప్తి చేస్తున్నాం.

అత్యవసర చట్టాన్ని వెంటనేరద్దుచేయాలి

రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ తీర్మానం

పాట్నా డిసెంబరు 29

అత్యవసర చట్టాన్ని వెంటనే రద్దుచేయాలని కీలక పరిశ్రమలన్నింటినీ ఎట్టి నష్ట పరిహారం చెల్లించకుండ జాతీయం చేయాలని రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ 8 వ మహాసభ నేడు తీర్మానించింది.

చైనాదాడికివ్యతిరేకంగాదేశరక్షణపాటవాన్ని పటిష్టంచేసేందుకుఅనేపేరుతో ప్రత్యేకాధికారాలను పొంది ప్రతిపక్షపార్టీల కార్యకలాపాలను అణచేందుకు వాటిని ప్రభుత్వం ఉపయోగించుకుంటుందని మహాసభ తన తీర్మానంలో విమర్శించింది

కార్మికులు రైతులు జరిపే న్యాయబద్ధ ఆందోళనలను ప్రదర్శనలను నిషేధించేందుకు ఈ ప్రత్యేకాధికారాలను ప్రభుత్వం ఉపయోగిస్తుందని మహాసభ పేర్కొన్నది

కార్మికులను అన్యాయంగా తొలగించినందుకు గాని లేదా అక్రమంగా లాకౌట్ చేసినందుకు గాని ఒక్క మిల్లు యజమానిని ప్రభుత్వం యీ అధికారాల క్రింద అరెస్టు చేయలేక పోయిందని పైగా ప్రభుత్వ తప్పుడు విధానాలకు అసమ్మతి తెలిపిన వేలాది ప్రజలను నిర్బంధంలో పెట్టిందని మహాసభ పేర్కొంది

ప్రజాఉద్యమాల సందర్భంలో అత్యవసర చట్టం క్రింద అరెస్టుచేయబడినవారినందరినీ వెంటనే విడుదల చేయవలసిందిగా ప్రభుత్వానికి మహాసభ విజ్ఞప్తి చేసింది.

హోంమంత్రి నందా హైద్రాబాద్ రాక

హైదరాబాద్ డిసెంబరు 30

ఐ. యన్ టి యు సి. 15 వ మహాసభను ప్రారంభించేందుకు కేంద్ర హోం మంత్రి శ్రీ నందా నేడిక్కడికి వచ్చారు.

ఆయనకు బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గ సభ్యులూ హైదరాబాద్ మేయర్ శ్రీ శ్యామరావు ఐ యన్ టి యు. సి అధ్యక్షుడు శ్రీకాశీనాథ్‌పాండే తదితరులుస్వాగతమిచ్చారు.

అనేకమంది ఐ యన్ టి యు సి కార్మికులు ప్రజలువిమానాశ్రయానికి వచ్చారు

విమానాశ్రయం నుండి ముఖ్య మంత్రితో కలిసి శ్రీనందా రాజ్‌భవన్‌కు వెళ్ళారు

హైదరాబాద్‌లో వుండగా నందా భారత్ సేవక్ సమాజ్ సదాచారసమితి కార్యకర్తల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తారు

ఐ యన్ టి యు సి మహాసభతో పాటు 25 వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనకు కూడా ఆయన ప్రారంభోత్సవం జరుపుతారు

ద. వియత్నాంలో 3 అమెరికా హెలికాప్టర్ల కూల్చివేత

సైగాన్ డిసెంబరు 29

సైగాన్‌కు తూర్పుగా 40 మైళ్ళ దూరంలో వియత్‌కాంగ్ గెరిల్లాలుఆక్రమించుకున్న ఒకపట్టణాన్ని స్వాధీనం చేసుకొనేందుకు వెళ్ళినఅమెరికా విమానాలపై గెరిల్లాలు ఎదురుదాడి జరిపి అమెరికా హెలికాప్టర్లను కూల్చివేశారు. ఐదుగురు సైనికుల్ని పట్టుకున్నారు. పదిమంది సైనికుల్ని వధించి మరో 15 గురిని గాయపరచారు.

గత సైగాన్ ప్రభుత్వ పదాతిదళం ఒకటి సైగాన్‌కు నైరుతిగా 100 మైళ్ళదూరంలో ప్రయాణంచేస్తుండగా గెరిల్లాలు అకస్మికంగా దాడిచేసి 8 గురిని వధించారు 27గురినిగాయపర్చారు

మొన్న ఆదివారం సైగాన్‌కు దక్షిణంగా జరిగిన పోరాటంలో 80 మంది ప్రభుత్వ సైనికులు ప్రాణాలుకోల్పోయారు 43గురు గాయపడ్డారు 39 మంది జాడతెలియుట లేదు

సైగాన్‌కు పశ్చిమంగా 25 కిలో మీటర్ల దూరంలో వున్న ఒక గస్తీ కేంద్రాన్ని వియత్‌కాంగ్ గెరిల్లాలు నేడు స్వాధీనం చేసుకున్నారు. ఇక్కడ జరిగిన పోరాటంలో 10 మంది ప్రభుత్వ సైనికులు హతులయ్యారు 13 గురు గాయపడ్డారు.

మూడు రోజులలో ఆక్రమించుకున్న కేంద్రాలలో ఇది రెండవది.

భోపాల్ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ ఉత్పత్తి

కలకత్తా డిసెంబరు 30

ప్రభుత్వ రంగంలో నడుస్తున్న భోపాల్ భారీవిద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ ఏటా 40 కోట్ల రూపాయల విలువ చేసే వస్తువులను ఉత్పత్తిచేస్తున్నట్లు నేడు వెలువడిన అధికార సమీక్షలో పేర్కొనబడిది.

అసలుఏటా 12 5 కోట్లరూపాయల విలువగల వస్తువులమేరకు ముందు ఉత్పత్తి చేయడానికి ఆ తర్వాత దానికి శక్తినిరెట్టింపు చేయడానికి వీలుగా ఈ ఫ్యాక్టరీని నిర్మించడానికి పథకం వేసారు

1960 జూలై నుండి 1964 మార్చిలోగా ఈ ఫ్యాక్టరీ 9 71 కోట్ల రూపాయల విలువగల యంత్రాలను అమ్మింది.

ఈ సంవత్సరంలో 8 5 కోట్ల రూపాయల యంత్రాల అమ్మకం జరుగుతుంది.

వ్యవసాయదార్లకు చౌకగా విద్యుత్ సప్లయి సమస్య

ఇంకా ఆలోచనలోనే వున్న దుస్థితి

న్యూఢిల్లీ డిసెంబరు 30

వ్యవసాయదార్లకు విద్యుత్‌చౌకగాయిచ్చే విషయం గురించి కేంద్ర ప్రభుత్వం ఇంకా ఆలోచిస్తోంది

ఇంతవరకు ఒక నిర్దిష్ట నిర్ణయానికి రాకపోయినా వ్యవసాయ రంగంలో విద్యుత్ వాడకాన్ని ఎక్కువ చేసేందుకు సబ్సిడీ రేట్లకు విద్యుత్‌ను ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నది

నాల్గవ ప్రణాళికలో గ్రామీణ విద్యుద్దీకరణను విస్తృతంచేసే దృష్ట్యా ఈ విషయమై త్వరలోనే ఒక నిర్ణయం వెలువడవచ్చు.

ప్రతి రాష్ట్రంలో కనీసం 25 శాతం గ్రామాలకయినా నాల్గవప్రణాళికలో విద్యుత్ సప్లయిచేయాలని ప్రభుత్వం భావిస్తున్నది.

చిన్నతరహా గ్రామీణపరిశ్రమలకు ఇచ్చే సౌకర్యాలను వ్యవసాయ దార్లకు ఇవ్వాలని పలుసంస్థలు, పార్లమెంటు సభ్యులు కోరుతున్నారు. ప్రస్తుతం చిన్నతరహా గ్రామీణ పరిశ్రమలు యూనిట్‌కు 8 పైసలు మాత్రమే చెల్లించుచున్నాయి

1966 మార్చితో అంతమయ్యే మూడవ ప్రణాళికా కాలంలో ముందు నిర్దేశించుకొన్న 20 000 గ్రామాలకుగాక అదనంగా మరో 7 వేల గ్రామాలకు విద్యుత్ సరఫరా అవుతుందని భావిస్తున్నారు. అంటే 5 వేలకంటే ఎక్కువ జనాభావున్నగ్రామాలన్నింటికీ మూడవ ప్రణాళికలోగా విద్యుత్ సప్లయి పూర్తవుతుంది.

కాంగో సమస్యపై నేడు ఓటింగ్ జరిగే సూచన

ఐరాస డిసెంబరు 30

గత మూడు వారాలుగా సాగిన దీర్ఘచర్చల అనంతరం కాంగో సమస్యపై భద్రతాసంఘం సమావేశంలో నేడు ఓటింగ్ జరుగవచ్చునని తెలుస్తున్నది

కాంగోలో పోరాట విరమణ జరగాలని భద్రతా సంఘం తీర్మానించవచ్చునని తెలుస్తున్నది

లియోపోల్డ్‌విల్లీ డిసెంబరు 29

కాంగోలోని పాంలో పట్టణంలో 121 మంది తెల్ల జాతీయులను కాంగో సైన్యం నేడు విడుదల చేసింది.

వీరిలో 110 మంది గ్రీకు జాతీయులని తెలుస్తున్నది. మిగిలినవారు ఏ దేశానికి చెందినవారో తెలియలేదు.

పసిఫిక్ ప్రాంతానికి అమెరికా సబ్మెరీన్‌లు

చైనా ప్రజారిపబ్లిక్ నిరసన

పారిస్ డిసెంబరు 30

పసిఫిక్ సముద్రంలోనికి పోలారిస్ జలాంతర్గాములను పంపడానికి అమెరికా తీసుకున్న నిర్ణయానికి చైనా ప్రజా రిపబ్లిక్ తన తీవ్ర అసమ్మతిని ప్రకటించింది.

అమెరికా తలపెట్టిన మరో కవ్వింపు చర్య యిది అని ఆ నిరసన పత్రంలో తెలియజేయబడిది

విశాలాంధ్ర

దారుణ నిర్బంధం

దేశవ్యాప్తంగా పోటీపార్టీ నాయకులను అరెస్టుచేసి వివిధ జైళ్ళలో నిర్బంధించటమన్నా రన్న వార్త దిగ్భ్రాంతిని కలుగజేసింది. కేంద్ర రాష్ట్రీయ నాయకులను ఇలా అరెస్టు చేసి నిర్బంధించుటకు దేశ రక్షణ చట్టాన్ని నిబంధనల్ని ఎలా ప్రభుత్వం దుర్వినియోగపరుస్తున్నదో మరోసారి రుజువైంది. ఈ అరెస్టులకు ప్రభుత్వం ఎటువంటి కారణాలు చూపకపోయినా దాని ప్రధాన ఉద్దేశ్యం ప్రతిపక్ష బలాన్ని దెబ్బ గొట్టాలనే. కేరళలో ఎన్నికలు జరగనున్న సమయంలో కాంగ్రెస్ కు వ్యతిరేకంగా వామపక్ష ఐక్య సంఘటనను ఏర్పరచి పోటీ చేయటానికి చర్చలు జరపనున్న సమయంలో ఈ అరెస్టులు జరపడం పాలకపార్టీ నిర్బంధస్వభావాన్ని బట్టబయలు చేస్తోంది. దుర్గాపూర్ కాంగ్రెస్ సభలలో తాము తల మునకలై ఉన్నందున తమ పార్టీకి కేరళలో ఎన్నికల ప్రచారానికి వ్యవధి తగ్గిపోయిందని ఇటీవల కామరాజ్ విచారం ప్రకటించారు. ఇప్పుడు ఈ అరెస్టుల ద్వారా ఆ నష్టాన్ని పూడ్చుకోవాలని పాలకవర్గ పార్టీ భావించుతుందని ఊహించరాదా?

1962 లో అరెస్టు అయినవారింకా కొందరు జైళ్లలో మగ్గుతునే వున్నారు. ఆ తర్వాత అనేక ప్రజా ఉద్యమాలను అణచటానికి దేశరక్షణచట్టాన్ని విశృంఖలంగా ప్రభుత్వం ఉపయోగించింది. "గుజరాత్ బంద్" సందర్భంలో అరెస్టయిన 48 మంది ఇంకా కారాగారంలో కుములుతూనే ఉన్నారు. కార్మిక హక్కులకై పోరాడినందుకు భోపాల్ కార్మికులు తొమ్మిదిమంది డిటెన్షన్లో బాధలనుభవిస్తున్నారు.

ఇటీవల అక్టోబరు నెలాఖరులో పోటీపార్టీ మహాసభ కలకత్తాలో ప్రారంభమయే సమయంలో 31మంది పశ్చిమ బెంగాల్ నాయకులు అరెస్టు గావింపబడ్డారు.

ఆ తర్వాత మహారాష్ట్రలో ఆహార సమస్యపై ఆందోళనచేసిన కమ్యూనిస్టు నాయకులను ప్రభుత్వం అరెస్టు చేసింది.

గోవాలో నవంబరు 15 వ దేశరక్షణచట్టాన్ని వినియోగించి సుమారు 150 మంది కార్మికులను అరెస్టు చేసింది.

భూమికోసం షెడ్యూల్డు జాతుల హక్కులకోసం సత్యాగ్రహం చేస్తున్న అనేకమంది రిపబ్లికన్ పార్టీ నాయకులను అనుచరులను అరెస్టుచేసింది. అందులో ఒకరు జైలులో మరణించారంటే ప్రభుత్వ దమనకాండ ఎంతటి పరాకాష్ఠ చేరిందో వేరే చెప్పనక్కరలేదు.

కేరళలో పోటీపార్టీ నాయకులను అరెస్టుచేయడం ఆ పార్టీ కేంద్ర కమిటీ సమావేశానికి వస్తున్నవారిని అరెస్టుచేయడం అంతేగాక అనేక రాష్ట్రాలలో పోటీపార్టీ నాయకులను అరెస్టుచేయడం ప్రజాతంత్ర హక్కులను నేలరాయడమే. కేరళలో ఎన్నికలు జరుగుతుండగా ఈ అరెస్టులు జరపడమంటే ఎన్నికలు ప్రజాతంత్ర పద్ధతిని జరుపుతామని ప్రభుత్వం చెప్పుకొనేదంతా వట్టి బూటకమనీ హాస్యాస్పదమైన కల్లిబొల్లి కబుర్లనీ స్పష్టమైంది.

ప్రభుత్వమవలంబించిన ఈ దమన చర్యను నిశితంగా ఖండించుతున్నాం. ప్రజాతంత్ర హక్కులపై ఈ దాడికి తీవ్రనిరసన తెలియచేస్తున్నాం.

ఇటీవలనే బొంబాయిలో జరిగిన సప్తమ కమ్యూనిస్టుపార్టీ మహాసభ రక్షణ చట్టాన్ని రద్దు చేయాలనీ అత్యవసర పరిస్థితిని రద్దుచేయాలనీ డిటెన్ చేసిన వారందరినీ విడుదల చేయాలనీ తీర్మానించింది. ఇపుడు ఈనిర్బంధచర్యల దృష్ట్యా ఈతీర్మానం ఆధారంగా మరింత ఆందోళన చేయవలసిన ఆవశ్యకత వుంది.

దేశరక్షణ చట్టాన్ని నిబంధనలను అత్యవసర పరిస్థితిని రద్దుచేయాలనీ అరెస్టు చేసిన పోటీపార్టీ నాయకులను తదితర డిటెన్యూలను తక్షణం విడుదలచేయాలనీ కమ్యూనిస్టు పార్టీ శాఖలన్నీ వెన్వెంటనే ఆందోళన సాగించాలి.

పౌరహక్కులకై పోరాడే ప్రజాతంత్ర వాదులంతా పార్టీలన్నీ ప్రజా సంఘాలన్నీ ఐక్యంగా ఇందుకు ఆందోళన సాగించాలని కోరుతున్నాం. దేశరక్షణ చట్టాన్ని అత్యవసర పరిస్థితిని రద్దుచేసేదాకా అరెస్టయిన వారంతా విడుదలయేదాకా విశ్రమించకుండా అనవరతం ఆందోళన సాగించాలని కోరుతున్నాం.

కార్మిక సంఘం రిజిస్ట్రేషన్ రద్దు

ఐ యన్ టి యు సి నాయకుని చలవ!

విశాఖపట్నం, డిసెంబరు 30

విశాఖపట్నం జనరల్ (కంట్రాక్టర్సు) వర్కర్స్ యూనియన్ రిజిస్ట్రేషను యూనియన్ కార్యకర్తలు సకాలంలో సాంవత్సరిక నివేదికలు జమాఖర్చులు వగైరా ట్రేడ్ యూనియన్సు రిజిస్ట్రార్ కు పంపనందుకు ఈ నెల10 వ తేదీన రద్దుపరచబడినట్లుఇక్కడికి వార్త అందినది. దీనికి ప్రస్తుతం ఐ యన్ టి యు సి నాయకుడైన శ్రీ కె యస్ శాస్త్రిగారు అధ్యక్షులుగా వున్నారు. ఈ యూనియన్ తొలుత నౌకా నిర్మాణ కేంద్రం (షిప్ యార్డు)లో అందుకు సంబంధించిన కంట్రాక్టర్ల చేత చేయించేటటువంటి జంగు కొట్టుట పెయింటింగ్ చేయుట మొదలగునవి చేసే కార్మికులు యేర్పరచుకొన్నారు. శ్రీ ఎం వి భద్రంగారు అధ్యక్షులుగా వుండేవారు. కాని రెండేండ్ల క్రితం శ్రీ శాస్త్రిగారు అధ్యక్షులైన తర్వాత షిప్ యార్డుకు సంబంధించిన పోర్టు (నౌకాశ్రయం)కి సంబంధించిన 4 బెర్తుల నిర్మాణాన్ని చేస్తోన్న స్టీల్ క్రీట్ కంపెనీ కార్మికులకు వేరొక ఐ యన్ టి యు సి నాయకుని యూనియన్ మరొకటి వుండగాకూడా యీ జనరల్ కంట్రాక్టర్సు వర్కర్స్ యూనియన్లో చేర్చారు. మొన్నీ మధ్య వారి సమ్మె కూడా జరిగింది. తమ పని జాగా పని స్వభావంతో సంబంధంలేని కార్మికులను తమ సంఘంలో చేర్చడం సబబు కాదని సంఘ వ్యవస్థాపకులైన ముఖ్య కార్మికులు చెబుతోన్నను వినక శ్రీ శాస్త్రిగారు తన అనుచరుల సంఖ్యాబలాన్ని పెంచుకోడానికి యిలా చేశారని పాత కార్మికులలో తీవ్ర అసంతృప్తి యేర్పడింది. దానికితోడు ఆయన పెద్దగా వుండగా సంఘం రిజిస్ట్రేషన్ రద్దు అవడం చట్టబద్ధ విధుల నిర్వహణలో అలక్ష్యం చూపడంవల్ల పాత కార్మికులను ఆగ్రహావేశుల్ని చేసింది. (వి. వి)

బొంబాయి విశ్వవిద్యాలయం ఎదుట గత సోమవారం నాడు సత్యాగ్రహం జరిపిన 102 మంది రిపబ్లికన్ పార్టీ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు.

* * *

నిన్న మంగళంవద్ద బస్సు ప్రమాదంలో 18 మంది గాయపడ్డారు

ఐ ఎన్ టి యు సి మహాసభకు నెహ్రూపంపిన సందేశం

హైదరాబాద్ డిసెంబరు 29

ఇప్పుడు హైదరాబాద్లో జరుగుతున్న ఐ యన్ టి యు సి 15 వ మహాసభను గత మేనెల 30 వ తేదీనే జరపాలని ముందు నిర్ణయించారు కాని నెహ్రూ మృతి కారణంగా మహాసభ కార్యక్రమం ఇప్పటికి వాయిదా పడింది.

అనుకున్న కార్యక్రమం ప్రకారం మే 30 వ మహాసభ జరుగుతుందనే దృష్టితోటింకా తేదీకి మూడు రోజులలో మృత్యువు వాతపడతారనగా నెహ్రూ 15 వ మహాసకు పంపేందుకు ఒక సందేశం వ్రాశారు. దీనిని ఆయన మే 24 వ తేదీన డెహ్రాడూన్లో వ్రాశారు. ఆ సందేశాన్ని ఈ రోజు యిక్కడ విడుదల చేశారు.

ప్రస్తుతం మనజాతి అనేక చిక్కులను ఎదుర్కొంటున్న దృష్ట్యా యూనియన్లుగా సంఘటితులయిన భారత కార్మికవర్గం కేవలం ఆందోళన పంథానే అనుసరించటం మంచిది కాదని ఆయన ఆసందేశంలో పేర్కొన్నారు.

ఐ యన్ టి యు సి 15 వ మహాసభకు నా శుభాకాంక్షల్ని అందజేస్తున్నాను.

నేడు భారతదేశం అనేక చిక్కుసమస్యల్ని ఎదుర్కొంటున్నది. సంఘటితంగా వున్న భారత కార్మికవర్గం ఈ సమస్యలపట్ల సరిగా వ్యవహరించాలి. ఈ పరిస్థితిలో కేవలం ఆందోళనా వైఖరి సహాయకారికాదు. విశాలదృష్టితో ప్రతి సమస్యను ఇప్పుడు మనం పరిశీలించాలి.

అందువల్ల ఐ యన్ టి యు సి అటువంటి వైఖరి అవలంబించుతుందని నేను ఆశిస్తున్నాను. అదే సందర్భంలో తనకోర్కెల సాధనకు ఒత్తిడి చేస్తుందని భావిస్తున్నాను.

అని ఆ సందేశంలో వుంది

పెనుగొండలో జూదశాలపై దాడి

పెనుగొండ డిసెంబరు 29

తణుకుతాలూకా పెనుగొండలో పేకాట క్లబ్బుపై 27 వ తేదీ రాత్రి సుమారు 11 గంటకు తణుకు ఎక్సైజ్ ఇనస్పెక్టరు నాయకత్వాన పోలీసు బృందంతో దాడిచేశారు. 14 మంది జూదగాళ్లు సుమారు నాలుగు వందల రూపాయల డబ్బు పేకలు దొరికినవి. జూదగాళ్లలో పంచాయితీ బోర్డు సభ్యుడు ఉద్యోగులు, వర్తకులు వున్నారు ఇందులో పంచాయితీ బోర్డు సభ్యుణ్ని సినిమా ఆపరేటరును ఒక వర్తకుని విడిచిపెట్టి మిగతా 11 మందిపై కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఆదేరోజురాత్రి కొవ్వూరు డి యస్ పి. పెనుమంట్రలోనూ మార్టేరులోనూ క్లబ్బులపై దాడిచేసి కొంతమంది జూదగాళ్లను అరెస్టుచేసి కేసు పెట్టినట్లు తెలుస్తోంది.

వీరిలో పంచాయితీబోర్డు ప్రెసిడెంటు ఒకరు వున్నట్లు తెలుస్తోంది. పెనుగొండలో పేకాట క్లబ్బులపై దాడిచేయటం ఇది రెండవసారి అని విశాలాంధ్ర పాఠకులకు విదితమే.

కలరావ్యాధి - దాని నివారణోపాయాలు

డాక్టర్ రంగిశెట్టి మొలకరత్నమ్

[కలరా వ్యాధి మన దేశంలో ఉధృతంగా వ్యాపించి పెక్కుమందిని పొట్టను పెట్టుకొనుచున్నది. ఈ వ్యాధి బారినుండి తప్పించుటకు అందరకూ సులభముగా అర్థమగు రీతిని డాక్టర్ రంగిశెట్టి మొలకరత్నమ్ గారు ఈ వ్యాధిని నివారించుమార్గాలను వ్యాధి రాకుండా తీసుకోవలసిన నిరోధ పద్ధతులను ఈ వ్యాసంలో తెలుపుతున్నారు]

కలరా కొన్ని ప్రత్యేక లక్షణములు గల తీవ్రమగు అంటువ్యాధి. కడుగునీళ్ళ వంటి పెద్ద విరేచనములు తీవ్రమగు వాంతులు తీవ్ర దాహము, శరీరమునందలి నీరు తగ్గి కృశించిపోవుట కాళ్ళు కొంకరలుపోవుట మిరుదులు ఎక్కువగ నుండుట మూత్రోత్పత్తి ఆగిపోవుట, నాడి నీరసించుట మొదలగు లక్షణములచేత ఈ వ్యాధి గుర్తింపబడుచున్నది.

రోగ నిరోధక విధానాలు

కలరాయందు నివారణకంటె నిరోధమునకు ఎక్కువ ప్రాముఖ్యమునియ్యవలయును. కలరా తగిలిన వెంటనే ఆరోగ్య శాఖవారికి తెలియపరచవలెను. వ్యాధి నివారణోపాయముగా కలరా వాక్సిన్ ఇంజక్షన్ చేయించుకొనుట చాలమంచిది. [illegible] చేత రోగమును నివారణ చేయుటయే గాక అసలు రోగమునే రాకుండా నిరోధించినవారమగుదుము. నివారణకంటె నిరోధము మేలు ఇదియేగదా మన ఆధునిక వైద్య విజ్ఞానమునకు వివేకమునకు సాక్షీభూతము.

ఒకచోట కలరాను అనుమానించినప్పుడు చుట్టుపక్కలవారందరికి కలరావ్యాధి వ్యాపించకుండా రోగ నిరోధకముగా టీకాలు చేయించుకున్న ఆరుమాసముల వరకు వ్యాధి రాదు. కలరా ఊరిలో ఉధృతముగా నున్నప్పుడు టీకాపద్ధతి ఎంతయో ఆచరణయోగ్యము. మొదట ½ సి సి టీకాలు తీసికొన్న, వారము రోజుల తరువాత 1 సి సి. వాక్సిన్ తీసికొనుట మంచిది. ఈ వాక్సిన్ తీసికొన్నవారికి ఎనిమిదవ దినమునుండి రక్షణ ఏర్పడును. సామాన్యముగా కలరా పరిసర అనారోగ్య పరిస్థితుల వలన వ్యాధి వ్యాపించుచుండును. పరిసరములను శుభ్రపరచినచో ఈ వ్యాధి చాలవరకు అరికట్టబడును. వ్యాధి నిరోధమునకు యీ క్రింది ప్రణాళికను అనుసరించిన మనము పూర్తిగా కలరానుండి తప్పించుకొనవచ్చును.

కలరా రాకుండ జేసికొనుటెట్లు?

కలరా ముమ్మరముగా నున్నప్పుడు ప్రజలు జాగ్రత్త వహించుటకు ఈ క్రింది ప్రణాళిక ముఖ్యముగా గమనించ దగినది.

కలరా ఉధృతముగా వ్యాపించియున్న కాలమందు మనము త్రాగునీరు పాలు బాగుగా మరగకాచి త్రాగుచుండ వలెను.

కలరా రోగులతో సాధ్యమైనంత వరకు సన్నిహిత సంబంధము లేకుండా చూసికొనవలయును కలరా రోగులను తాక కూడదు. భయపడకూడదు భయము వలన విరేచనము లగును కలరా వ్యాపించియున్న సంఘములోని వారిని కుటుంబములోని వారిని సాధ్యమైనంతవరకు తాకవద్దు.

కలరా వున్న ప్రాంతములవారు ఆకు కూరలు త్వరగా జీర్ణముకానట్టి పదార్థములు ఉదాహరణకు దుంపకూరలు. పెసరపప్పు శనగపప్పు అరటికాయ అండలు ఇట్టివి తినుచుండగూడదు. అపరిశుభ్రముగానున్న హోటల్ పదార్థములను పూర్తిగా నిషేధించవలయును. చల్దిఅన్నము, పాసిన అన్నము ఈగలుముసిరిన పదార్థములు అన్నం నూనె తియ్యని ఆహారపదార్థములు మిఠాయిలు అరటిపండ్లు యిట్టివి తినకూడదు. పచ్చిపండ్లు మిగుల పండినపండ్లు దోసకాయలు పుచ్చకాయలు తినరాదు. భోజనము మితముగ చేయవలెను.

తిన్న అన్నము జీర్ణముగానిదే మరల తినకూడదు రాత్రిళ్లు జాగరణము చేయరాదు. ఎక్కువగా నిదురపోవలెను. ఇండ్లలో మురికి చేరనివ్వరాదు. ఇండ్ల పరిసరములను మన యిండ్లను ఫినాయిలు, డెట్టాలు బ్లీచింగ్పౌడరు మొదలగు క్రిమి విధ్వంసక పదార్థములను చల్లవలెను. ముఖ్యంగా మరుగుదొడ్లను శ్రద్ధగా శుభ్రపరచునట్లు చేయవలెను. డి డి టి చల్లి ఈగలు దోమలు మొదలగు వానిని నశింపచేయవలయును. ఈగలకు ఆస్కారమివ్వరాదు. కలరా అనుమానంగల రోగుల బట్టలు తటాకములవద్ద బావులవద్ద పంపులు మొదలగు బహిరంగ నీటి వనరులవద్ద ఉతుకరాదు. రోగి దుస్తులను తగులబెట్టవలెను. లేక కనీసము మరుగుచున్న నీటియందు ఉడుకబెట్టి వాడవలెను. లేదా భూమిలో లోతుగా పాతివేయవలయును.

రోగులవద్దకు వెళ్ళినవారు వేపాకు కషాయముతోగాని పొటాషియం పర్మాంగనేట్ కలిపిన నీటితోగాని స్నానం చేయవలెను.

ఉడికి ఆవిరివచ్చుచున్న పదార్థములు తప్ప ఇతరములను భుజించరాదు. వీధులలో కొన్నవి ఉడకబెట్టకుండా తినరాదు. ఆహారము మీద ఈగలు వ్రాలకుండా మూతలు పెట్టి యుంచవలెను. ఆహారము తీసికొనుటకు ముందు చేతులను వెచ్చనీటితో కడుగుకొని తర్వాత డెట్టాల్లో కలిపిన కొన్ని నిమిషములు చేతు ఉండవలయును. కలరా రోగికి చికిత్స చేయు డాక్టర్లు నర్సులు ఈ విధముగా తమ చేతులను శుభ్రము చేసుకొనవలెను. ఇట్టివారు తమ వ్రేళ్ళను నోటిలో పెట్టుకొనరాదు. రోగుల గదులలో ఆహారము తీసుకొనరాదు.

రోగి గదిలో నుంచి తీసివేసిన తరువాత ఉడకబెట్టక ఏ కలరా రోగి ఉపయోగించిన టువాళ్ళు (టవల్సు) జేబురుమాళ్ళు గిన్నెలు గరిటెలు తదితర పరికరములు ఏమియు పునరుపయోగించరాదు.

ఈగలు బొద్దింకలు చీమలు రోగి మలమూత్రములనుండి పురుగులను మోసికొనిపోవును ఆహార పానీయములపై ఈ క్రిమి కీటకములు వ్రాలకుండా మూతలుంచవలెను. ప్రయాణము చేయునపుడు పానపాత్ర తువ్వాలు మొదలగునవికూడా తీసికొనిపొమ్ము.

రోగనిరోధకం

కలరా ప్రాంతమునందుండువారు కనీసము దినమున కొక పొటాషియం పర్మాంగనేట్ బిళ్ళను మింగుచుండుట మంచిది. పొటాషియం పర్మాంగనేట్ దిగ్రైనుల చొప్పున నీటిని ప్రతి అరగంటకు ఉపయోగించుటవలన కలరాక్రిములవలన జనించిన విషవాయువులు హరించును. గ్రామీణులు బీదవారు 'అతిసారము కలరా అందు ముద్దకర్పూరమును" పెద్ద పెద్ద మోతాదులతో రోగనివారణార్థముగాను చికిత్సగా వాడుదురు. కనీసము ఒక "ముద్దకర్పూర మాత్రమైనను మింగుచుండవలెను.

కలరా సూక్ష్మజీవులు పులుసు పదార్థములలో చచ్చిపోవును కావున 10 లేక 20 చుక్కల డైల్యూట్ సల్ఫ్యూరిక్ యాసిడ్ గాని, క్రొత్తనిమ్మ పండులోని 20 చుక్కల రసముగాని గ్రుక్కెడు నీళ్లలో వేసికొని ప్రతిదినము నొకసారి త్రాగిన కలరావ్యాధి అంటదు. పాఠకమహాశయా! ఈ వ్యాధి సంహారమొనర్చునప్పుడు సోదరమానవులలో ఆరోగ్య విజ్ఞాన దీపము వెలిగించవలెను. ఇటువంటి మానవసేవకంటె ప్రపంచములో ఉత్తమమైంది మరేదీలేదు నిజమునకు మానవసేవే మాధవసేవ. జైహింద్

వ్యాధి వ్యాపించుటకు ముఖ్యకారణములు

కలరా వ్యాధికి కారణమైన కామా విబ్రియో అను ఒక సూక్ష్మజీవి కలరా విరేచనములందు ఎక్కువగా యుండును. రోగి విడుచు విరేచనములపై ఈగలు ముసిరి తిరిగి మనము తిను ఆహారపానీయములపై వ్రాలుట వలన ఈ వ్యాధి ఏర్పడుచున్నది. కాని ప్రకృతి వైద్యులు కేవలము కడుపునందలి మలము క్రుళ్ళుటచే ఈ వ్యాధి కలుగునని కలరాకు కారణము మనలోనే యున్నదిగాని వెలుపల నుండి వచ్చుట లేదని అభిప్రాయ పడుచున్నారు. రోగము కలుగుటకు కారణము మనలోనేకాక వెలుపల నుండి త్రాగునీరు ఆహార పదార్థములలోనూ వున్నదని మేము దృఢంగా నమ్ముచున్నాము. కామా సూక్ష్మజీవులున్న నీరు త్రాగిన ఆహార పదార్థాలు తినిన ఈ వ్యాధి వచ్చుచున్నది. మనదేశమున పెద్ద నగరములలో గ్రామములలో ఆరోగ్య సౌకర్యములు కొరవడుట మంచి నీటి సరఫరా లోపభూయిష్ఠముగా నుండుట పట్టణముల పారిశుధ్యం పూర్తిగా నిర్లక్ష్యం చేయబడుట వలన అంటువ్యాధులు గజ్జెకట్టుకొని గంతులేస్తున్నాయి. రోడ్ల ప్రక్కనున్న మురుగుకాలువలు సరియైన స్థితియందు లేకపోవుట రాస్తాలమీదనే మురుగునీరు ప్రవహించుటచేతను మురుగుకాల్వలందు నిలువ నీరు వుండుటచేతను మన గ్రామములలోను పట్టణములలోను గల యిండ్లలో మరుగుదొడ్లు లేకపోవుటచే మలమూత్ర విసర్జన రస్తాలమీదనే జరుగుచున్నది. ఈ విధముగా వ్యాధి వ్యాపించుచున్నది. పెద్ద నగరములలో భూగర్భ మురుగు పారుదల సౌకర్యములు లేకపోవుట అంతేకాక భూగర్భ జలమార్గములు ఏర్పడును శుభ్రపరచబోవుటవల్లను పదార్థములు కుళ్లి కలరా వ్యాధి వ్యాప్తి చెందుచున్నది. మన దేశములో పరిశుభ్రపరచబడిన మంచినీటి సరఫరా పద్ధతి లోపించుటచేత అంటువ్యాధులు తేలికగా కలుగుచున్నవి. మన పల్లెలు పట్టణాలలో సరియగు పరిశుభ్రమగు మార్కెట్లు లేనందున చోటనే ఆహార పదార్థములైన కాయగూరలు పండ్లు చేపలు మాంసము, మిఠాయి మొదలగు వీటిని రాస్తాలకు యిరుప్రక్కల అమ్ముచున్నారు రోడ్లమీదనే బహిరంగముగా మలమూత్ర విసర్జన జరుగుటచే వాటిపైన వ్రాలిన ఈగలు తిరిగి మార్కెట్ యందలి ఆహార పదార్థములపై వ్రాలుటచే ఈ అంటువ్యాధి త్వరగా వ్యాపించుచున్నది.

కలరా వచ్చినవారి విరేచనములలోను వాంతులలోను ప్రేగులలోను కలరా సూక్ష్మజీవి కనబడును. కలరా సూక్ష్మజీవులు పులుపు పదార్థములలో జీవించజాలవు. మరుగుచున్న నీటిలో అవి శీఘ్రముగా మరణించును. ఎండలో బొత్తిగా బ్రతుకజాలవు. కాని చెమ్మగా నున్నచో ఎంతకాలమైనను జీవించగలవు. మురికినీళ్లలోగాని తడిబట్టలోగాని తడి నేలలోగాని ఈ సూక్ష్మజీవి మిక్కిలి వేగముగ అభివృద్ధి నొందగలదు. కలరావ్యాధి వర్షములు కురిసిన వెంటనే ఎక్కువగు చుండును.

కలరావ్యాధిని అరికట్టే మార్గములు

ఈ క్రింద తెలుపబడిన ఆరోగ్య సూత్రములను ప్రజారోగ్యసంస్థలు అమలులో పెట్టిన యెడల ఈ రోగమును నిర్మూలించ వచ్చును. అంటువ్యాధియైన కలరా ప్రబలముగా వ్యాపించియున్న చోటను పోవుజనులు తమతో కూడా ఆ వ్యాధిని ఇతర చోటకు తీసికొనిపోకుండా చేయవలెను. అనగా ఎచ్చటి రోగ జీవుల నచ్చటనే నిర్మూలించవలెను. రోగమును ఇతరులకు సోకకుండుటకుగాను రోగిని ప్రత్యేక పరచుట ప్రత్యేక స్థలమందుంచుట అనుమానాస్పదమగు ప్రదేశముల నుండి వచ్చు ప్రయాణీకులను [illegible] మకాములలో నుంచుట మంచిది. అంటువ్యాధి పల్లెలలోగాని పట్టణములలోగాని ప్రవేశించినవెంటనే దానిని దాచిపెట్టక మనము ప్రజారోగ్యశాఖవారలకు తెలియజేయవలెను. తరువాత ప్రజారోగ్య సంస్థవారు అంటువ్యాధి నిరోధక చర్యలు తీసికొనుచు ప్రకటన చేయవలెను. మనము కలరా వచ్చినవెంటనే ఆరోగ్యశాఖవారికి తెలియజేసి సమయమునకు మంచి సమర్థుడయిన డాక్టరుచేత చికిత్స చేయించవచ్చును లేనిచో తక్షణమే ప్రభుత్వ ఆస్పత్రిలో రోగిని చేర్చాలి. కలరా రోగి విరేచనములు వాంతులు అతిజాగ్రత్తగా ఎత్తిపెట్టి పరిశుభ్రము చేయనియెడల రోగము ఈగలద్వారా దేశమంతయు వ్యాప్తిగాంచును. కనుక రోగి విడుచు విరేచనములు, మూత్రము జాగ్రత్తగా బెడ్ పాన్ లోనికి ఎత్తి ఫినైల్ తో శుద్ధిచేసి లోతుగ ఒక లోతుగుంటలోపోసి మట్టినికప్పవలెను. మలమూత్రములను ఎట్టి పరిస్థితులలోను కాలువలలోను బావులలోను పారవేయకూడదు. వ్యాధి ముమ్మరముగ వ్యాపించియున్నప్పుడు వీధులు బజారులు మురుగు కాలువలు శుభ్రపరచి బ్లీచింగ్పౌడర్ను చల్లించాలి. ప్రభుత్వ మునిసిపల్ ప్రవేట్ మంచినీటి బావులన్నింటిలో క్రమముగా క్లోరినేట్ చేయు దారి లేక పొటాషియం పర్మాంగనేట్ లేదా బ్లీచింగ్ పౌడరు కలపాలి. హోటళ్ళను ప్రజారోగ్య సంస్థల అధికారులు జాగ్రత్తగా గమనించుతూ ఆహార పదార్థములను శుభ్రముగ చేయునట్లు కడుజాగ్రత్త వహించాలి. లేనిచో పట్టణములో జబ్బు ఉధృతముగ నున్నచో హోటళ్ళను మూసివేయుట మంచిది. మాంసాహార పదార్థములను విక్రయించు మార్కెట్లును కొంతకాలము మూయించవలెను. స్కూళ్ళను సినిమాలను ప్రజలు ఎక్కువగ కలియు ఎల్లను నిషేధించవలెను. మన గృహ పరిసర ప్రాంతములను ఇటువంటి క్రిమిసంహారక ఔషధములైన డెట్టాల్ ఫినైల్ బ్లీచింగ్ పౌడర్ మందులను చల్లవలెను. ముఖ్యముగా మరుగుదొడ్లను శుభ్రము చేయుంపటలో శ్రద్ధ వహించవలెను. ఈగలను దోమలను చంపుటకు డి డి టిని చల్లవలెను. రోగి దుస్తులను కాల్చివేయవలెను. రోగి యుపయోగించిన పాత్రలను వేడి నీటితో మరగకాచిన తర్వాత ఇతరు లుపయోగించవచ్చు. రోగి బట్టలను కాలువల దగిర బావుల దగిర ఉతకకూడదు. తటాకముల పరిసర ప్రాంతములలో పోలీసులచే కాపలాయుంచుట మంచిది.

వ్యాధి నివారణోపాయముగా కలరా వాక్సిన్ ఇంజక్షన్ చేయించుకొనుట ముఖ్యము. రోగనివారణార్థము కలరావ్యాపించి యున్న ప్రదేశములలో యున్నవారు కనీసము దినమున కొక ముద్దకర్పూరం మాత్రనైన లేదా పొటాషియం పర్మాంగనేట్ బిళ్లను మింగవచ్చును వేపచిగుళ్ల మిరియాలు, కలిపి నూరి సేవించిన కలరా రాకుండ కాపాడును

సోవియట్ ప్రజలకు నూతన సంవత్సర బహుమతి

మూడురోజులు సెలవు దినాలుగా ప్రకటన

మాస్కో డిసెంబరు 29

నూతన సంవత్సర సందర్భంలో సోవియట్ యూనియన్ కార్మికులకు ఇదివరలో ప్రకటించినట్టు రెండు రోజులు కాక మూడురోజులు సెలవు దినాలుగా ప్రకటించడానికి సోవియట్ ప్రభుత్వ నిర్ణయించినట్టు మాస్కో పత్రికలు తెలిపాయి.

నూతన సంవత్సర దినం శుక్రవారంతో పాటు శని ఆది వారాలు కూడా సెలవు దినాలుగా ప్రకటించారు.

రెండు సెలవుదినాలను మాత్రమే ప్రకటిస్తూ [illegible] నిర్ణయించారు. ఇప్పుడు కొత్త నిర్ణయం తీసుకున్నదృష్ట్యా మూడు సెలవు దినాలను ప్రకటించారు.

ప్రసిద్ధిగాంచిన క్రెమ్లిన్లోని సెంట్ జార్జి హాలులో లక్ష 20 వేల మంది బాలబాలికలు ఆమూడు దినాలలో విందులు చేసుకుంటూ వినోదంగా గడుపుతారు.

లారీక్రిందపడి బాలుని మరణం

తణుకు, డిసెంబరు 29

ఈ నెల 27 వ తేదీ ఆదివారం రోజున తణుకు రాయల్ టాకీస్ వద్ద ఆంధ్రా సుగర్సు వారి చెరకులారీ నెం ఎ పి డబ్ల్యు 2887 క్రింద గుబ్బల ముత్యం కుమారుడు మృత్యుంజయుడు అనే 11 సంవత్సరాల వయస్సుగల బాలుని మీదుగా పోయింది. వెంటనే బాలుడు తలచితికి మెదడు బైటపడి చనిపోయాడు. ఆ లారీని నడిపిన డ్రైవరుపేరు సన్యాసిరాజు వెంటనే పోలీసు రిపోర్టు చేయబడింది. (వి వి)

విశాఖ పోర్టు కార్మిక నాయకుల నిరశనదీక్ష నిర్ణయం

విశాఖపట్నం డిసెంబరు 30

భారత ప్రభుత్వ త్రైపాక్షిక కార్మిక మహాసభ కార్మికస్థాయీసంఘ సమావేశాలలో యజమానులే తమ కార్మికుల సౌకర్యార్థంచౌక దుకాణా లేర్పర్చి బియ్యం గోధుమ వగైరా తిండి పదార్థాలను అమ్మేబాధ్యతను వహించాలని తీర్మానించి ఈబాధ్యతను చట్టబద్ధం చేయడానికి బిల్లు రూపొందిస్తోన్నసమయంలో విశాఖపోర్టులోని ప్రధాన కార్మికసంఘం హార్బర్ అండ్ పోర్టు వర్కర్సు యూనియన్ కోరుతోన్నా ఆ బాధ్యత తనకెంతమాత్రం లేదని పోర్టు ట్రస్టు ఛైర్మన్ అవలంబిస్తోన్న నిర్లక్ష్యవైఖరికి నిరసనగా ఒకరోజు సామూహిక నిరాహార దీక్షను జనవరి 4 న పోర్టు ఆవరణలో జరపాలని ఛైర్మన్ కార్యాలయం ఎదుట ప్రదర్శన జరపాలని మొన్న సంఘాధ్యక్షులు శ్రీ యం వి భద్రంగారి అధ్యక్షతను సమావేశమైన జనరల్ బాడీ కార్మికులకు పిలుపునిచ్చింది. ఆరోజున సుమారు 3000 మంది యీ సంఘనాయకత్వాన వున్న పోర్టు కార్మికులు మధ్యాహ్నం భోజనాలు మానివేస్తారు. సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులయిన శ్రీ యుతులు ఎం. వి. భద్రం యం భద్రమూర్తిశర్మ గారలు కూడా వారితో పాటు ఈరోజు నిరాహారవ్రతం చేస్తారు.

లోగడ యీ సంఘ ఆందోళనఫలితంగా చౌకడిపోలు పెట్టి కార్మికులకు అదుపుకి నవంబరులో ఒకసారి డిశెంబరులో ఒకసారి కార్మికునికి 15 కిలోల బియ్యం మాత్రం సరఫరాచేసి మార్కెట్టులో కిలో బియ్యం రు 1-25 న మొ॥ రు 1 40 న లకు అమ్ముతూండగాకూడా మార్కెట్లో ధారాళంగా బియ్యం దొరుకుతున్నాయన్న వంకపెట్టి యీ బాధ్యత నిర్వహణను కొనసాగించడం పోర్టు యజమాన్యం మానివేసింది. (వి. వి)

అదుపులేకుండా ధరల పెరుగుదల; ఆహార పదార్థాల కొరత; నోట్లముమ్మరం

1964 సంవత్సర ఆర్థిక పరిస్థితి సమీక్ష

బొంబాయి డిసెంబరు 31

నిత్యావసర వసువుల ధరలు విపరీతంగా పెరగడం ఆహార పదార్థాలకు విపరీతమయిన కరువు ఏర్పడటం, నోట్లముమ్మరం అభివృద్ధికావటం - 1964 ఆర్థిక సంవత్సరంలో మన ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రధాన లక్షణాలుగా వున్నాయి

1963 64 లో వ్యవసాయ ఉత్పత్తి 7 94 కోట టనులు. 1964 మొదటి 7 మాసాలలో పారిశ్రామిక ఉత్పత్తి పెరుగుదల గతసంవత్సరం ఇదే కాలంలో వున్నదానికంటే కాస్త ఎక్కువగావున్నదనుకున్నా లక్ష్యాలు విధి ఉట జరగలేదు

దేశంలో తగినంత ఆహార ఉత్పత్తి లేకపోవటం వల్ల విదేశాలనుండి పెద్ద యెత్తున ఆహార పదార్థాలు దిగుమతి చేసుకోవాల్సి వచ్చింది

మన ఎగుమతులు గణనీయంగా పెరిగినా దానివల్ల విదేశీ ద్రవ్యమారకం ఇబ్బంది తప్పలేదు

రక్షణ అభివృద్ధి కార్యక్రమాలఖర్చు పెరగటం దానితోపాటు పాక్ నిర్వాసితుల పునరావాస కల్పన బాధ్యతఒకటి మనమీద పడట. వలన ఆర్థిక వ్యవస్థకు భారం పెరిగింది.

అయితే కొన్ని ఉత్సాహకర అంగాలు మన వ్యవస్థలో లేకపోలేదు విదేశాలకు మన సరుకుల ఎగుమతి జాతీయదాయం పెరుగుదలరేటు పెరిగింది. గత సంవత్సరాల ఈ పెరుగుదల 2.5 శాతం వుండే ఈ సంవత్సరం 4 3 శాతంగా వుంది.

వినిమయ వస్తు మార్కెటులో తేజ ఏమీలేదు. పెట్టుబడుల మార్కెట్టునుంచి ఉత్సాహంగా ముందుకు సాగింది.

రిజర్వ్బ్యాంకు తన విధానాలను కొంత మార్చుతున్నా ధరలు కంట్రోలు కాలేదు

ధరల స్థాయి ఎన్నడూ లేనంత విపరీతంగా పెరిగింది. వ్యవసాయ రంగంలో తగు అభివృద్ధి లేకపోవటం కరెన్సీ సరఫరా పెరగటం. బ్యాంకి అప్పులు ఎక్కువగా ఇవ్వటం దొంగడబ్బు విపరీతంగా పెరగటం ఇందుకు కారణం. ఈ సంవత్సరం అంతా ధరలు నిరవధికంగా పెరుగుతూనే వున్నాయి 1953 - 54 టోకుధరల సూచీ 100 పాయింటు అనుకుంటే ఈ సంవత్సరం సెప్టెంబరులో 160 2 పాయింట్లు వుంది. ఈ సూచీ గత డిసెంబరులో 133 8 పాయింట్లు వుంది.

పారిశ్రామిక ఉత్పత్తి కవసరమైన ముడి సరకుల ధరలు కూడా 9 2 శాతం పెరిగింది ఈ రంగంలో ముఖ్యంగా నూనెగింజల ధర బాగా పెరిగింది.

ఈ పరిస్థితిని అరికట్టడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది

ముఖ్యంగా ఆహార ధాన్యాల పంపిణీ విషయంలో కొన్ని చర్యలు తీసుకొంది. ధరలు నిర్ణయించింది. అయినా ప్రయోజనం శూన్యం. కొన్ని రకాల బట్టల ధరలపై కంట్రోలు పెట్టింది.

దొంగ డబ్బు బయటికి రాగడానికి ఆర్థిక శాఖ ఉద్యోగులు కొన్నిచోట్ల దాడులు జరిపారు

మార్చికొనే ధరలను అదుపులో పెడతానని ప్రభుత్వం చెప్పింది. దొంగ వ్యాపారుల్ని వెంటనే శిక్షించడానికని ఒక చట్టం చేసింది

గత మూడు సంవత్సరాలలో ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరగకపోవటం మన ఆర్థిక వ్యవస్థలో కొట్టవచ్చినట్లు కనపడే పెద్దలోటు గోధుమలు, నూనె విత్తులు పత్తి వగైరా పంటలు కూడా గత మూడేండ్లలో చాలా అల్పంగానే పెరిగాయి

పారిశ్రామిక ఉత్పత్తి పెరిగినా 11 శాతం పెరగాలనే లక్ష్యం మాత్రం చేర లేదు

1964 మొదటి 7 మాసాల సరాసరి పారిశ్రామిక ఉత్పత్తి సూచీ 171 1 పాయింట్లు వుంది ఇది గత సంవత్సరం ఇదే కాలంలో వున్న సూచీ కంటే 6 7 పాయింట్లు ఎక్కువ

1964 జూలై వరకు అందిన సమాచారాన్ని బట్టి మొదటి 5 మాసాలలో ఉత్పత్తి కుంటుపడింది 1963 రెండవ అర్ధభాగంలో జోరుగా వున్న పారిశ్రామిక ఉత్పత్తి 1964 మొదటి మూడు మాసాలలో తగ్గింది. 1956 పారిశ్రామిక సూచీ 100 పాయింట్లు వుంటే 1964 జూన్ నాటి కది 160 పాయింట్లకు పెరిగింది 1964 జనవరిలో 174 పాయింట్లు వుంది మేలో 164 కు పడిపోయింది జూలై నాటికి 174 9 కి పెరిగింది

ఇదే పరిస్థితి 1963 మొదటి 7 మాసాలలో వుంది.

పరిశ్రమల వారీగా చూస్తే 1964 మొదటి 7 మాసాలలో ఆటోమొబైల్స్ 32 8 రైల్వేలు 29 8 సిల్కు కృత్రిమ నూలు వస్త్రాలు 25 0 విస్కోస్ 10 0 పంచదార 17 6 అగ్గిపెట్టెలు 14 0 సిగిరెట్లు 11 0 నూనె నూనె వస్తువులు 10 7 కాగితం 10 00 వస్తువులు వగైరాలు 8 1 దుక్కి ఇనుము బొగ్గు 21 00 పాయింట్ల చొప్పున పెరిగాయి

మన విదేశీ మారక ద్రవ్యం నిల్వలు 1964 మొదట్లో పెరిగాయి. ఆగష్టునాటికి క్రమంగా ఈ నిల్వలు తరిగి పరిస్థితి విషమించింది.

1964 లో మన ఎగుమతుల విలువ 840 కోట్లు వుంది. ఇది అనుకున్న లక్ష్యం కంటే కూడా ఎక్కువే. 1963 64 లో మన ఎగుమతుల 766 కోట్లపైగా వుంది

ఈ సంవత్సరం మొత్తం మీద బ్యాంకు ఇచ్చిన రుణాలు గత సంవత్సరం కంటె 276 కోట్లు ఎక్కువగా వున్నాయి.

నాగభూమి శాంతి సంభాషణలు తిరిగి ప్రారంభం:

శాంతి సంఘం సూచనలప్రతిపాదన

కోహిమా డిసెంబరు 29

ఒకమాసంవ్యవధితర్వాత నాగాలాండ్ తిరుగుబాటుదార్ల ప్రతినిధులకు భారత ప్రభుత్వ ప్రతినిధులకు మధ్య నేడు తిరిగి సంప్రదింపులు ప్రారంభమయినాయి.

శాంతిసంఘం ప్రతినిధులు ముగ్గురిలో ఇద్దరు ఈ చర్చలలో పాల్గొన్నారు.

జనవరి 6 వ తేదీ తర్వాత కూడా మరో మాసం వరకు పోరాటవిరమణకు ఉభయపక్షాలు అంగీకరించారు.

ఈ చర్చలు జనాంతికంగా జరిగాయి.

శాంతిసంఘం నూతన ప్రతిపాదనలకు ఉభయపక్షాలకు ఈరోజు అందజేయబడినాయని అస్సామ్ ముఖ్యమంత్రి శ్రీ బి. పి చాలిహా పత్రికలవారికి తెలియజేశారు.

ఈ సూచనలను జాగ్రత్తగా పరిశీలిస్తామని ఉభయపక్షాలు చెప్పాయని ఆయన అన్నారు.

ఈరోజు చర్చలు రెండు గంటలపాటు సాగాయి సుహృద్భావ వాతావరణంలోచర్చలు జరిగాయని తర్వాత పత్రికల వారికి తెలిపారు.

సమావేశానికి హాజరయిన శాంతి సంఘం సభ్యులలో జయప్రకాశ్ నారాయణ వున్నారు. రివరెండ్ స్కాట్ ప్రస్తుతం ఢిల్లీలో వున్నారు.

శాంతి సంఘం చేసిన సూచనలు ఉభయ పక్షాలు పరిశీలించడానికి వీలుగా సమావేశాన్ని తిరిగి జనవరి మాస మధ్యలో జరపాలని నిర్ణయించారు.

ఈమధ్యలో శాంతిసంఘం సభ్యులు ఉభయ పక్షాలను కలుసుకొని శాంతిచేసిన సూచనల వివరాల్లో ఏమైన అనుమానాలుంటే వాటిని వివరిస్తారు.

నాగాలాండ్ కు పూర్తి స్వయం నిర్ణయాధికారం వుండాలనే సూచనను శాంతిసంఘం తన ప్రతిపాదనలలో తిరస్కరించింది.

రహస్యంగా వున్న నాగాలు చేసే ప్రకటనలు ప్రస్తుత వివాద పరిష్కారానికి తోడ్పడవని శాంతిసంఘం పేర్కొన్నది.

రహస్య నాగుల అభీష్ట ఇండియన్ యూనియన్ పరిధిలోనే నెరవేరుతుందని పేర్కొన్నారు

ఇండియా యూనియన్లో భాగంగా ఉండటానికి నాగాలు అంగీకరించాలని కోరారు. అలా అంగీకరించి వివాదాలు వుంటే పరస్పరం సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు.

నాగా ప్రజల అభీష్టానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం నాగా లాండ్ల మధ్య సంబంధాల విషయంలో ఏ సంయుక్త మార్పులు తీసుకురావచ్చునేమో పరిశీలించాలని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఉద్రిక్తతను సడలించడానికి ఉభయపక్షాలు ప్రయత్నించాలని అన్నారు.

నీటివనరుల గురించి శాస్త్రీయ పరిశోధన

హైదరాబాద్ డిసెంబరు 30

దేశంలోని నీటివనరుల గురించి సాధ్యమయినంత ఎక్కువ ప్రయోజనం పొందడానికి ఈ వనరులను ఏవిధంగా వుపయోగించుకోవాలనే విషయం గురించి శాస్త్రీయమైన పరిశోధన అవసరమని అహ్మదాబాద్ భౌతిక శాస్త్రపరిశోధనాలయం డైరెక్టర్ డాక్టర్ కె ఆర్ రామనాథన్ నేడిక్కడ అన్నారు

యూనియన్ రెండవ వార్షిక మహాసభలో అధ్యక్షోపన్యాసం యిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖామంత్రి డాక్టర్ కె యల్ రావు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

రక్షణశాఖ శాస్త్రీయ వ్యవహారాల సలహాదారు డాక్టరు ఎస్ భగవంతం మహాసభ కార్యక్రమాన్ని నిర్వహించారు.

నజీరియా మోటారు కార్మికనాయకుల నిరశన దీక్ష

పనివారికోర్కెలపట్ల యజమానుల వైఖరికి నిరసనగా

నెల్లూరు డిసెంబరు 30

నెల్లూరు నజీరియా మోటారు సర్వీసులో పనిచేయు కార్మికుల కోర్కెలను గురించి ఆ సర్వీసు యజమానులకు నెల్లూరుజిల్లా మోటారు లేబరు యూనియన్ అక్టోబరు 11 వ తేదీన ఒక మెమోరాండం సమర్పించింది కాని యింతవరకు ఆ మెమోరాండంలోని విషయాలకు యజమానులు సమాధానం యివ్వలేదు. అంతులేని యీ ఆలస్యం కారణంగా నజీరియా సర్వీసుకార్మికులు చాలా కష్టనష్టములకు గురియగుచున్నారు. ఈ క్రింది ముఖ్యమైన విషయాలు కార్మికులలో ఎక్కువ ఆందోళన కలిగించుచున్నవి అవి:

1 సర్వీసునుండి పనివిరమించిన కార్మికుల గ్రాట్యుటీ విషయాలు

2. చాలకాలంనుండి సర్వీసులో పనిచేసుచున్నా యింతవరకు పర్మనెంటు చేయకుండా వుంచిన ఆఫీసు క్లర్కులు కండక్టర్లు క్లీనర్లు యితర వర్కర్ల విషయం

3 బెంచరీ అనే పేరుతో కనీస వేతనాలు సెలవులు ప్రావిడెంటుఫండు యింక్రిమెంట్లు మొదలయినవి అమలుజరపకుండా వుండడం

4 ధరలు విపరీతంగా పెరిగినా కరువు భత్యము పెంచక చౌక డిపోలు పెట్టక కాలయాపన చేస్తున్న విషయం

5 ప్రభుత్వ నిర్ణయించిన [illegible] అలవెన్సు యివ్వకపోవడం

6 ప్రభుత్వ నిర్ణయించిన విధంగా ప్రావిడెంటు ఫండు 8% కాకుండా 6¼% మాత్రమే వసూలుచేయడం

మొదలగు అనేక విషయాలు చాలకాలం నుండి పెండింగులో వున్నాయి. ఈ విషయాలన్నీ చర్చించుటకు 26 వ తేదీన [illegible] ఆఫీసులో శ్రీ టి రాయప్పగారి అధ్యక్షతను యూనియన్ జనరలుబాడీ మీటింగు జరిగింది. నజీరియా సర్వీసు యజమానులు అనుసరించుచున్న యీవైఖరికి కార్మికుల దరు తను తీవ్ర అసంతృప్తిని వెలిబుచ్చారు. 28వ తేదీన మరల యజమానులతో మాట్లాడాలనీ అప్పటికీ సరిఅయిన సమాధానం రానిపక్షంలో కార్యవర్గసభ్యులు నిరాహారదీక్ష జరపాలనీ జనరల్బాడీ మీటింగులో ఏకగ్రీవ తీర్మానం జరిగింది. ఆ ప్రకారం యూనియన్ నాయకులు శ్రీ వి అనంత రామయ్య పి. రామకోటయ్య టి రాయప్ప ఎన్ వి. సుబ్బరామయ్య జె పేటునామిరెడ్డి యం రామచంద్రయ్య పి ప్రకాశం, మహమ్మద్ యూనస్ అబ్దుల్ ఖాదర్ మొదలగువారు చాలమంది కార్మికులు కలిసి 28 వ తేదీన నజీరియా మేనేజిమెంటుతో మాట్లాడారు. కాని యేమీలాభం లేకపోయింది. అందువల్లగత్యంతరంలేక యూనియన్ జనరల్బాడీ తీర్మానం మేరకు యూనియన్ కార్యవర్గ సభ్యులు నజీరియాషెడ్డు వద్ద 1965 జనవరి 2 శనివారం వుదయం 6 గంటల నుండి ఒక్కరోజు నిరాహారదీక్ష పూని తమ అసంతృప్తిని వెల్లడించాలని నిర్ణయించారు

అప్పటికీ యజమానులు తమ కోర్కెలను అంగీకరించకపోతే యూనియన్ నిర్ణయించే కార్యక్రమాన్ని అమలు జరిపేందుకు కార్మికులంతా సిద్ధంగా వున్నారు

కువాయత్ మంత్రివర్గం రాజీనామా

కువాయత్ డిసెంబరు 29

కువాయత్ మంత్రివర్గం రాజీనామా చేసినట్లు నేడొక అధికార ప్రకటన వెలువడింది. వాణిజ్య వేత్తలయిన కొందరిని తన మంత్రివర్గంలో చేరు కోవడానికి ప్రధాని షేక్ సబా అల్ సలీమ్ అల్ సబా చేసిన ప్రయత్నాన్ని మెజారిటీ పార్లమెంటు సభ్యులు వ్యతిరేకించిన కారణంగా మంత్రివర్గం పతనమయ్యింది.

మొత్తం 50 మంది పార్లమెంటుసభ్యులలో 31 మంది పార్లమెంటు సమావేశానికి రావడానికే నిరాకరించారు.

ప్రయివేటు వ్యాపారుల్ని మంత్రివర్గంలోకి తీసుకోవటం రాజ్యాంగ విరుద్ధమని వీరన్నారు.

మంత్రి పదవులు అలంకరించిన తర్వాత ప్రయివేటు వ్యాపారం చేయడం నిషిద్ధమని ప్రధాని వాదించారు.

తూర్పుబెర్లిన్లోకి 32½ వేల పశ్చిమబెర్లిన్ వాసుల ప్రవేశం

బెర్లిన్ డిసెంబరు 29

32 500 మంది పశ్చిమబెర్లిన్వాసులు నేడు సరిహద్దులలోని 6 చెక్ పోస్టుల ద్వారా తమ బంధువుల్ని చూసేందుకు తూర్పుబెర్లిన్ వచ్చారు

కలకత్తాలో డిసెంబరు 31 వ తేదీనుండి ప్రారంభమయే భారత సైన్సు కాంగ్రెసుకు దేశమంతటినుండి సుమారు 14 వేల మంది శాస్త్రజ్ఞులు హాజరు కాబోతున్నారు.

కార్మిక రంగం

అధిక ధరలకు ఆహార సంక్షోభానికి వ్యతిరేకంగా 'భారత్ బంద్'

"ఈ ఉద్యమంలో విశాల ప్రజానీకాన్ని సమీకరించండి"

భారత కమ్యూనిస్టుపార్టీ సప్తమ మహాసభ తీర్మానం

ఆహార పరిస్థితి ధరల పెరుగుదల తీవ్రమైన సంక్షోభదశకు చేరాయని భారత కమ్యూనిస్టు పార్టీ సప్తమహాసభ తీర్మానించింది

ఈ సమస్యపై యింతవరకూ జరిగిన ఆందోళననూ ఉద్యమాన్నీ సమీక్షించి భారత్‌బంద్‌కు సన్నాహం చేయాల్సిందిగా పార్టీ కార్యకర్తలనూ యీ ఉద్యమంలో కలిసి రావలసిందిగా సకల ప్రజానీకానికి మహాసభ విజ్ఞప్తి చేసింది

తీర్మానం పూర్తి పాఠం యీ విధంగా వుంది

ఈ సంవత్సర కాలంలో దేశంలో యేర్పడిన ఆహార సంక్షోభం తీవ్రతపట్ల భారత కమ్యూనిస్టుపార్టీ 7 వ మహాసభ తన తీవ్ర ఆందోళనను వ్యక్తంచేస్తున్నది. ఈసంక్షోభం యింకా కొనసాగుతూనే వుంది. దీనికి జీవితావసరవస్తువుల ధరల పెరుగుదల తోడైంది ఇది సాధారణ ప్రజల జీవితాన్ని పెద్ద దెబ్బతీసింది. ప్రణాళికా లక్ష్యాల సాధనకు పెద్ద అడంకిగా యేర్పడి అసలు ప్రణాళికనే సంక్షోభంలో పడవేసింది ఈ ప్రభుత్వ ఆహార విధానాల ప్రజా వ్యతిరేక స్వభావం మునుపెన్నడూ ఎరగనంత పెద్ద ఎత్తున బహిర్గతమైంది

వినిమయదారుల డిమాండ్‌కంటే వుత్పత్తి వెనుకపడుతున్నందువల్లనే జీవితావసర వస్తువు లన్నింటి ధరలు పెరుగుతున్నవనీ ఆహారం అపురూపమై పోతూవుందనీ పాలకపార్టీ ప్రతినిధులూ బడా పెట్టుబడిదారులూ పెట్టుబడిదారీ వర్గాల ప్రతినిధులూ సృష్టించిన సిద్ధాంతాల దివాళా కోరుతనం బహిర్గతమైంది.

ప్రభుత్వం స్వయంగా యిది అక్రమ నిలవదారులూ అధిక లాభాపేక్షాపరులూ సృష్టించిన కృత్రిమ కొరత తప్ప వేరుకాదని అంగీకరించక తప్పని స్థితి యేర్పడింది అయినాబడా వ్యాపారవర్గాలు తమ పాతపాటనే యింకా వల్లిస్తున్నవి.

ఆర్థికస్తోమతనూ అధికారాన్నీ పెద్ద పెట్టున చేజిక్కించుకున్న గుత్త పెట్టుబడిదారీ సంస్థలూ చట్టా వ్యాపారవర్గాలూ బడా భూస్వాములూ కుమ్మక్కై ఒక్కొక్క జీవితావసర వస్తువునే దాచివేయడం ద్వారా యీ సంక్షోభాన్ని సృష్టించారనేది యిప్పటికి పూర్తిగా స్పష్టమైంది అన్నిరకాల కంట్రోళ్ళనూ నిష్ప్రయోజనం చేయటం ద్వారా ప్రజలనువేధించి అమిత లాభాలు గడించారు

బ్లాక్ మార్కెట్‌కు పెట్టుబడిగా వినియోగపడుతున్న చీకటిసొత్తు యీ గుత్త పెట్టుబడిదారీ సంస్థలూ చట్టా వ్యాపారులూ బడా భూస్వాములూ సంపాదించిన అధిక లాభాల సొమ్ము తప్ప వేరుకాదు.

అధికోత్పత్తి సాధనకనే సాకుతో పాలక పార్టీ అనుసరించిన విధానాలు యీ పరాన్న భుక్కులైన వర్గాలను సంపన్నం చేసింది.

నిజానికి యిందువల్ల అధికోత్పత్తికే విఘాతం యేర్పడింది. పెట్టుబడి వనరులు క్రమేణా చీకటిమార్కెట్‌కు తరలిపోతున్నవి. గుత్తపెట్టుబడిదారీ వ్యవస్థకూ, యీ తరగతికి చెందిన యితర శక్తులకూ దఖలు పడుతుంది.

ధరల స్థాయిని తగ్గించేటందుకూ వాటి స్థాయిని స్థిరీకరించేటందుకూ బ్యాంకులను వ్యవసాయ వస్తువుల టోకు వ్యాపారాన్ని జాతీయం చేయాలి వ్యవసాయదారులకూ వినిమయదారులకూ గిట్టుబాటయ్యే విధంగా వాటికి సరసమైన ధరలకు నిర్ణయించాలి చట్టా వ్యాపారాన్ని వాయిదా బేరం మొత్తాన్నూ నిషేధించాలి.

ఆహార సంక్షోభాన్ని పరిష్కరించేటందుకు అన్ని పట్టణాల్లోనూ కేరళ గుజరాత్ వంటి తరుగు రాష్ట్రాల్లోనూ చట్టబద్ధమైన రేషనింగ్ ప్రవేశపెట్టాలి.

వ్యవసాయ రంగంలో అధికోత్పత్తిని సాధించేటందుకు భూవసతి కేంద్రీకరణను బ్రద్దలుకొట్టాలి భూవసతికి వాస్తవికమైనగరిష్టపరిమితులు అమలుజరపాలి తద్వారా మిగిలే అదనపు భూమినీ ప్రభుత్వ పడావా భూములనూ రైతాంగ ప్రతినిధుల కమిటీల తోడ్పాటుతో పేద రైతాంగానికి వ్యవసాయ కార్మికులకూ పంపిణీ చేయాలి

చిన్న మధ్యరకపు యిర్రిగేషన్ పథకాలనూ వరద నివారణ పథకాలను ఎరువుల పంపిణీని బాగా విస్తరించాలి

ఆహార కార్పొరేషన్‌ను యేర్పాటు చేయటానికి నిర్ణయించడం ద్వారా సరుకు తగినంత సరఫరా అయ్యే హామీ లేకుండా కంట్రోళ్ళను అమలుజరిపే విధానం [illegible] నష్టే అయింది అయితే ప్రభుత్వం యింతవరకు బ్యాంకుల, ఆహార ధాన్యాల టోకు వ్యాపార జాతీయకరణను ఆమోదించనందుకు యీ మహాసభ తనవిచారాన్ని ప్రకటిస్తున్నది.

కేరళ గుజరాత్ రాష్ట్రాలలో యిటీవల అత్యంత గడ్డు దశ యేర్పడింది. అక్రమ నిలవదారుల అధికలాభార్జన పరుల చర్యలను అరికట్టేటందుకుగానీ ప్రజలకు ఆహారాన్ని అందించే టందుకుగానీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు యే మాత్రం సరిపోవని యీ అనుభవం రుజువు పరచింది.

అక్రమ నిల్వదారులకూ అధిక లాభార్జనపరులకూ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రతిఘటన పెరుగుతూ వుంది పట్టణాలలో వినిమయదారుల సహకారోద్యమం పెంపొందుతూ వుంది ప్రజాస్వామిక పార్టీలు, కాంగ్రెసులోని వారు చాలామంది సైతం ప్రభుత్వ విధానాలపట్ల మరింత గట్టిగా తమ అసమ్మతిని వ్యక్తం చేస్తున్నారు ఈ పరిణామాలపట్ల మహాసభ తన సంతృప్తిని వెల్లడిస్తున్నది

కమ్యూనిస్టుపార్టీ నిర్వహించిన ప్రదర్శనలూ సత్యాగ్రహాలూ మరి యితర అనేక ప్రజాప్రదర్శనలూ ప్రభుత్వ దివాళాకోరు విధానాలను తీవ్రంగా ఎదిరించాయి

అయితే యీ ఉద్యమాన్నింకా ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్ళడం తప్పనిసరౌతున్న దశకు యీ సంక్షోభం యీనాడు చేరింది అక్రమ నిల్వదారులకూ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా క్రియాశీలమైన ప్రజా పోరాటాలను జరపడంతోపాటు వాడవాడలా వినిమయదారుల సహకారోద్యమాన్నికూడా నిర్వహించాలి ఈ ద్విముఖ కర్తవ్యాన్ని నిర్వర్తించాల్సిన దశయిది

ప్రభుత్వ విధానాలను మార్పించేటందుకు జరిపే ప్రజా పోరాటాన్ని భారత్ బంద్‌కు దారితీసే విధంగా దేశవ్యాపిత సత్యాగ్రహం రూపంలో నిర్వహించాల్సివుంది.

అధిక ధరలకు ప్రతిగా ప్రజల ఆహారం కోసం జరిగే యీ మహోద్యమంలో తమ యావచ్ఛక్తినీ వినియోగించవలసిందిగా యీ మహాసభ పార్టీశాఖలనూ పార్టీ సభ్యులనూ కోరుతున్నది

అన్నిపార్టీలవారినీ దేశభక్తులనూ కాంగ్రెసువాదులనూ సాధ్యమైన చోట కాంగ్రెస్ కమిటీలను కూడా సోదర భావంతో కలుపుకు రావడ ద్వారా యీ సమస్యపై ఐక్య ప్రజా ఉద్యమ నిర్మాణానికి కృషి చేయాలి

తమ తమ రాజకీయ అనుబంధాలతో నిమిత్తం లేకుండా యావత్తు ప్రజానీకమూ యీ పవిత్ర పోరాటంలో కలిసి రావలసిందిగా యీ మహాసభ విజ్ఞప్తి చేస్తున్నది

ఆదోని శానిటరీ ఇన్‌స్పెక్టరు అక్రమాలు

ఆదోని డిసెంబరు 28

కర్నూలుజిల్లా ఆదోని పటణ కమ్యూనిస్టు శాఖ కార్యదర్శివర్గ సభ్యులు మునిసిపల్ వర్కర్సు యూనియన్ ఉపాధ్యక్షులూ అయిన శ్రీ ఎస్ రామచంద్రారెడ్డి (అడ్వకేటు) గారు ఇలా ప్రకటిస్తున్నారు.

కర్నూలు జిల్లా ఆదోని మున్సిపాలిటీలో ప్రస్తుతము VI డివిజనులో మలేరియా శానిటరీ ఇన్‌స్పెక్టరుగావున్న శ్రీ పిచ్చయ్యగారు అకారణంగా యూనియన్ కార్యదర్శి శ్రీ ఎన్ మునిస్వామిపైన లేనిపోని ఆరోపణలుచేసి హెల్తుఆఫీసరుద్వారా సస్పెన్షన్ ఆర్డరు వేయించారు

ప్రధానంగా యూనియనుకు దెబ్బతీయడానికి తాను గతంలో చేసిన అన్యాయాలను ఎదుర్కొన్నందుకూ కక్షవహించి క్రొత్తగావచ్చిన హెల్తు ఆఫీసరుతో యీ రకమైన ఆర్డరు వేయించారు

ఇది చాలాఅన్యాయము అంతేగాక యూనియన్ ప్రధాన కార్యదర్శిపైన సరియైనవిచారణ జరిపి చకనే కేవలం శానిటరీ ఇన్‌స్పెక్టరు మాటలు నమ్మి హెల్తు ఆఫీసరు ఇలా మునిస్వామిని సస్పెండు చేయడ అన్యాయం ఇది చట్ట విరుద్ధం ఈ విషయంలో కమిషనరు వెంటనే జోక్యం కల్పించుకొని వెంటనే మునిస్వామిని పనిలోకి తీసుకోవాలని లేనిచో ఇది కార్మికుల్లో అశాంతికి ఉద్రేకానికి తోవతీయ గలదని హెచ్చరిస్తున్నాను."

32 మంది సంతకాలతోకూడిన కార్మిక [illegible] కారుల బృందం [illegible] చేసుకుంది

ఆదోని కొఠారిమిల్లు స్పిన్నింగు మాస్టరుకు కార్మికుల వీడ్కోలు

ఆదోని డిసెంబరు 28

కర్నూలుజిల్లాలోని ఆదోని కొఠారిమిల్లులో 1957 నుంచీ స్పిన్నింగ్ మాస్టరుగాయున్న శ్రీ ఎస్ రాముగార్ని కోయంబత్తూరులోని మిల్లుకు బదిలీచేశారు కోయంబత్తూరులోని 'ఏ' మిల్లునందు పనిచేయుచున్న శ్రీ ద్వారకా దాసుగారిని ఆదోనికి బదిలీ చేశారు

ఈ సందర్భంగా ఆదోని కొఠారి మిల్లునందు 'సి' షిఫ్ట్ లోని రోలింగు కార్మికులు శ్రీరాము గారిని సత్కరించి ఒక బంగారు వుంగిరం బహూకరించి వీడ్కోలు చేశారు

సందర్భంగా శ్రీ ఆర్ వి మల్లేశప్ప గారు అభినందనలు తెల్పుతూ మాట్లాడారు

సామర్లకోట విజ్ఞాన మండలి త్రైమాసిక కార్యక్రమం

సామర్లకోట డిసెంబరు 29

తూర్పు గోదావరి జిల్లా సామర్లకోటలో గత మూడు మాసములుగా సాహిత్య గోష్ఠులను నిర్వహించిన విజ్ఞాన మండలి జనవరి ఫిబ్రవరి మార్చి మాసములకు కార్యక్రమాన్ని ప్రచురించింది

జనవరి 3 వ తేదీన ప్రారంభమయ్యే తొలి గోష్ఠిలో పిఠాపురం ప్రభుత్వ కళాశాల ఆంధ్రోపన్యాసకులు శ్రీ చిలుకూరి పాపయ్యశాస్త్రి గారు 'కుమారారామము' అను విషయంపై ప్రసంగిస్తారు. ఈ మూడు మాసములలోను వచ్చే 13 ఆదివారములకు ఆయా రోజుల కార్యక్రమాలలో ఆయా విషయాలపై ప్రముఖులయిన వక్తలు ప్రసంగిస్తారు

తాపేశ్వరంలో నాలుగు ప్రాథమిక పాఠశాలలకు ప్రారంభోత్సవం

తాపేశ్వరం డిసెంబరు 28

తూర్పుగోదావరిజిల్లా మండపేట పురపాలక సంఘం స్పెషల్ ఆఫీసరు శ్రీ ఎర్రా సుబ్రహ్మణ్యంగారి అధ్వర్యమున ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యావిధానము ననుసరించి డిసెంబరు 25 న నాలుగు వార్డులలో నాలుగు నూతన ప్రా. థ. మి. క. పాఠశాలలకు ప్రారంభోత్సవం జరిగింది

కృష్ణాజిల్లా సాంఘిక సంక్షేమ కార్యకర్తల సభ

గుడివాడ డిసెంబరు 28

గుడివాడ శ్రీ మేకా రంగయ్యప్పారావు బహదూర్ కాలేజీ యిండస్ట్రియల్ ట్రెయినింగ్ స్కూలులో కృష్ణా జిల్లా సాంఘిక సంక్షేమ కార్యకర్తల సమావేశము జరిగింది జిల్లా అన్ని ప్రాంతములనుండి 98 మంది కార్యకర్తలు హాజరైనారు. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ సంస్థల కార్యదర్శి శ్రీ నరేంద్ర వెంకట సుబ్బయ్యగారు అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ సాంఘికసంస్థల కార్యదర్శి శ్రీ నక్కా చినవెంకయ్యగారు ఆంధ్రప్రభుత్వ హరిజనాభ్యుదయ కార్యకలాపాలపట్లవూహించరాని మార్పులు తెచ్చుచున్నదనీ ఇటీవల జారీచేసిన నెం 3074 జి వో సాంఘిక సంక్షేమ కార్యకర్తలను నిరుత్సాహ పరుస్తున్నదని విమర్శించారు.

శ్రీ వి సంజీవరావు శ్రీకొత్తూరి ప్రసాద్‌రావు శ్రీ రావుపూడి ఆంద్రెయ్య శ్రీఆసిలేటి దాలిస్వామి శ్రీ అర్జప్పగార్లు వుపన్యసించారు

ఇటీవల జారీచేసిన నెం 3074 జి ఓ ను తక్షణం రద్దుచేయవలయునని బోర్డింగ్‌గ్రాంటు కనీసము రు 30 కు పెంచవలసినదని ఇటీవల జారీచేసిన అదనపు బోర్డింగ్‌గ్రాంటు రు 2 కు రెసిడెన్షియల్ స్కాలర్‌షిప్‌కు కూడా వర్తింప చేయవలసినదని తీర్మానించారు

కాలేజి యిండస్ట్రియల్ స్కూల్సుకు అనుబంధముగా నడుపబడుచున్న హాస్టల్సుకు ఇచ్చుచున్న రెసిడెన్షియల్ స్కాలర్‌షిప్‌కొరకు కొంత ఎక్కువ ప్రత్యేకించ వలసినదిగా ప్రభుత్వం వారిని కోరుచూ తీర్మానించారు.

కొత్త అంజనాపురంలో మహిళామండలి

కొత్త అంజనాపురం డిసెంబరు 28

ఇల్లెందు పంచాయతీ సమితిలోని సుజాత నగర్ పంచాయతీలోగల కొత్త అంజనాపురం గ్రామంలో స్థానిక మహిళలు డిసెంబరు 21న సమావేశమై శ్రీమతి వేములపల్లి వెంకట రత్నమ్మగారిని మహిళాసంఘ అధ్యక్షురాలుగాను శ్రీమతి అన్నే కమలమ్మగారిని కార్యదర్శినిగాను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు వీరు యిల్లెందు పంచాయతీ సమితివారి గ్రామ లక్ష్మి శిబిరానికి నాయకత్వం వహించి నడిపారు

అంతర్జాతీయ కార్మికోద్యమం :

అమెరికా గుత్తపెట్టుబడులనూ, దేశీయప్రతీప వర్గాలనూప్రతిఘటిస్తున్న వెనెజులాకార్మికవర్గం

ఐక్య ఉద్యమ నిర్మాణ కృషిలో అనుభవాలు

గత కొద్దివారాల్లో రావుల్ లియోని ప్రభుత్వం దేశంలో తీవ్రవాదులను అణచివేసేటందుకంటూ ప్రజాస్వామిక శక్తులన్నింటిపైన తీవ్రమైనదాడిని ప్రారంభించింది ఈ దాడికి ప్రధానంగా గురౌతున్నది వెనెజువెలా ఐక్య కార్మిక కేంద్రం అని వ్యవహరించబడుతున్న కేంద్ర కార్మిక సంస్థ మితవాద అభివృద్ధి నిరోధకవర్గాలకు అడ్డుగోడగా విశాల ప్రజా ప్రయోజనాలకు అండగా నిలుస్తున్న సంస్థ అది

ఈ సంస్థ పుట్టుపూర్వోత్తరాలనూ వెనెజువెలా కార్మికోద్యమాన్ని ఐక్యపరచేటందుకు అదిచేస్తున్న కృషినీ, ఆ సంస్థ కార్యదర్శి రుడాల్ఫో క్వింటెరో యీ వ్యాసంలో వివరించారు

వెనెజువెలా కార్మికోద్యమం యావత్తు రెండు కేంద్ర సంస్థల మధ్య విభక్తమైవుంది వెనెజువెలా వర్కర్స్ కాన్ఫెడరేషన్ ఒకటి యునైటెడ్ వర్కర్స్ సెంటర్ రెండవది. మా దేశ కార్మిక వర్గం నిర్మాణరీత్యా యిలా చీలి వుండటానికి భౌతిక కారణాలేమైనా కార్మిక వర్గ ప్రయోజనాలకూ యావత్తు జాతీయ ప్రయోజనాలకూ యీ చీలిక చాలా నష్టదాయకంగా పరిణమించిందనేది నిజం

1959 లో మా దేశ కార్మికోద్యమపు మూడవ కాంగ్రెస్ జరిగింది.

దేశంలో కార్మిక సంఘాలన్నీ యీ మహాసభలో పాల్గొన్నవి. ఈ మహాసభ మూడు ప్రధానమైన కార్యాలను సాధించింది.

ఐక్యకార్మికోద్యమాన్ని వర్గ సంఘటనగా నిర్వచిస్తూ అందుకు ఆదేశ సూత్రాలను రూపొందించింది వెనెజువెలా వర్కర్స్ ఫెడరేషన్ అనే ఐక్య సంస్థను యేర్పాటుచేసి ఐక్య కార్యాచరణ వేదికకు రూపకల్పన గావించింది

సంస్థ యేర్పడిందే తప్ప సమైక్య నాయకత్వం యేర్పడలేదు వివిధ రాజకీయ మతైక గ్రూపుల నాయకులంతా నాయకత్వంలోకి వచ్చారు

మితవాద ప్రభుత్వం : అమెరికా జోక్యం

సరిగా యీ ఐక్య కార్మిక సంస్థ యేర్పడే నాటికే దేశంలో బెటన్‌కోర్టు నాయకత్వాన వున్న డెమాక్రటిక్ యాక్షన్‌పార్టీ క్రిశ్చియన్ సోషల్‌పార్టీ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది దేశంలో అమెరికన్ గుత్తపెట్టుబడిదారీసంస్థల ముఖ్యంగా నూనె పరిశ్రమాధిపతుల జోక్యం హెచ్చింది దక్షిణ అమెరికా కార్మికోద్యమాన్ని చీల్చడలో అందె వేసిన చేతులు పెర్ఫియాలో రోములీవంటి అభివృద్ధి నిరోధక నాయకులు వారికి తోడైనారు బెటన్ కోర్టు ప్రభుత్వాన్ని ఒప్పించి వర్కర్స్ కాన్ఫెడరేషన్‌ను రద్దు చేయించారు అమెరికన్ గుత్తాధిపతుల అంటకాగిన బెటన్ కోర్టు ప్రభుత్వం సమ్మెలను నిషేధించింది. వేతనాల పెంపుదలను [illegible] లపై దాడిచేసింది నిరుద్యోగుల ప్రదర్శనల పైన కాల్పులు జరిపించింది అతివాద కార్మిక నాయకులపై నిర్బంధాలను ముమ్మరం గావించింది

మిశ్రమ ప్రభుత్వంలో భాగస్వాములైన పార్టీల నాయకులు (వీరు కార్మిక కాన్ఫెడరేషన్ నాయకత్వంలోనూ వున్నారు) కార్మికోద్యమానికి ద్రోహం చేశారు 1959 కాంగ్రెస్ తీర్మానాలనూ విధానాలనూ వమ్ముచేశారు ఫలితంగా కార్మికోద్యమంలో పెద్ద ఘర్షణయేర్పడింది. ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలన్నీ కొన్నిమాసాలపాటు పూర్తిగాస్తంభించిపోయాయి ఇంచుమించుగా రెండు ట్రేడ్‌యూనియన్ కేంద్రాలు యేర్పడి పనిచేయ నారంభించాయి

ఉద్యమంలో చీలిక

1962 నాటికి యీ పరిస్థితి పరాకాష్ఠనందుకొన్నది బెటన్‌కోర్టు ప్రభుత్వం అనుసరించే కార్మిక వ్యతిరేక విధానాలను సమర్థించే వారి నాయకత్వాన (మిశ్రమ ప్రభుత్వంలో వున్న రెండు పార్టీల నాయకులు) ఒక కేంద్ర సంస్థ యేర్పడింది. దానికి కార్మికవర్గం "ప్రభుత్వ కార్మిక సమాఖ్య" అని పేరు పెట్టింది 1959 లో ఐక్య కార్మిక సంస్థకు నాయకత్వం వహించిన మిగతా వర్గాలు రెండో సంస్థకు నాయకత్వం వహించాయి దీనినే ఐక్యకార్మిక కేంద్రం అని వ్యవహరిస్తున్నారు.

ప్రభుత్వం యీ రెండోసంస్థపై నిర్బంధ విధానం అమలుజరప నారంభించింది ప్రభుత్వ అనుకూల సంస్థకు అనుబంధ కార్మిక సంఘాలకు మాత్రమే గుర్తింపు యిచ్చింది

నాల్గవ కాంగ్రెస్

ఐదా ఐక్యకార్మిక కేంద్ర కార్మిక ప్రతి అందరో నిర్బంధ విధానాన్ని తట్టుకొని అజేయంగా నిలిచింది 1963 లో కారకాస్ నగరంలో నాల్గవ మహాసభ జరుపుకున్నది 'ప్రభుత్వ కార్మికకేంద్రం నాయకులూ పోలీసులూ కల్పించిన అనేక అడ్డంకులను అధిగమించి దేశం నలుమూలల నుండి వెయ్యిమంది ప్రతినిధులు యీ మహాసభకు హాజరైనారు

ఈ మహాసభ కొత్త కార్యాచరణ వేదికను రూపొందించింది

రుడాల్ఫో క్వింటెరో

కార్యదర్శి

వెనెజులా ఐక్య కార్మిక కేంద్రం

ఇంచుమించుగా యిదే రోజుల్లో ప్రభుత్వ కార్మిక సంఘాల సమాఖ్య మహాసభ కూడా జరిగింది ఈ రెంటికీ మధ్య యెంతటి వ్యత్యాసం వుందో స్థూలంగా యీ క్రింది అంశాలనుచూస్తే బోధపడుతుంది.

ప్రభుత్వ సమాఖ్య మహాసభకు 345 మంది ప్రతినిధులు వచ్చారు. వారికి ప్రభుత్వమూ పెద్ద పెద్ద విదేశీ కంపెనీల నిర్వాహకులూ అన్ని ఖర్చులూ యిచ్చారు.

ప్రతినిధులలో అత్యధికభాగం ప్రభుత్వ ఉద్యోగులు కొద్దిమంది నూనె పరిశ్రమ కార్మికులూ రైతు ప్రతినిధులూ వున్నారు

ఈ మహాసభ ప్రభుత్వ విధానాలన్నింటినీ కార్మిక వ్యతిరేక విధానాలతోసహా బలపర్చింది క్యూబా విప్లవాన్ని నిరసించింది. గతకాంగ్రెస్‌లో ఎన్నికైన అధికారులందరినీ బర్తరఫ్ చేసింది

అమెరికా ప్రాంతీయ కార్మికసంఘంలో అనుబంధం పొందాలని తీర్మానించింది. బెటన్ కోర్టు పార్టీకి చెందినవారే హెచ్చుమంది యీ సంస్థ నాయకత్వ స్థానాలకు ఎన్నికయినారు

ఐక్య కార్మిక కేంద్ర మహాసభకు వెయ్యి మంది ప్రతినిధులు వచ్చారు

వారి ఖర్చులన్నింటినీ కార్మిక సంఘాలే భరించాయి నూనె ఉక్కు యితర పరిశ్రమలతోబాటు రైతుసంఘాల ప్రతినిధులు గూడా యీ సభకు వచ్చారు

ఈ మహాసభ మూడో కాంగ్రెస్ ఆమోదించిన మౌలికవిధానాన్ని పునరుద్ఘాటించింది క్యూబావిప్లవంపట్ల సంఘీభావాన్ని వెల్లడించింది కార్మికోద్యమాన్ని ఐక్యపరచేటందుకు కృషి చేయాలని నిర్ణయించింది

ఈ మహాసభలోనే బేటన్‌కోర్టు ముఠాతో కార్మికోద్యమం తెగతెంపులు చేసుకొని ఐక్య కార్మికోద్యమ కేంద్రం ఒకసంస్థగా ఆవిర్భావం చెందింది

* * *

కార్మికోద్యమం యీ విధంగా చీలినందువల్ల మొదటిదశలో కార్మికవర్గం కొంత గందరగోళంలో పడింది. అయితే ప్రభుత్వ కార్మిక కేంద్రం పట్ల వారి భ్రమలు క్రమేణా తొలగాయి ఆ సంస్థ నాయకులు నిరుద్యోగం పెరుగుదల విషయంలో (అప్పటికి దేశంలో 5 లక్షల మంది నిరుద్యోగులున్నారు) గానీ ధరల పెరుగుదల బొలివార్ మారకం రేటు తగ్గింపు (1963 లో ఒక డాలరు 3 35 బొలివార్లతో సమానం దానిని ప్రభుత్వం 4 52 బొలివార్లు చేసింది. అమెరికా ప్రభుత్వ ఒత్తిడి ఫలితంగానే యిది జరిగింది) వేతనాల కుదింపు మొదలయిన సమస్యలను బొత్తిగా పట్టించుకోలేదు.

కార్మిక ఐక్య కేంద్రం ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించి యావత్తు దేశ ప్రజల ప్రయోజనాలకు అండగా నిలిచి పోరాడింది కాగా యీ సంస్థ ప్రతిష్ఠ సాధారణప్రజల్లోనూ కార్మికవర్గంలోను యినుమడించింది

అయితే దీనినిబట్టి ప్రభుత్వ అనుకూల కార్మిక సంస్థ పలుకుబడి పూర్తిగా నశించిందని గానీ కార్మికవర్గంలో అత్యధికభాగం ఐక్య సంస్థ క్రిందకు వచ్చిందనిగానీ అర్థం చేసుకోరాదు ప్రభుత్వ ఉద్యోగులు విదేశీ పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల్లోనూ చాలా భాగం యీనాడు ప్రభుత్వ అనుకూల సంస్థ క్రిందే వున్నారు ఆ సంస్థతో విసిగిపోయినవారు కూడా యిటు ఐక్య కేంద్రంలో చేరకుండా తటస్థంగా యేయూనియన్‌లోనూ చేరకుండా మిగిలిపోతున్నారు. కార్మికవర్గంలో నూటికి 55 వంతులు యీ విధంగా మిగిలిపోయారు మిగతా 45 శాతంలో 4½ లక్షల మంది ప్రభుత్వ అనుకూల సంస్థలోనూ మరో 2 40 000 మంది ఐక్యసంస్థలోనూ వున్నారు. అయితే కార్మిక సంఘాలకు వెలుపల మిగిలిపోయిన కార్మికవర్గంలో హెచ్చుభాగం వివిధవర్గ కోర్కెలపైన ప్రజాస్వామిక హక్కులకు సంబంధించిన సమస్యలపైనా ఐక్యసంస్థ కార్యక్రమాలలో కలిసివస్తూనే వున్నారు మా సంస్థ కేంద్రంగా ఒక విధమైన కార్మికవర్గ ఐక్యసంఘటన రూపొందుతూవుంది ఐక్యసంస్థ నాయకత్వంలో జాతీయ విముక్తి సంఘటనలోనిఅతివాదపార్టీల (కమ్యూనిస్టుల అతివాద విప్లవకారుల ఉద్యమం సభ్యులు) సభ్యులున్నారు

ఇటీవల మా దేశీయ కార్మికోద్యమంలో కొన్ని ప్రధానమైన పరిణామాలను సూచించే కొన్ని ముఖ్య ఘటనలు జరిగాయి ఐక్య కేంద్రం యిచ్చిన పిలుపు నందుకుని తమ నాయకులు కల్పిస్తున్న అడ్డంకుల్ని బెదరింపులను ఖాతరు చేయకుండా ప్రభుత్వ అనుకూల సంస్థలకు చెందిన కార్మికులు వేలాదిగా యిటీవల సమ్మెల్లో పాల్గొన్నారు

ఇలాంటి సమ్మెలు నూనె ఇనుము, పరిశ్రమల్లో విస్తారంగా జరిగాయి 1964 లో 60 వేల మందికిపైగా కార్మికులు వివిధపారిశ్రామిక వివాదాల్లో పాల్గొన్నారు ఐక్య కేంద్రం నాయకత్వాన 15 వేల మంది సమ్మె పోరాటాలు జరిపారు

జీవిత పరిస్థితులు

దక్షిణ అమెరికా అంతటిలోకి వెనెజువెలా కార్మికులే హెచ్చు ఆర్జనపరులనే ఒక ప్రచారం వుంది డబ్బు రూపేణా యిది కొంత వరకు నిజమే కావచ్చు అయితే అధిక ధరల ఫలితంగా యిది పూర్తి నిష్ప్రయోజన మౌతూవుంది. సాధారణ కార్మికుడు తమ వేతనాల్లో 20 శాతానికి పైగా యింటి అద్దె క్రిందా 40 శాతానికి పైగా ఆహార వస్తువులకూ ఖర్చు చేస్తున్నారు

దీనికినిరుద్యోగం తోడవుతున్నది పదేండ్ల క్రితం నూనె పరిశ్రమలో 60 వేల మంది కార్మికులుండేవారు ఇప్పుడు వారి సంఖ్య 33 వేలకు పడిపోయింది దక్షిణ అమెరికాలోని మిగతా దేశాలకంటే వెనెజువెలాలోని కార్మికవర్గంలో ఒక్కనూనె పరిశ్రమలో పనిచేసే వారికే కాస్త యెక్కువ వేతనాలున్నాయి అయితే వారి సంఖ్య మొత్తం ఫ్యాక్టరీ కార్మికుల్లో అతిస్వల్పం. ఆ దృష్ట్యాచూసినప్పుడు మాదేశంలో కార్మికుల వేతనం మిగతా దక్షిణ అమెరికా దేశాలకంటే చాలా తక్కువ.

రెండు ప్రధాన సమస్యలు

నిరుద్యోగం వేతనాల [illegible] - యీ రెండు సమస్యలపైనా ప్రస్తుతం మేము ఆందోళన చేస్తున్నాం ఈసమస్యలపై త్వరలో తీవ్రమైన పోరాటాలు తప్పవని [illegible]

సెప్టెంబర్ మాసంలో ఐక్య కేంద్రం అధ్వర్యాన ఒక పెద్ద మహాసభ జరిగింది. దేశంలోని మూడులక్షమంది కార్మికుల ప్రతినిధులీ మహాసభలో పాల్గొన్నారు. బొలీవార్ విలువ తగ్గించబడిన 30 శాతం మేరకు వేతనాల హెచ్చింపు జరగాలని యీమహాసభ డిమాండ్ చేసింది

కార్మికవర్గ ఐక్య కార్యాచరణకు దేశంలో క్రమేణా అనుకూల పరిస్థితులు యేర్పడుతున్నవి కార్మికవర్గ చైతన్యస్థాయి పెరుగుతున్నది కార్మికవర్గం [illegible] యితర ప్రజా వర్గాల సహకారాన్ని సంపాదిస్తూ పురోగమిస్తూ వుంది

1964 నవంబర్ టోకు ధరల సూచి

	వస్తువుల గ్రూపులు	నెలవారి సగటు సూచి 1964 నవంబరు	1964 అక్టోబరు	1963 నవంబరు
1	ఆహార వస్తువులు	166 3	168 6	136 6
2	మద్యం పొగాకు	135 1	132 8	118 5
3	వంటచెరుకు విద్యుచ్ఛక్తి యంత్రాలకువాడే నూనెలు	144 8	144 7	139 5
4	పారిశ్రామిక ముడి సరుకులు	164 6	164 5	137 0
5	తయారీ సరుకులు	138 9	138 0	130 8
	ఎ మధ్యరకపు సరుకులు	155 4	152 8	138 2
	బి తయారీ సరుకులు	136 2	135 6	129 6
	సగటు సూచిక	158	157 6	134 7

చెకోస్లోవాకియాలో ఆరోగ్యపోషణ

ప్రపంచ ఆరోగ్యసంస్థ పథకాలతో చెకొస్లొవాకియా సహకారం

ప్రపంచ ఆరోగ్య సంస్థ కార్యక్రమంలో భాగంగా వివిధ వైజ్ఞానిక సమస్యల పరిష్కారంలో చెకొస్లొవాకియా పాల్గొంటూంది. 1961 లో చెకొస్లొవాకియా ప్రపంచ ఆరోగ్య సంస్థవారి పదకొండు ప్రాజక్టులలో పాల్గొన్నది 1963 లో చెకొస్లొవాకియా రక్తనాళాలు బిగుసుకుపోయే వ్యాధిని గురించి పరిశోధన రైల్వే డిస్పాచర్ల నరాల అలసటను గురించి పరిశోధన క్షయవ్యాధి చికిత్స మొదలైన పదిహేను సమస్యలపై పరిశోధనలో పాల్గొన్నది

ప్రాణాపాయకరమైన వ్యాధుల వివరాలు

మృత్యుకారకమైన వ్యాధులలో మొట్టమొదట చెప్పుకోవలసినవి గుండెజబ్బులు: 1963 లో ఈ వ్యాధులవల్ల ప్రతి లక్షమంది ప్రజలలో 229 9 మంది చనిపోయారు (1962 లో ఈ సంఖ్య 296). తరువాత చెప్పుకోవలసినది విషగ్రంధులు వీటివల్ల ప్రతి లక్షమంది ప్రజలకూ 197 1 మంది (1962 లో 191 3) నాడీవ్యాధులవల్ల జ్ఞానేంద్రియాల వ్యాధులవల్ల 116 6 మంది (1962 లో 91 7) మరణించారు అంటు వ్యాధుల మూలంగా మరణించినవారు చాలా తక్కువ 1963 లో యీ వ్యాధులవల్ల ప్రతి లక్షమంది ప్రజలలో 23 1 మంది (1962 లో 31 1మంది) చనిపోయారు వీరిలో 16 9మంది (1962 లో 25 1) క్షయవ్యాధివల్ల మరణించినవారు ప్రమాదాలు ముఖ్యంగా పిల్లలలో యింకా తీవ్రసమస్యగానే వున్నాయి వీటివల్ల ప్రతి లక్షమంది ప్రజలలో 73 7 మంది మరణిస్తున్నారు

వైద్య విద్యాలయాలలో హెచ్చుమంది విద్యార్థినులు

1962 సంవత్సరాంతానికి చెకొస్లొవాకియాలో గల 25 823 మంది డాక్టర్లలో 8 123 మంది మహిళ లున్నారు. వైద్య విద్యార్థులలో స్త్రీల సంఖ్య ఎక్కువవుతూంది 1962 63 సంవత్సరంలో మొత్తం వైద్య విద్యార్థులలో నూటికి 61 మంది మహిళ లున్నారు ప్రస్తుత అంచనాలనుబట్టి ముందు దేశంలోని మొత్తం డాక్టర్లలో మూడింట రెండు వంతులమంది మహిళలే వుంటారు.

పొగ త్రాగడం హానికరం

పొగ త్రాగడమనేది ప్రజల ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం కలిగిస్తుందనే విషయాన్ని చెకొస్లొవాక్ డాక్టర్లుకూడా పరిశీలిస్తున్నారు ప్రాగ్‌లోని వైద్య విద్యాలయానికి చెందిన వైద్యరసాయనిక సంస్థలో పని చేస్తున్న వి. గలుస్కినోవా యీ విషయమై చేసిన పరిశోధనలు గమనార్హమైనవి. పొగతో నిండిన గదిలో వుండే కేన్సరొజెన్ ప్రాగ్‌నగర వాతావరణంలో గల కేన్సరొజెన్ కంటె అనేకరెట్లు ఎక్కువ వున్నదని ఆమె నిరూపించింది.

అమెరికన్ శాస్త్రవేత్తల నివేదిక ప్రచురించబడిన తరవాత సిగరెట్లు తయారుచేసే పారిశ్రామికవేత్తలు ఊపిరితిత్తులలో కేన్సరుకు కారణం సిగరెట్లు కాల్చడం కాదనీ ప్రధానంగా నగరాలలోని కలుషితమైనగాలి కారణమనీ నిరూపించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు వి. గలుస్కినోవా పరిశోధనమూలంగా వారి వాదనలను సందేహించవలసి వస్తూంది

ప. యూరప్‌లో అమెరికా పెట్టుబళ్ల ముమ్మరం

పశ్చిమయూరపు దేశాలన్నింటినీ అమెరికా పెట్టుబడి ముంచెత్తుతూ వుంది అమెరికన్ వ్యాపార వర్గాల తాజా అంచనాల మేరకు ఈనాడు ఆ దేశాల్లో అమెరికన్ పెట్టుబడి ఒక వేయి కోట్ల డాలర్ల మేరకున్నది

అంటే యీమొత్తం 1962 సంవత్సరాంతానికి ఇటలీదేశంలోని యావత్తు పరిశ్రమల్లో వున్న మొత్తం పెట్టుబడితో సరిసమానం.

ఈ పెట్టుబడిఅంతా పశ్చిమ యూరపులోని వివిధ అమెరికన్ ప్రయివేటు కంపెనీలు సంపాదించిన లాభాల రూపంలోదే.

పెట్టుబడుల స్వభావం

ఈ పెట్టుబడులన్నీ పెద్దపెద్ద అమెరికన్ కంపెనీలవే. ఇవి ప్రధానంగా టెక్నాలజీ రంగాన్ని ఆక్రమిస్తున్నవి. ఈ పరిశ్రమలు గడించే లాభాలు తిరిగి పెట్టుబడులుగా మారుతున్నవి

ఈ పెట్టుబడిలో 70 శాతం ఆరు ఉమ్మడి మార్కెట్ దేశాలలో కేంద్రీకృతమైవుంది ఈ దేశాల ప్రధాన కీలక పరిశ్రమలు అన్నింటిలోను వాటిదే పైచేయి ఒకెన్ వార్తాసంస్థ అంచనాలను బట్టి పశ్చిమ యూరపులోని అమెరికన్ పెట్టుబళ్ళలో 40 శాతం బ్రిటన్‌లో వుంది.

(ట్రేడ్‌యూనియన్ ప్రెస్)

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ

తిరుపతి డిసెంబరు 29

1964 డిసెంబరులో జరిగిన బి. వి. యస్ సి ఫైనల్ పరీక్షాఫలితాలు

ఫైనల్ బి వి యస్ సి

మొదటి శ్రేణి :- లేదు

రెండవ శ్రేణి :- 1 నుండి 4

కొండుక్షన్ అబ్‌స్టెట్రిక్స్ వెటర్నరీ జూరిస్ ప్రుడెన్స్‌తోసహా సర్జరీలో ఉత్తీర్ణులు: 5 6 7 12 13 16 17 18 20 21 25 27 28 29 34 నుండి 38 40 41 43 44

ప్రివెంటివ్ మెడిసిన్‌లో ఉత్తీర్ణులు: 8 10 11 13 14 20 21 25 నుండి 28 33 34 38 39 40 42 43 44

మీట్ ఇన్‌స్పెక్షన్‌లో ఉత్తీర్ణులు: 6 9 11 14 15 21 నుండి 25 32 37 38 40 41

పశుపోషణ (జెనెటిక్స్ బ్రీడిగ్‌లో) ఉత్తీర్ణులు: 5 7 11 13 14 15 17 19 20 24 30 41

తమిళ భాషను నేర్పే సోవియట్ ఉపాధ్యాయుడు

రజతపతక బహూకరణ

లెనిన్‌గ్రాడ్ డిసెంబరు 28

నేను చేసిన కొద్దిపాటి సేవను నా భారతీయ మిత్రులు యింతో ఘనంగా అంచనా వేయడం నాకు మహదానందాన్ని కలిగించింది అన్నారు సెమ్యొన్ రుదిన్ తమిళ రచయితల సంఘం ఈ రజత పతకాన్ని బహూకరించి నందుకు తనకు అభినందనలు తెలిపిన మిత్రులతో ఆయన లెనిన్‌గ్రాడ్ విశ్వవిద్యాలయం ప్రాచ్యవిభాగంలోతమిళభాషనుబోధిస్తున్నారు. తమిళ రష్యన్ నిఘంటువును తయారుచేసిన వారిలో వీరొక్కరు. ప్రాచీన భారతదేశం, గురించీ తమిళభాష సాహిత్యాల గురించీ ఈయన కొన్ని గ్రంథాలనుకూడా వ్రాశారు.

తానూ మరికొందరు సోవియట్ మిత్రులు ఆధునిక తమిళ రచయితలు. కవుల రచనలను తమిళభాషనుండి అనువదిస్తున్నట్లు [illegible] తెలియజేశా

రేడియో

శుక్రవారం, జనవరి 1
శక 1886 ★ పుష్య 11

విజయవాడ

357 1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 శుభోదయం ప్రసార విశేషాలు తిరుప్పావై సప్తపది 6-40 అం వా: 6-45 భక్తిరంజని - ఎ. రిలే: 6-55 సూక్తిముక్తావళి 7-00 తె వా: 7-15 ఈనెలపాట: 7-20 గాంధీమార్గము: 7 40 ది పాండురంగరాజు 8-00 అం వా: 8-15 హై రిలే 8 30 హై వలె 9-00 సమాప్తి

మధ్యాహ్నం: 12 30 కార్మికులకు 1-00 వనితావాణి: 1 40 హిం. వా: 1-50 తె. వా: 2 00 సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు 6 05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం 6-20 గ్రామస్థులకు 7 00 తె వా 7-15 గ్రామస్థులకు: 7 30 మ రిలే 8 55 ప్రస్తుతాంశం: 9 00 అం వా: 9-15 ఆంగ్లమున: 9-25 విరామ సంగీతం 9-30 మ రిలే 10 30 అం వా: 10 35 సంగీతోత్సవ: 11-00 సమాప్తి - జన గణ మన

హైదరాబాద్ - ఎ

405 4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం కార్యక్రమ వివరణ: 6-40 అం వా: 6 45 భక్తిరంజని శ్రీ వేంకట పార్వతీశ్వర కవుల 'ఏకాంతసేవ' 6-55 సూక్తిముక్తావళి: 7-00 తె వా: 7-15 సంకీర్తనం 7 20 గాంధీ మార్గము: 7-45 సారంగి 8 00 అం వా 8 15 లలిత సంగీతం 8 30 సంధ్యావందనం శ్రీనివాస రావు 9 00 సమాప్తి

మధ్యాహ్నం: 12 30 కార్మికులకు: 1 00 వనితావాణి: 1 40 హిం వా: 1 50 తె వా: 2 00 చిత్రసీమ 2 10 ఉ వా: 2 20 శహనాయ్ 2 30 సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6 05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశము: 6-20 హై. బి. వలె: 7-00 తె వా 7-15 హై బి వలె 7-30 సమయ కే షూంగ్ - ప్రసంగం (హిందీ): 7 40 హై. బి. వలె 8-55 ప్రస్తుతాంశం: 9-00 ఉ వా: 9-30 హై బి వలె 10 30 అం వా: 10 35 హై బి వలె: 11-00 సమాప్తి - జన గణ మన

హైదరాబాద్ - బి

కడప

265 1 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322 6 మీ (930 కిలోసై)
సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

---

39 42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై ఎ. వలె: 7 45 సమాప్తి

(మిగతా 7 వ కాలం)
60 12 మీ (4990 కిలోసై)

8-00 హై ఎ. వలె: 9-00 ప్రసార సమాప్తి

42 02 మీ (7140 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

మధ్యాహ్నం: 12 30 హై బి వలె: 2 10 ది తె వట్టస్మ్యాక్: 2 30 సమాప్తి

సాయంత్రం: 6-00 హై ఎ. వలె: 6-20 గ్రామస్థులకు: 7 00 తె వా: 7-15 గ్రామస్థులకు, 7 30 మ రిలే: 8 30 హై ఎ వలె: 9 15 జరుగుతున్న సంఘటనలు - టి వి సీతారామారావు 9-30 మ రిలే: 10 30 హై ఎ. వలె: 10 35 మ. రిలే: 11-00 సమాప్తి - జన గణ మన

మద్రాస్ - బి

311 8 మీ (1420 కిలోసై)
60 98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం. వా: 6-45 మంగళ గానం: 7-00 తె వా: 7-15 సంగీతమంజరి: 7-30 నాదస్వరం: 8-00 అం. వా: 8-15 సమాప్తి

211 8 మీ (1420 కిలోసై)
41 90 మీ (7160 కిలోసై)

12-30 సమాప్తి.

మధ్యాహ్నం: 12 00 కార్మికుల కార్యక్రమం: 12-30 సమాప్తి

1 00 మాదర్‌గిప్ట్ (ప్లేటు): 1 30 అం వా: 1-40 గీత మంజరి: 1-50 తె. వా: 2-00 సమాప్తి.

సాయంత్రం: 6-30 పాశ్చాత్య సంగీతం 6-00 అం. వా 6-05 ప్రాంతీయ సెయిదిగళ్ 6-20 వాతావరణ సూచన స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు అంగ్లం 6-30 కార్యక్రమ వివరణ - తమిళం: 6 35 సంగీతోత్సవం (మద్రాస్ నగరంలో జరిగిన సంగీత కచేరీల నుండి కొన్ని ఘట్టాలు) 7-00 తె. వా: 7-15 సంగీతోత్సవం (మద్రాస్ నగరంలో జరిగిన సంగీత కచేరీల నుండి కొన్ని ఘట్టాలు) 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా 9-15 ఆంగ్లమున: 9 30 స్వామి చిన్మయానంద ఆంగ్లప్రసంగం: 9 40 విరామసంగీతం: 9-45 పాశ్చాత్యసంగీతం: 10 30 అం. వా: 10-35 సమాప్తి - జన గణ మన

ఖమ్మంజిల్లా సుజాతనగర్ పంచాయతీలోని క్రొత్త అంజనాపురం గ్రామంలో డిసెంబరు 31 న స్కూలు భవనమునకు ఇల్లెందు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ మద్దల సత్యనారాయణగారు శంకుస్థాపన చేశారు. కొత్త అంజనాపురం గ్రామంలో కూడ మరొక ప్రాథమిక పాఠశాల భవనమునకు వారు శంకుస్థాపన చేశారు

నెల్లూరుజిల్లా బంజరు సాగుదార్ల మహాసభ

నెల్లూరు డిసెంబరు 29

రెవిన్యూమంత్రి వద్దకు బోవు రాయబార సందర్భములో జనవరి 1 న ఉదయం 10 గంటలకు జిల్లా బంజరు సాగుదార్లసభ నెల్లూరు పర్మనెంటు పందాసానులో జరుగుతుంది

అధ్యక్షులు: శ్రీస్వర్ణ వేమయ్య ఎం ఎల్ సి (ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ ఉపాధ్యక్షులు) ఉపన్యాసకులు శ్రీబస్వారెడ్డి శంకరయ్య (జిల్లా రైతుసంఘ అధ్యక్షులు) శ్రీ యం శంకరయ్యగారు (జిల్లాకమ్యూనిస్టు సమితి కార్యదర్శి) శ్రీ తేరే రాయప్పగారు (జిల్లా వ్యవసాయ కార్మికసంఘ నాయకులు) శ్రీ పి రామకోటయ గారు (జిల్లా మోటారు లేబర్ యూనియన్ కార్యదర్శి)

కొత్తగూడెం ఏరియల్ రోప్‌వే కార్మికుల సమ్మె నిర్ణయం

కొత్తగూడెం డిసెంబరు 28

సింగరేణి కాలరీస్ వర్కర్సు యూనియన్ కార్యవర్గం ఉపాధ్యక్షులు శ్రీ పి సత్యనారాయణగారి అధ్యక్షతన సమావేశమైంది

కొత్తగూడెంలో పని చేస్తున్న ఏరియల్ రోప్‌వే (ఆకాశ రహదారి) కార్మికులకు మేనేజిమెంటు చలికాలంలో వున్నికోట్లు ఇవ్వకుండా 3 సంవత్సరాలుగా కాలయాపన చేస్తూ వుంది. కంబళ్ళు ఇవ్వగలమని దీర్ఘ చర్చల అనంతరము యూనియన్ ప్రధాన కార్యదర్శితో చర్చల సందర్భంగా మాత్రం తెలియ జేసింది గనుల చట్ట ప్రకారం యంత్రాల పై పని చేసే కార్మికులకు గొంగళ్ళు వర్తింపవని గనుల చీఫ్ ఇనస్పెక్టర్ తెలియచేసి వున్నారు 150 మంది కార్మికులు ఏరియల్ రోప్‌వేలో పైన కప్పులేని పరిస్థితిలో 11 మైళ్ళ పొడవు పనిచేస్తున్నారు వీరుగనుక సమ్మెలోపాల్గొంటే 505 506 ఇంక్లయిన్ వాట కవే మూతపడే ప్రమాదం వుంది అందులో పనిచేసే కార్మికులు దాదాపు 5 వేల మంది పనిలో నుండి నిలిపివేయబడతారు

ఏరియల్ రోప్‌వే కార్మికులకు సరియైన వేతనములు కూడా యివ్వబడటంలేదు ఇన్‌సెంటివ్ బోనస్ మేనేజిమెంటు వెయ్యిటన్నుల ఇసుక ప్రతి షిఫ్టులో కార్మికులు యివ్వగలిగితే 75% ఇన్‌సెంటివ్ యివ్వగలమని తెలిపారు ప్రస్తుతం ప్రతీ షిఫ్టుకు ఎనిమిదివందలటన్నుల ఇసుకయిస్తున్నారు అందువలనకార్మికుల దరికి దామాషా పద్ధతిన 60% లు ఇన్‌సెంటివ్ బోనసు ఏరియల్‌రోప్‌వే కార్మికులకు లభించాలని యూనియన్ డిమాండు చేస్తూంది

మేనేజిమెంట్‌తో యూనియన్ జరిపిన చర్చలు విఫలమైన దున యూనియన్‌వర్కింగు కమిటీ ఈసమస్యను తీవ్రంగా చర్చించి 14 రోజుల సమ్మె నోటీసు యివ్వడానికి నిర్ణయిస్తూంది

ఏరియల్ రోప్‌వేకార్మికులందరికి చలికాలం ఉన్నికోట్లు యివ్వాలని సరియైన వేతనం నిర్ణయించాలని ఇన్‌సెంటివ్ బోనసు వెంటనే యివ్వాలని తీర్మానించారు

బయటివారు కార్మిక నాయకులుగా వుండరాదట!

స్థానిక సంస్థల మంత్రి వింత సమాధానం

తిరుపతి, డిసెంబరు 28

డిసెంబరు 15 వ తేదీన దేవాదాయ శాఖ మంత్రి శ్రీ అలపాటి వెంకటరామయ్యగారి వద్దకు సుమారు 200 మంది తిరుమల తిరుపతి దేవస్థానం రవాణా కార్మికులు తమ కోర్కెలను గురించి రాయబారం వెళ్ళిన సందర్భంలో ఆయన ప్రభుత్వ శాఖలకు తిరస్కారంగా మాట్లాడుతూ మీ సంఘానికి బయటివారిని నాయకులుగా వుంచుకున్నంత కాలం కోర్కెలు పరిష్కరించబడవని చెప్పిన జవాబు తీరును నిరసిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం రవాణా కార్మికసంఘ సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు

తిరుమల తిరుపతి దేవస్థానం బస్సురవాణా శాఖ సిబ్బంది సర్వసభ్య సమావేశం డిసెంబరు 28 న రాత్రి దేవస్థానం ఆఫీసర్ల ఎసోసియేషన్ హాలులో జరిగింది, శ్రీ కె వెంకటస్వామిగారు అధ్యక్షత వహించారు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్ ఎం కృష్ణయ్య గతసమావేశము నుంచి జరిగిన సంఘ కార్యకలాపములను సమీక్షించారు

ఉద్యోగములు లేక అనేక ఆర్థిక ఇబ్బందులకు గురి అయి బాధపడుతున్న రేణిగుంట కాటన్ మిల్లు కార్మికులకు సానుభూతిని వ్యక్తం చేస్తూ, వారికి కనీసం రూ 100 లు వసూలు చేసి ఇచ్చుటకు తీర్మానించారు

విజయవాడ రంగు పనివారల సంఘ నూతన కార్యవర్గం

విజయవాడ డిసెంబరు 28

విజయవాడ రంగుపనివారలసంఘ జనరల్ బాడీ శ్రీ పిళ్ళా సత్యనారాయణగారి అధ్యక్షతన చిన్నకోటవారి చౌకు హూస్యా అప్పునందు జరిగింది విజయవాడ మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం బోతరాజుగారు సంఘనిర్మాణముగూర్చి ప్రస్తుత ఆహార పరిస్థితులవల్ల రంగుపనివారలు సంవత్సరానికి మూడుమాసములుగూడా పనిలేని పరిస్థితులలో ఇప్పుడిచ్చే కూలి రేటు చాల కున్నదనీ ఇంకా రేటు ఎక్కువ కోరాలనీ తెలిపారు ఇతర పట్టణాలతో పోల్చిచూస్తే విజయవాడలోని రంగుపనివారల స్థితిగతులు దుర్భరముగా వున్నవన్నారు శ్రీ డి. ప్రతాప్ సింగ్ అధ్యక్షులుగా 13 మందిగల కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

న్యాయవాది అధ్యక్షతను ఉపాధ్యాయులకు పేకమిషన్

పాలకొండ సమితి ప్రాథమికోపాధ్యాయ ప్రథమ మహాసభ తీర్మానం

పాలకొండ డిసెంబరు 29

ఉన్నత న్యాయవాది అధ్యక్షతను పే కమీషనువేసి వేతననిర్ణయంచేయాలని ఆహార వస్తువులు తక్కువ ధరలకు సప్లయిచేసే పథకాన్ని వెంటనే ప్రకటించాలని కోరుతూ శ్రీకాకుళంజిల్లా పాలకొండ సమితి ప్రాథమికోపాధ్యాయ మహాసభలో తీర్మానించారు

ఈ మహాసభ డిసెంబరు 20 న పాలకొండలో జరిగింది

సభకు జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ మూర్తి బాలకృష్ణమ్మగారు అధ్యక్షత వహించారు

జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ ఆకుంది రామలింగస్వామిగారు సభను ప్రారంభిస్తూ జిల్లాలో ప్రస్తుతం ఎదురౌతున్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రస్తావించారు

జిల్లా సంఘ ఉపాధ్యక్షులు శ్రీ కె సూర్యనారాయణ కొత్తూరు సమితి ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ పి నాగభూషణరావు జిల్లా గిల్డు కార్యదర్శి శ్రీ యు యస్ దాసుగారుకూడా సభకు హాజరైనారు.

అధ్యక్షులు శ్రీ మూర్తి బాలకృష్ణమ్మగారు రాష్ట్ర జిల్లా సంఘ కార్యక్రమం గూర్చి వివరించి సంఘాభివృద్ధికై ప్రతి ఉపాధ్యాయుడు ఒక నెలలో పెరిగిన ఐదు రూపాయలను విరాళంగా ఇచ్చి తోడ్పడవలసినదిగాకోరారు

ఆర్గనైజరుగా అంతవరకు పనిచేసిన శ్రీ యస్ విశ్వేశ్వరరావుగారు తాను నిర్వహించిన కార్యక్రమంపై నివేదిక నిచ్చారు

ప్రతి ఉపాధ్యాయుడు ఒకనెలలో పెరిగిన 5 రూపాయలను సంఘానికి విరాళంగా ఇచ్చుటకు విజ్ఞప్తిచేస్తూ తీర్మానించారు

జిల్లా జాయింటు స్టాఫ్ కౌన్సిలులో ఉపాధ్యాయులకు అవకాశం కల్పించవలెనని ఉపాధ్యాయ విద్యార్థులనిష్పత్తి 1 30గానిర్ణయించాలని అన్ని గ్రేడులవారికి 25% సెలక్షన్ గ్రేడ్ నియమించాలని మొదలగు తీర్మానాలనుకూడా ఆమోదించారు

పిమ్మట క్రింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఆమోదించి ఎన్నుకొన్నారు

అధ్యక్షులు: శ్రీ బి. యస్ సూర్యారావు: ఉపాధ్యక్షులు: శ్రీ కె ఆంజనేయులు: శ్రీ డి యస్ గోపాలంగార్లు: కార్యదర్శి: శ్రీ వి. యస్ వెంకటేశ్వర్లు: సహాయ కార్యదర్శులు శ్రీ యం. ఆనందస్వామి శ్రీయస్ విశ్వేశ్వరరావు కార్యవర్గసభ్యులు శ్రీ సి హెచ్ నరసింహం శ్రీ వి యస్ నరసింహం శ్రీ వి. కాశయ్య శ్రీ కె వి రమణ బి శ్రీనివాసరావుగారలు

సాయంత్రం జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ గొర్లె శ్రీరాములునాయుడు సమితిఅధ్యక్షులు శ్రీ పి వి అప్పలనాయుడు గారికి సన్మానం ఏర్పాటుచేశారు ఈ సభకు జిల్లా టీచర్సు గిల్డు కార్యదర్శి శ్రీ యు యస్ దాసు గారు అధ్యక్షత వహించారు

శ్రీ టి. పోలినాయుడుగారు సన్మానపత్రం చదివారు. పంచాయతీ సమితి ఉపాధ్యక్షులు శ్రీ జి. కామేశ్వరరావుగారు సభను ప్రారంభించారు జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ మూర్తి బాలకృష్ణమ్మ ఉపన్యసిస్తూ నిర్బంధ విద్యా విధానం జయప్రదమగుటయే ఉపాధ్యాయుల ధ్యేయమన్నారు. సమితి పరిషత్తుల స్థాయిలో అనధికారంగానైనా స్టాఫ్ కౌన్సిళ్ళను ఏర్పాటు చేస్తేఅందుఉపాధ్యాయులకప్పజెప్పే బాధ్యతను తప్పక నిర్వహిస్తారన్నారు ఉపాధ్యాయుల పరిస్థితులు బాగుపడేందుకు ఉపాధ్యాయసంఘాలే కాకుండాప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు సహకరించినపుడే మనదేశం విజ్ఞానంగా అభివృద్ధి చెందగలదనీ ఒక ఉపాధ్యాయులే బాధ్యులని విమర్శించుట సరికాదని అన్నారు వారు ఏక్షణానికి ఏమికానున్నదో నన్నభయాందోళనలతోవున్నారని యిట్టిపరిస్థితుల నుండిఉపాధ్యాయులను వేరుపరచి విద్యాభివృద్ధియే వారి కర్తవ్యంగా నుండునట్లు పెద్దలు తోడ్పడాలని కోరారు

తరువాత పరిషత్ చైర్మన్ శ్రీ జి శ్రీరాములునాయుడు మాట్లాడుతూ తాను 5 ఏండ్లు సమితి అధ్యక్షులుగా పనిచేశానన్నారు. ఇతర సమితులకన్న యిచ్చటిఉపాధ్యాయులు దృష్టవంతు లన్నారు. అనేక సమితులలో జరిగిన అవకతవకలను పేర్కొన్నారు.

పిమ్మట సమితి అధ్యక్షులు శ్రీ పి వి. అప్పలనాయుడు మాట్లాడుతూ తెలిపిన యిబ్బందుల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు

శ్రీ యస్ విశ్వేశ్వరరావు అభివందనములతో సభ ముగిసింది

హోటల్ కార్మిక తగాదా

ఖమ్మం డిసెంబరు 28

ఖమ్మంలోని గణేశ్ విలాస్ హోటల్ కార్మికురాలు టి లక్ష్మిబాయి తనతో రోజుకు 14 గంటలు పనిచేయించుకొంటూ నెలకు కేవలం రు 8 లు జీతం మాత్రమే యిస్తున్నట్లు లేబర్ ఇన్‌స్పెక్టర్‌కు దరఖాస్తు యిచ్చుకొన్నది ఇందువల్ల ఆమెను ఇందువల్ల యజమానితిట్టి పని నుండి గెంటివేశాడు.

సభలు - సమావేశాలు

పశ్చిమ గోదావరిజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం జనవరి నెల 6 7 తేదీలలో తణుకులో జరుగుతుంది. సమితి సమావేశం 6 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమౌతుంది ఈ సమావేశంలో జిల్లాలో పార్టీ నిధి వసూళ్ళు గురించి ప్లాను వేసుకోవలసియుందనీ 7 వ పార్టీ మహాసభలో ఆమోదించబడిన కార్యక్రమం, రాజకీయతీర్మానం సిద్ధాంతసమస్యలపై తీర్మానం నిబంధనావళి మార్పులపై తీర్మానం మొదలైన వాటిపై నివేదన వుంటుందనీ సమితి సభ్యులందరూ సకాలంలో తప్పక హాజరు కాగోరబడుచున్నారు.

నర్సారావుపేట తాలూకా బేరన్ కూలీల మహాసభ

నర్సరావుపేట డిసెంబరు 29

గుంటూరుజిల్లా నర్సరావుపేట తాలూకా బేరనుకూలీల మహాసభ ఇటీవల పసుమర్రులో జరిగింది తాలూకా వ్యవసాయ కార్మిక నాయకులు శ్రీ బత్తుల ముసలయ్యగారు అధ్యక్షత వహించారు 15 గ్రామాలనుండి 60 మంది హాజరయ్యారు సభకుముందు బేరను కూలీ రేట్ల పెంపుదలకు జిల్లా తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కరపత్రాలతో కార్యకర్తలు 50 గ్రామాలు తిరిగి ప్రచారం చేశారు ఈ కృషిలో అనేక గ్రామాలలో మేస్త్రీలను కూలీలను కలిసి సమావేశపర్చి కూలీ రేట్లు పెంపుదల కృషికి ఐక్యంగా నిలబడాల్సిన అవసరాన్ని వివరించారు తాలూకా సభను జిల్లా వ్యవసాయ కార్మిక నాయకులు శ్రీ తవనం చెంచయ్య ఎం ఎల్ సీ. గారు ప్రారంభించారు జిల్లాలో కూలీ రేట్ల పెంపుదలకు జరుగుతున్న కృషిని వివరించారు

తర్వాత శ్రీ కొరటాల సత్యనారాయణ ఎం ఎల్ ఏ గారు వ్యవసాయ కూలీల ఆర్థిక స్థితి యేరకంగా అధ్వాన్నంగా వుందీ వివరించారు శ్రీ కొండ్రగుంట వెంకటేశ్వర్లు గారు తాలూకాలో వ్యవసాయ కార్మికుల కూలీ రేట్ల పెంపుదలకు జరిగిన కృషి వివరించారు 20 గ్రామాలో కేంద్రీకరించి పెంపుదలకు కృషి చేయుటకు కార్యక్రమం వేసుకొన్నారు.

దామర మడుగులో చెడుగుడు పోటీలు

దామరమడుగు. డిసెంబరు 29

నెల్లూరుజిల్లా దామర మడుగులో యువజన సంఘం ఆధ్వర్యమున కోవూరు తాలూకా చెడుగుడు పోటీలు జనవరి 12 13 తేదీలలో జరుగుతాయి

నిబంధనలు టీము 1 కి రుసుం రు3 00 జనవరి 5 తేదీలోగా రుసుం చెల్లించవలెను అడ్రసు: కె చంద్రమోహన్ అధ్యక్షులు గ్రామ యువజన సంఘం దామరమడుగు

రంగ సముద్రంలో పైర్ల జప్తు

రంగసముద్రం. డిసెంబరు 28

నెల్లూరుజిల్లా కావలి తాలూకా రంగసముద్రం గ్రామంలో శిస్తు బాకీలకుగాను గ్రామంలో రైతుల పొలాలపైర్లు జప్తు చేసియున్నారు ఇదేగాక డిసెంబరు 16 న పేద రైతులు శ్రీయుతులు పయ్యాదు యూసప్ సాహెబు మహమ్మద్ అబీదిన్ సాహెబ్ సయ్యదు జలంబీబి సయ్యదు ఖాజాబీ పైడి మస్తానయ్య గార్ల మాగాణి దానిమీది పైరును కలిగిరి ఫర్కా రివెన్యూ యిన్‌స్పెక్టరు వచ్చి సర్కారుపాట ఒక్కొక్కరి ఆస్తి ఒక్కొక్క రూపాయ చొప్పున వేలం వేయగా గ్రామంలోని పేదరైతులు. ప్రజలువ్వరు పాల్గొనలేదు గవర్నమెంటు పాటమీద తెంపవేయబడ్డది కాని రైతాంగం ఎటు కాని సమయంలో ఆహారసమస్య కరువు పరిస్థితిలో చేతిలో నయాపైస లేక అనేక యిక్కట్లకు గురౌచు పైర్ల తెగుళ్ళకు రసాయనిక ఎరువులకు ఒక ప్రక్క అప్పులు తెచ్చి పెట్టి సతమతమై యున్నారు

కృష్ణాజిల్లా గ్రంథాలయ సంఘ నూతనకార్యవర్గం

విజయవాడ డిసెంబరు 27

విజయవాడ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో కృష్ణాజిల్లా గ్రంథాలయసంఘ సర్వసభ్య సమావేశం మొన్న శ్రీ కాదాటి నారాయణరావు, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ అధ్యక్షులు గారి అధ్యక్షతను జరిగింది

నూతన సంవత్సరానికి ఈ క్రిందివారితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు శ్రీ అక్కినేని భాస్కరరావు ఉపాధ్యక్షులు: శ్రీ నాగులపల్లి సీతారామయ్య ప్రధాన కార్యదర్శి: శ్రీ పందకర్ల కోటేశ్వరరావు సహాయ కార్యదర్శులు: శ్రీ కోపూరి వెంకటసుబ్బారావు శ్రీయుతులు కాకాని వెంకటసుబ్బయ్య కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు మాగంటి శ్రీరాములు వెల్లంకి వెంకటేశ్వరరావు కృత్తివెంటి కుటుంబరావు పెనమకూరు కేశవరావు రేబాల బుచ్చిరామ శేషయ్యశ్రేష్ఠి గొర్రెపాటి వెంకటసుబ్బయ్య మాజేటి రామచంద్రరావు గోపగుట్ల నాగేశ్వరరావు మల్లెల శ్రీరామమూర్తిగారు

ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ శాసనం ప్రకారం కృష్ణా జిల్లా గ్రంథాలయ సంఘంతరుపున లోకల్ లైబ్రరీ అథారిటీకి శ్రీ కృత్తివెంటి కుటుంబరావు శ్రీ రేబాల బుచ్చిరామ శేషయ్యశ్రేష్ఠి గార్లను ఎన్నికొన్నారు

ధరలను అరికట్టడంలో సహకార సంఘాల పాత్ర

విజయనగరం సహకార బ్యాంకు స్వర్ణోత్సవసభలో శ్రీ మామిడిపూడి వెంకట రంగయ్య ప్రసంగం

విజయనగరం డిసెంబరు 28

ఈ నెల 27 తేదీన జరిగిన విజయనగరం కోఆపరేటివ్ బ్యాంకు స్వర్ణోత్సవసభ ఆచార్య శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్యగారు అధ్యక్షత వహించినారు ఆ సభకు ముందు సహకారసంస్థ జెండాను ఈ బ్యాంకు వ్యవస్థాపకులలో ఒకరైన శ్రీ మండలీక చిట్టియ్య పంతులుగారు ఎగురవేసినారు

బ్యాంకు ఉపాధ్యక్షులు శ్రీ జి బి నారాయణమూర్తిగారు అతిథులను ఆహ్వానించి వారిని సభికులకు పరిచయం చేసినారు

బ్యాంకు అధ్యక్షులు శ్రీ డా॥ బి వి సంజీవరావుగారు యీ బ్యాంకుయొక్క నిర్మాణం తేదీ 30 8-1915 లో శ్రీ మామిడిపూడి రంగయ్య శ్రీ చిట్టియ్య పంతులు తదితరులు నిర్మించారని ఆనాడు 133 మంది సభ్యులు 4 613 రూపాయల షేరు ధనం 84 రూపాయల రిజర్వు ఫండు 377 రూపాయల నికర ఆదాయంతో ప్రారంభించి అది ఈనాడు 12 043 మంది సభ్యులు రూ 8 27 133 లు షేరుధనంతో 1 81 319 రూపాయల రిజర్వుఫండుతో వున్నదని ఇంకా అనేక వివరాలతో గత 50 సంవత్సరాలనివేదికను వివరించినారు.

అంతకుముందు శ్రీ రంగయ్యగారు కీ॥ శే॥ నెహ్రూగారి చిత్రపటాన్ని ఆవిష్కరించేముందు శ్రీ నెహ్రూగారు గత 17 సంవత్సరాల దేశ పరిణామాలను ఆయన పాత్రను గూర్చి వివరించారు

ఇతర దేశాలలో శాస్త్రీయ సాంఘిక ఆర్థిక విజ్ఞానరంగాలలో అభివృద్ధి అయినందువలన అక్కడ దారిద్ర్యంలేదని ఆ పరిస్థితి మన దేశంలో లేనందువలననే మనం యింకా దారిద్ర్యంలోనే ఉన్నామని అన్నారు

శ్రీ మాధవరావు అన్సారి (హైదరాబాద్) గారు ఆంధ్ర దేశంలోను భారత దేశంలోను సహకార సంస్థ పూర్వచరిత్రను ప్రస్తుతం అమలు జరుగుతున్న విధానాన్ని అందులో జరుగుతున్న లోపాలను ఖాదీబోర్డు లోపాలు తదితర సహకారసంస్థల లోపాలను వివరించినారు

అనంతరం శ్రీ ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్యగారు మాట్లాడుతూ 1918 సంవత్సరం నుండి చాలాకాలం నేను విజయనగరంలో వుండేవాడినని ఆ పరిస్థితులలో యీ బ్యాంకును స్థాపించినవారిలో నేను కూడా వున్నానని యీనాటి వరకు సెంట్రల్ బ్యాంకులో సభ్యునిగా వున్నానని అన్నారు ఇక్కడ కోఆపరేటివ్ సంస్థ అభివృద్ధికి మిక్కిలి కృషి జరిగిందని అన్నారు

శ్రీ సంజీవరావుగారు ఎట్టి దశలో ఎంత పుత్సాహంగా పనిచేసేవారో ఆ పుత్సాహం యీనాటి వరకు యీ బ్యాంకు వ్యవహారంలో చూపుచున్నారని యీ ఉద్యమం మొదట మధ్య తరగతివారికోసం ఏర్పడినది యీనాటికి కూడాస్వల్ప ఆదాయాలవారికి(1914తరువాత) ఆర్థికంగా సాయపడుతూ, సోమరులకు తప్ప మిగిలిన అన్ని వర్గ ప్రజలకు ఉపయోగంగా వుండి.

1934 లో యీ పుద్యమం రైతులకు మాత్రం అవసరమనే అభిప్రాయాలు ఏర్పడి యీ నాడు అన్ని వర్గాలకు దాని అవసరం కలుగుతున్నదని అన్నారు

దేశంలో నిరుద్యోగం పెరుగుతున్నదిదానిని పారిశ్రామికంగా దేశ అభివృద్ధి అయిననాడు నిర్మూలించగలం

మన దేశం వ్యవసాయకంగా 1-2 యకరాలు కలిగిన రైతులు అధిక సంఖ్యలో వున్నందువలన వారికి అన్ని అవసరాలు తీర్చుకోలేకపోతున్నారు వారికి సహకార సంఘం అవసరం ఎంతైనా వున్నది. దాని ద్వారా అధికాహారోత్పత్తికి ఎక్కువగా కృషి చేయవచ్చును సహకార సంఘములద్వారా రైతులు అధికోత్పత్తిని చేసిననాడు మనం యీనాడు విదేశాలనుండి ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవలసిన దుస్థితి తొలగుతుంది అన్నారు

ఆహారధాన్యాల దొంగ వ్యాపారం అధిక ధరలు గురించి మాట్లాడుతూ వీటియడల చేసిన చట్టాలలో వున్న లోపాలను అమలు జరిగే విధానంలో అవకతవకలు గురించి వివరిస్తూ యీ అధిక ధరల పరిస్థితి మారక పోయిన యడల విప్లవానికి అవకాశం కలిగించినవారం అవుతాము

వర్తకులు ధరలు పెంచి కల్తీలు చేయడం జరుగుతున్నది దానిని కోపరేటివ్ స్టోర్సు ద్వారానే నిర్మూలించగల అవకాశం వున్నది యీ అధిక ధరలను అరికట్టే ప్రయత్నం చేయడంలేదు చేస్తుందనే నమ్మకం కూడా నాకు లేదు అన్నారు

అందువలన వినియోగదారులు స్టోర్సు ద్వారా దాని నిర్మూలనకు కృషిచేయాలని అన్నారు

ఆర్థిక రంగాన్ని కమ్యూనిస్టు దేశాల్లో వలె ప్రభుత్వ యాజమాన్యనకాక మన దేశంలో సహకార సంస్థల చేతుల్లోనే వుండాలని అన్నారు

దేశంలో అధికసంఖ్య జనాభా నిరక్షరాస్యులు వున్నందువలన సహకార సంస్థలలో అధికారుల ప్రమేయం హెచ్చుగా వుంటున్నదని ప్రజలు అంతగా ఈ పుద్యమంలో లేరనీ ఇది ప్రజల పుద్యమంగా మారుటకు కృషిచేయాలని యీ పుద్యమము యితర దేశాల్లో ప్రజల పుద్యమంగానే వున్నదనీ అన్నారు.

కొన్ని సంఘములలో ప్రభుత్వ అధికారులే ప్రెసిడెంట్లుగా వుంటున్నారని అందువలన ఆ సంఘములు స్వతంత్రంగా ఏమీ చేయలేక పోతున్నవని అన్నారు

యీ సంఘములలో వుంటున్న అధ్యక్ష కార్యదర్శులు అవినీతి అవాదకములకు కుల మత రాజకీయాలకు అధికార వ్యామోహాలకు లోనై యీ సంఘములను అభివృద్ధికాకుండా ఆటంకం కలుగచేస్తున్నారు.

అదిలేనినాడు యీపుద్యమం ఎంతో అభివృద్ధి అవుతుందని అంటూ యీ లాంటి వాటికి ఈ సంస్థ తావీయకుండా జయప్రదంగా వరుస

ఉన్నందులకు అభినందించారు

మధ్యాహ్నం జరిగిన సభకు విజయనగరం మహారాజ కళాశాల అధ్యక్షులు శ్రీ వసంత రావువెంకట్రావుగారి ప్రిన్సిపాల్ సభ జరిగింది సభలో శ్రీ గుమ్మడిదల వెంకట సుబ్బారావు శ్రీ సుబ్రహ్మణ్య అయ్యర్‌గారు ప్రసంగించారు అనంతరం వినోద ప్రదర్శన రాత్రికి విందు జరిగింది

సభ జయప్రదంగా జరగాలని కేంద్రమంత్రి శ్రీ యస్ కె దే రాష్ట్రమంత్రి శ్రీ తోట రామస్వామి విద్యామంత్రి శ్రీ పి. వి జి రాజు ఇంకా అనేకమంది ప్రముఖులు సందేశాలు పంపినారు.



లేఖలు

నాల్గవ ప్రణాళికలో గండిరామారం ప్రాజెక్టు

మహాశయా

వరంగల్లుజిల్లాలో వరంగల్ జనగామ తాలూకాల సరిహద్దుల్లో యున్నటువంటి గండిరామారం ప్రాజెక్టును నాలవ పంచవర్ష ప్రణాళికలో మైనరు యిరిగేషన్ స్కీములో చేర్చి త్వరగా కట్టించాల్సి వుంది. ఈ ప్రాజెక్టు ప్రకృతి సిద్ధమైనటువంటి గుట్టలమధ్య వుండగలదు గుట్టలమధ్యన ఒక ఫర్లాంగు వెడల్పు డ్యాం కట్టినట్లయితే కొద్దిడబ్బుతోనే చాలా చక్కని ప్రాజెక్టు పూర్తిఅయి సుమారు పైరెండు తాలూకాల్లో యిరవై వేల ఎకరాలభూమి సాగుచేయగలదు.

ఈ ప్రాజెక్టునుండి ధర్మసాగరం చెర్వులోనికి ఒకకాల్వ త్రవ్వినట్లయితే వరంగల్లు ప్రజల మంచినీటికొరతను తీర్చగలదనడలో సందేహం లేదు ధర్మసాగరం చెర్వువెనుక కొంత వరిసాగుకు నీటి వసతి యిచ్చేందుకు అవకాశం ఏర్పడగలదు

ఈ రెండు తాలూకాలోని భూములు సాగయ్యేందుకు యింతకుమించి నీటి వసతి వేరొకటిలేదు దీని ప్రాముఖ్యతను గతంలో అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకరాబడింది. అసెంబ్లీలోగూడ యిరిగేషను పద్దుపై మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టిని తీసుకరాగా యిరిగేషను మంత్రి శ్రీ ఎ సి సుబ్బారెడ్డిగారు నన్ను పిలిచి ప్రాజెక్టును నోటు చేసుకున్నారు కాని మూడవ ప్రణాళికలో దాని ప్రసక్తియే కానరాలేదు ఇది శోచనీయం కనీసం నాల్గవ ప్రణాళికలో చేర్చి మొదటి సంవత్సరమే దీని నిర్మాణానికి పూనుకోవాలని కోరుచున్నాను

ఇంతకుపూర్వం శ్రీ జె వి. నరసింగరావు హయాంలో సర్వేచేసి సుమారు పదిలేక పన్నెండు లక్షల రూపాయలతో పూర్తి అయ్యే అటువంటి చక్కని ప్రాజెక్టు కాగలదని ఇంజనీయర్లు తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు

కావున ప్రభుత్వం దీనియొక్క ప్రాముఖ్యతను గుర్తించి వరంగల్లు జనగామ తాలూకా ప్రజల కోర్కెను మన్నించుతూ యికనైనా నాలవ ప్రణాళికలో చేర్పించి మొదటిదైన వత్సరమే పని ప్రారంభించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయుచున్నాను

ఇట్లు
కె. రాఘవులు ఎం. ఎల్ ఏ జనగామ

గుడ్ల ఎగుమతి మీద సర్ ఛార్జీని రద్దు చేయాలి

మహాశయా

గ్రుడ్ల పరిశ్రమ అభివృద్ధికిగాను ప్రభుత్వం కలుగజేస్తున్న సహాయ సహకారాలకు మా సంఘం కృతజ్ఞత తెలియజేస్తున్నది ముఖ్యంగా బాతుగుడ్ల పరిశ్రమ ఆంధ్రప్రదేశ్‌లో ఇంత విస్తృతంగా వ్యాపించటానికి కారణం ప్రభుత్వం కలుగజేసిన సహాయ సహకారాలేనని చెప్పక తప్పదు వాణిజ్య పన్నులనుండి రవాణా సౌకర్యాలు మున్నగు అనేక సమస్యలను మేము ప్రభుత్వదృష్టికి తేవటము వాటిని సానుభూతితో ప్రభుత్వాధికారులు పరిష్కరించటం జరుగుతున్నది

అయితే గత సంవత్సరం కేంద్రప్రభుత్వ బడ్జెట్టులో రైల్వేచార్జీపై కొన్ని సరుకులకు సర్‌ఛార్జీని విధించారు అప్పట్లో వచ్చిసరుకులు ఉత్పత్తి యెగుమతి దారులంతా అసమ్మతి తెలియజేశారు ముఖ్యంగా గుడ్లు నిమ్మకాయలు తదితర కూరకాయల మీద సర్‌చార్జీ విధించటం అన్యాయమని విన్నవించుకున్నాము ఫలితంగా నిమ్మకాయల యెగుమతి మీద మాత్రం సర్‌చార్జీ రద్దుచేశారు. కాని గుడ్ల యెగుమతిమీద సర్‌చార్జీ అలాగే వుంచారు ఇది యెంత అన్యాయమో వేరే చెప్పనక్కరలేదు

ఆంధ్రప్రదేశ్ నుండి యితర రాష్ట్రాలకు యెగుమతి చేయుచున్నగుడ్లకు ప్రతిసంవత్సరం సుమారుపదిలక్షలరూపాయలను రైల్వేకిచార్జీల నిమిత్తం చెల్లిస్తున్నాము. ప్రస్తుతం విధించిన సర్‌చార్జీ వల్ల సుమారు లక్ష రూపాయల వరకు సంఘీయులు నష్టపోతున్నారన్న మాట

కాబట్టి ప్రభుత్వం యీ పరిశ్రమను అభివృద్ధిపర్చే పుద్దేశంతో గుడ్ల యెగుమతి మీద సర్‌ఛార్జీని రద్దుపర్చి పరిశ్రమను ప్రోత్సహించవలసినదిగా కోరుచున్నాను.

ఇట్లు
అది రెడ్డి అప్పారావు
ఆంధ్ర రాష్ట్ర గ్రుడ్ల ఉత్పత్తి
ఎగుమతిదార్ల సంఘ అధ్యక్షులు వీరవాసరం

భీమవరం

శ్రీమతి జాడిమళ్ళ లక్ష్మీనరసమాంబ గారి 65 వ జయంతి, నరసమాంబ పఠనాలయ తృతీయ వార్షికోత్సవం ఆ రామలక్ష్మి భవనంలో శ్రీ కె యం కృష్ణమూర్తి (సబ్ జడ్జి నర్సాపురము) గారి అధ్యక్షతను జరిగింది పురప్రముఖులు చాలామంది హాజరైనారు సభానంతరం శ్రీమతి సుబ్బలక్ష్మి బృందం భరత నాట్యప్రదర్శన మిచ్చారు పాండవోద్యోగ విజయము నాటకం ప్రదర్శించబడింది

31మంది సభ్యులుగల బ్రిటిష్ పార్లమెంటరీ ప్రతినిధి వర్గం 27 వ తేదీని ఢిల్లీ వచ్చింది

హిందీ ప్రచార సభవారిచే హిందీ నాటిక పోటీలు

ఏలూరు డిసెంబరు 26

హిందీ ప్రచారసభ (హైదరాబాద్) రజత జయంతి ఉత్సవములు మే నెలలో జరుగు సందర్భమున ఆంధ్ర ప్రదేశ్‌లో హిందీ నాటిక పోటీలను నిర్వహించుటకు ఏర్పడిన సబ్‌కమిటీ సమావేశం శ్రీ వై నలబాటి అధ్యక్షతను ఏలూరు హిందీనికేతన్‌లో మొన్న జరిగినది

సమావేశములో యీ క్రింది నిర్ణయములు చేయబడినవి.

ఆంధ్రప్రదేశ్‌ను మూడు ప్రాంతాలుగా విభజించి సర్కారు జిల్లాలకు విజయవాడలోను రాయలసీమకు తిరుపతిలోను తెలంగాణాకు వరంగల్‌లోను హిందీ నాటిక పోటీలు నిర్వహించుటకు నిర్ణయించారు.

విద్యార్థులకు ప్రత్యేకముగ ప్రతి జిల్లా కేంద్రంలోను హిందీ నాటిక పోటీలు నిర్వహించుటకు మూడుకేంద్రములలో ప్రథమ ద్వితీయ బహుమతులను పొందిన నాటికలకు తిరిగి హైదరాబాదులో పోటీలను నిర్వహించి ప్రథమ, ద్వితీయ బహుమతులను ఇచ్చుటకు కూడ నిర్ణయించారు.

వివరములకు శ్రీ నలబాటి కన్వీనర్ రజిత జయంతి హిందీనాటిక పోటీలు జ్యూపిటర్ లిథోస్ గాంధీనగర్ విజయవాడ 4

వృద్ధాప్య ఫించన్ల దరఖాస్తులు కోరిన వారికి పంపుతామని ప్రకటన

కావలి డిసెంబరు 28

నెల్లూరుజిల్లా కావలి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ షేక్ ఖాసింగారు యిలా ప్రకటిస్తున్నారు

నెల్లూరుజిల్లా కావలితాలూకా కమ్యూనిస్టు కమిటీతరపున వృద్ధాప్య పెన్షనులకొరకు పెట్టుకొనవలసిన ఫారములు అచ్చువేయించారు

స్త్రీ గాని పురుషుడుగాని దిక్కులేనివారైతే చాలు 64 సంవత్సరములు అపై బడిన వయస్సు ఎంత వున్నా ఈ దరఖాస్తులు పెట్టుకొనవచ్చును పురుషులైనచో కుమారులు గాని సహోదరులు గాని యుండకూడదు ఆస్తికూడ వుండకూడదు. అలాగే స్త్రీలకు కూడ పోషించేవారు వుండకూడదు

వీరికి ప్రభుత్వంవారు గ్రామాలలోని వారైన నెల 1 కి 15 రూపాయలు మంజూరు చేసి చనిపోవువరకు యిస్తారు. కాన గ్రామాలలో పార్టీ కార్యకర్తలు వృద్ధాప్య పెనను దరఖాస్తులు పెట్టించాలి తమకు ఎన్ని ఫారాలు కావాల్సిందీ ఎంతమందికో పెట్టించేదీ వివరాలు క్రింది అడ్రసుకు తెల్పినచో ఫారములు పంపగలము.

షేకు ఖాసిం కార్యదర్శి కావలి తాలూకా కమ్యూనిస్టుకమిటీ, చింతలగిరివారి ఖండ్రిక గ్రామం నాగులవరము బి పి ఓ.

ఎనభై ఆరుగురు మనుమలు, మునిమనుమలు!

తాత జీవితంచలన చిత్రం

తాష్కెంట్ డిసెంబరు 28

స్వర్ణ వివాహం " అన్న పేరుతో ఉజ్బెక్ చలన చిత్ర నిర్మాతలు ఒక చలన చిత్రాన్ని తయారు చేశారు. ఈ చిత్రానికి 50 సంవత్సరాలు ఆనందంగా కుటుంబ జీవితాన్ని గడిపిన ఇర్గాష్ షఫార్ ఖమిదోవ్ దంపతుల జీవితం ఇతివృత్తం

ఖమిదోవ్ దంపతులకు 86 మంది మనుమలు మునిమనుమలు వున్నారు వారిలో విజ్ఞాన శాస్త్రవేత్తలు భూగర్భ శాస్త్రజ్ఞులు ఆర్థిక శాస్త్రవేత్తలు, న్యాయవాదులు ఉపాధ్యాయులు వున్నారు పదహారుగురికి సోవియట్ దేశ పతకాలు, గౌరవబిరుదులు లభించాయి ద్వితీయ ప్రపంచ యుద్ధంలో అతని కుమారుడు బోరిస్‌కు సోవియట్ దేశ వీర బిరుదు లభించింది. మరొక కొడుకు ఎర్కిన్‌కి ఇటీవల జీవశాస్త్రంలో డాక్టరేట్ పట్టం లభించింది.

సోవియట్ సైన్సు పుస్తకాల ఖ్యాతి

ఆంధ్ర యూనివర్సిటీ ప్రదర్శనలో రు 2700 మేరకు అమ్మకం

విశాఖపట్నం డిసెంబరు 25

ఈ మధ్య విశాఖపట్నంలో ఆంధ్ర విశ్వవిద్యాలయ ఆవరణలో జరిగిన ఆర్ట్సు అండ్ సైన్సు ఎగ్జిబిషనులో విశాలాంధ్ర ప్రచురణాలయంవారు పెట్టిన పుస్తక విక్రయశాలలో సోవియటి సైన్సు పుస్తకాలు రూ 2200/ లు విలువగలవి అమ్ముడయినవి, ఇంతేగాక మరొక రూ 500/ ల విలువగల పుస్తకాలు స్థానిక విక్రయదారులు కొనుక్కొన్నారు.

కొలంబో తుఫానులో 15 మందికి అంధత్వం

కొలంబో డిసెంబరు 28

సింహళం దక్షిణ తీరంవద్ద సంభవించిన తుఫానుకు గురయిన ప్రాంతాలలో తీవ్రంగా వీచే గాలుల ద్వారా ఉప్పు రవ్వలతోకూడిన పొగమంచు కనుగ్రుడ్లలో పొడుచుకోవటంవల్ల 15 మంది పూర్తిగా కన్నుపోయి గ్రుడ్డివారై పోయారని ఇక్కడకు అందిన సమాచారం తెలియజేస్తున్నది

సోవియట్ విజ్ఞాన శాస్త్రజ్ఞుల ఉపన్యాసాలు కారైకుడిలో

మద్రాసు డిసెంబరు 28

"దేశాన్ని సౌభాగ్యవంతం చేయడానికి దోహద చేసే పరిశోధనలు యెంతగా జరుగుతున్నాయో మనలో చాలామందికి తెలియనే తెలియదు అనుకున్నాను నాలోనేను సోవియట్ విజ్ఞాన శాస్త్రవేత్తలు ప్లెస్కోవ్ వి కజరినోవ్‌లను కలిసి మాట్లాడి వస్తున్నప్పుడు భారత ప్రభుత్వం పారిశ్రామిక రసాయనిక పరిశోధనా సమితి నిర్ణయించిన కార్యక్రమాన్ననుసరించి కారైకుడిలో ఉపన్యాసాలు యివ్వడానికి యీ సోవియట్ శాస్త్రజ్ఞులు భారత దేశానికి వచ్చారు ప్లెస్కోవ్ ఎలక్ట్రో - కెమిస్ట్రీని గురించీ కజరినోవ్ రేడియో ఐసోటోపుల వినియోగం గురించీ పరిశోధనలు జరిపారు, వారిద్దరూ సోవియట్ దేశ విజ్ఞాన శాస్త్రపరిషత్తు ఎలక్ట్రో కెమిస్ట్రీ విద్యాసంస్థలో పనిచేస్తున్నారు

వారు బొంబాయి పూనా కారైకుడిలలో ఉపన్యసిస్తారు

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ డిసెంబరు 30

విజయవాడ రీజనల్ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు 29-12-64న అందజేసిన ఉత్పత్తిదారులనుండి కొనుగోలు చేయబడిన టోకు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు, లేక 220½ పౌనులు)

ధాన్యం

		75 కి	100 కి
నంబర్లు:	విజయవాడ రు.	33-37	44 49
”	కాకినాడ	32 00	42 67
”	చిత్తూరు	30 00	40 00
అక్కుల్లు:	విజయవాడ	29 73	39 64
”	తాడేపల్లిగూడెం	28 50	38 00
”	కాకినాడ	29 73	39 64
”	ఆముదాలవలస	29 73	39 64
సన్నకృష్ణకాటుకలు:	తాడేపల్లిగూడెం	30 75	41 00
సన్నాలు	ఆముదాలవలస	32 00	42 67
మొలకొలుకులు:	నెల్లూరు	35 65	47 53

మిల్లు బియ్యం

నంబర్లు:	విజయవాడ	రు 72 00
”	కాకినాడ	72 00
అక్కుల్లు	విజయవాడ	64 00
”	తాడేపల్లిగూడెం	61 63
”	కాకినాడ	61 50
”	ఆముదాలవలస	61 50
సన్నకృష్ణ కాటుకలు:	తాడేపల్లిగూడెం	69 00
నంబర్లు:	చిత్తూరు	79 67
సన్నాలు:	ఆముదాలవలస	69 00
మొలకొలుకులు:	నెల్లూరు	77 00

పేరుశనగ

కాయలు	విజయవాడ	91 30
”	నంద్యాల	95 00
”	ఆదోని	95 00
”	విజయనగరం	93 33
పప్పు	విజయవాడ	133 75
”	నంద్యాల	125 00
”	ఆదోని	124 00
”	విజయనగరం	133 33
నూనె	విజయవాడ	260 00
”	నంద్యాల	242 50
”	ఆదోని	236 50
”	విజయనగరం	263 33

అపరాలు

కందులు	విజయవాడ	రు 110 00
”	గుంటూరు	110 00
	ఆముదాలవలస	—
మినుములు	విజయవాడ	76 00
”	గుంటూరు	80 00
”	ఆముదాలవలస	68 43
పెసలు	విజయవాడ	98 00
”	గుంటూరు	102 00
”	ఆముదాలవలస	94 64
శనగలు	విజయవాడ	135 86

జొన్నలు

అనంతపురం	తెల్లవి	58 00
నంద్యాల	పచ్చవి	70 00

బెల్లం

అనకాపల్లి	మొదటిరకం	83 20
”	మూడవరకం	66 80
చిత్తూరు	మొదటిరకం	72 32
”	మూడవరకం	55 88

జీడిపప్పు

మోరి	అమెరికన్‌టికం	రు 736 00
”	దేశవాళి	690 00
”	బద్దలు	608 10
”	ముక్కలు	418 20

మిర్చి

జి2 ఒకటవ రకం	గుంటూరు	180 00
జి రెండు 2వ రకం	”	175 00
జి 2 థర్డ్ రకం		

నెయ్యి

	వల్నాడు	దేశవాళి
గుంటూరులో	680 00	690 00

కొబ్బరికాయలు

(వెయ్యింటికి ధరలు)	కొత్తవి	పాతవి
విజయవాడ	200 00	285 00
రాజమండ్రి	180 00	230 00
పాలకొల్లు	170 00	285 00

పసుపు

దుగ్గిరాలలో	కొమ్ములు	రు. 153 50
”	కాస్సూరు	174 00
”	దుంపలు	125 00
కడపలో	కొమ్ములు	149 50
”	దుంపలు	124 00

జనపనార

విజయనగరం	మొదటిరకం	81 72
	రెండవరకం	79 04
	మూడవరకం	78 68
ఆముదాలవలసలో	మొదటిరకం	79 38
	రెండవరకం	74 38
	మూడవరకం	70 68

పరిశ్రమలకు సరఫరా చేసే విద్యుచ్ఛక్తి రేట్లు: తగ్గించే విషయం ఆలోచించాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్ డిసెంబరు 29

పరిశ్రమల విషయంలో నీరు విద్యుచ్ఛక్తి రేట్లను సవరించాలని రాష్ట్రప్రభుత్వం నిశ్చయించింది.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన నేడిక్కడ సెక్రటేరియంలో ఉన్నత స్థాయిలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం గైకొనబడింది.

పరిశ్రమల మంత్రి శ్రీ యం చెన్నారెడ్డి విద్యుచ్ఛక్తి బోర్డు ఛైర్మన్ శ్రీ వి నరసింగరావు, ఆర్థిక పరిశ్రమలశాఖ పబ్లిక్ వర్క్స్ శాఖ కార్యదర్శులూ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఆర్థికమంత్రి నేడిక్కడ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ మద్రాసు తదితర రాష్ట్రాలలో కంటే ఆంధ్రప్రదేశ్‌లో హైటెన్షన్ పవర్ రేట్లు తక్కువగా ఉండగా లోటెన్షన్ పవర్ రేట్లు కొద్దిగా ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. అందువల్ల లోటెన్షన్ రేట్లను తగ్గించి హైటెన్షన్ పవర్ రేట్లను సవరించి ఒకే విధమైన రేట్లను ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం సంకల్పించినట్లు ఆయన తెలిపారు.

లఘు పరిశ్రమల సబ్సిడీ

లఘు పరిశ్రమల విషయంలో ప్రస్తుతం భారత ప్రభుత్వం 20 హార్సుపవర్ యూనిట్లకు మాత్రమే పరిమితమైన సబ్సిడీ సౌకర్యాన్ని కలిగిస్తున్నదని దీనిని 70 హార్సుపవర్ యూనిట్లకు విస్తరింపజేయడం అవసరమని కూడా తాము అభిప్రాయ పడినట్లు మంత్రి చెప్పారు. ఈ రంగా లఘు పరిశ్రమలకు ఎక్కువ సంఖ్యకు లాభింపగలదని ఆయన అన్నారు.

అయినప్పటికీ సబ్సిడీలో కొంత భాగాన్ని రాష్ట్రప్రభుత్వం భరించవలసి వున్నందున అదనంగా కాగల ఖర్చు గురించి ప్రభుత్వం పరిశీలించవలసి వుందన్నారు.

నీటి రేట్లకు సంబంధించినంతవరకూ ఇతర రాష్ట్రాలలో కంటె హెచ్చుగా వున్నట్లు అభిప్రాయ పడ్డామని అందువల్ల పరిశ్రమదారులకు ప్రోత్సాహకరంగా వుండే విధంగా నీటి రేట్లను సవరించడానికి సంకల్పించామని ఆయన తెలిపారు.

ఈ విషయమై వివిధ శాఖల అధికారులు తిరిగి సమావేశమై తుది నిర్ణయాన్ని తీసుకునే లోగా ఈ ప్రతిపాదనలను సమగ్రంగాపరిశీలించగలరని ఆయన తెలిపారు.

హైదరాబాద్‌లో సాంస్కృతిక మహాసభలు

జనవరి 31 నుండి ఫిబ్రవరి 2 వరకు జరగనున్నట్లు ప్రకటన

హైదరాబాద్ డిసెంబరు 29

హైదరాబాదులో 1965 జనవరి 31 నుండి ఫిబ్రవరి 2 వ తేదీవరకు మూడు రోజులపాటు సాంస్కృతిక మహాసభ జరుగుతుందని రాష్ట్ర సంస్కృతీ వ్యవహారాలమంత్రి శ్రీ యం ఆర్ అప్పారావు నేడిక్కడ పత్రికలవారితో చెప్పారు. దేశంలో ఇలాంటి మహాసభ జరగడం ఇదే ప్రథమమని అందువల్ల దీనికి ప్రారంభోత్సవం జరపడానికి ఉపరాష్ట్రపతి శ్రీ జాకిర్ హుస్సేన్‌ను కోరామని ఆయన చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలోని సాంస్కృతిక వ్యవహారాలకు సంబంధించిన మంత్రులూ అన్ని అకాడమీల అధ్యక్షులూ పురాతత్వ పరిశోధనశాఖల డైరెక్టర్లూ సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులందరూ ఈ మహాసభలో పాల్గొంటారని ఆయన అన్నారు.

ఈ మహాసభ ఇతరవిషయాలన్నీ చర్చించి సాంస్కృతిక వ్యవహారాలను చూచే నిమిత్తం రాష్ట్ర స్థాయిలో ఒక కమిటీని ఎన్నుకోగలదని ఆయన చెప్పారు. ఆర్ట్ గ్యాలరీలు మ్యూజియంలు థియేటరు సాహిత్య ప్రచురణ, నృత్యం నాటకం సంగీతం ఇత్యాది కార్యక్రమాలను ఈ కమిటీ నిర్వహిస్తుందని ఆయన అన్నారు.

నాలవ ప్రణాళికా కాలంలో పట్టణప్రాంతాలలో గ్రామాలలోనూ సాంస్కృతిక కార్యక్రమాల అభివృద్ధికి ఆర్టు గ్యాలరీలు థియేటర్ల నిర్మాణం మున్నగు పథకాలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు.

ఫిలిం పరిశ్రమకు ప్రభుత్వ సాయం

మార్చి నెలాఖరు వరకు దరఖాస్తుల స్వీకారం

హైదరాబాద్ డిసెంబరు 29

రాష్ట్రంలో ఫిలిం పరిశ్రమ అభివృద్ధికి ఉద్దేశించిన పథకంక్రింద ప్రభుత్వ సహాయానికై మార్చి నెల చివరవరకూ ప్రభుత్వం ఫిలిం పరిశ్రమదారులవద్ద నుండి దరఖాస్తులను స్వీకరిస్తుందని నేడిక్కడ తెలుస్తున్నది.

1964 లో హైదరాబాద్‌లో నిర్మించిన చిత్రాలలో ఉత్తమ చిత్రాల అవార్డులకుకూడా ఇదే సమయంవరకు దరఖాస్తులను తీసుకుంటారు.

ఆంధ్రరాష్ట్రానికి చిత్ర నిర్మాతలను ఆకర్షించేందుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం ఇవ్వాలని ఈ సంవత్సరం జనవరి 2 వ తేదీన నిర్ణయించిన విషయం పాఠకులకు విదితమే.

ప్రస్తుతం ఈ పథకం నిబంధనలకు తుది రూపం యిచ్చారు. వీటిని ఈ వారం ప్రకటిస్తారని భావిస్తున్నారు.

నగర కార్పొరేషన్‌కు కలెక్టరు వారంటు

బకాయిలను చెల్లించనందుకు

హైదరాబాద్ డిసెంబరు 28

1959 1961 సంవత్సరాలమధ్య చౌకడిపోలద్వారా ఆహారధాన్యాలను అమ్మినందుకు కార్పొరేషన్ చెల్లించవలసిన బకాయి రూ॥ 4 లక్షల 50 వేలను వెంటనే చెల్లించవలసిందిగా హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు హైదరాబాద్ కలెక్టరు వారంట్ జారీ చేశారు. కలెక్టరు జారీచేసిన ఈ వారంట్‌పై రివెన్యూమంత్రి నుండి కార్పొరేషన్ స్టే ఆర్డరు పొందిందని మేయర్ శ్యామరావు ప్రకటించారు.

రాష్ట్రంలో సాలీనా 5 చక్కెర ఫ్యాక్టరీలు

నెలకొల్ప నున్నట్లు రాష్ట్ర మంత్రి ప్రకటన

హైదరాబాద్ డిసెంబరు 29

ఒక టన్ను ఉత్పాదక శక్తిగల పంచదార ఫ్యాక్టరీలను సాలీనా ఐదు చొప్పున రాష్ట్రంలో నెలకొల్ప నున్నట్లు రాష్ట్రమంత్రి శ్రీయం ఆర్ అప్పారావు నేడిక్కడ ఒక పత్రికా విలేకరుల సమావేశంలో చెప్పారు.

రాష్ట్రంలో ఇలాంటి ఫ్యాక్టరీలు చాలా ప్రయోజనకరమైనవని రుజువైనవని కూడా ఆయన అన్నారు.

మద్యనిషేధ సమస్యపై ముఖ్యమంత్రుల సభ?

టేక్‌చంద్ కమిటీ నివేదిక పరిశీలనకు కాంగ్రెసు అధ్యక్షులు ఏర్పాటుచేస్తారని వార్త

హైదరాబాద్ డిసెంబరు 29

మద్యపాన నిషేధంపై టేక్‌చంద్ కమిటీ సమర్పించిన నివేదికను పరిశీలించడానికి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకామరాజ్ జనవరి ఫిబ్రవరిమాసాల్లో ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తున్నది.

టేక్‌చంద్ కమిటీ సిఫారసులలో ముఖ్యంగా ఆల్కహాల్ భాగం తక్కువగా వున్న మద్యాన్ని విక్రయించాలన్న విషయాన్ని ఈ సమావేశం పరిశీలించగలదని తెలుస్తున్నదని రాష్ట్ర మద్యనిషేధశాఖమంత్రి శ్రీ ఎం ఆర్ అప్పారావు నేడిక్కడ పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ తానుఇటీవల కాంగ్రెస్ అధ్యక్షుని కలుసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశాన్ని జరపాలని సూచించినట్లు చెప్పారు.

క్రమంగా మద్యనిషేధం అమలు జరపడమే ప్రభుత్వ విధానమని ప్రస్తుత రాష్ట్రంలో ఒక భాగంలో మద్య నిషేధం అమలులో ఉండడం మరో ప్రాంతంలో అమలులో లేకపోవడం తప్పిదమేమీ కాదని ఆయన అన్నారు. ఈ విధానాన్ని రాష్ట్రంలో ఇక ముందుకూడా కొనసాగించడంలో దోషమేమీ లేదనికూడా చెప్పారు.

సారాయి ఉత్పత్తికి హైదరాబాద్‌వద్ద ఒక ఫ్యాక్టరీని స్థాపించడానికి లైసెన్సు మంజూరు చేసినటు చెప్పారు.

ఆంధ్ర స్టేట్ చెస్ పోటీ ఫలితాలు

విజయవాడ డిసెంబరు 28

ఆంధ్ర స్టేట్ చెస్ అసోసియేషన్ తరపున ఈ నెల 27 వ తేదీ నుండి ఇక్కడ జింఖానా క్లబ్బులో జరుగుతున్న చదరంగపు పోటీలలో రాష్ట్రంలోని ప్రముఖ ఆటగాండ్రు 16 గురు పాల్గొన్నారు.

నేటి సాయంత్రం నాలుగు గంటల వరకు నాలుగు రౌండ్లు పూర్తి అయ్యాయి. ఈక్రింది విధంగా ఆటలను ఆయా ఆటగాండ్రు గెలిచారు.

ఎస్ రామారావు 4 వి.వి శాస్త్రి 4 వి జి. కె మూర్తి 3 ఆర్ వి ఎస్ మూర్తి 3 సి ఆర్ శాస్త్రి 2 1/2 టి సీతారామయ్య 2 1/2 జి. ఎస్ దీక్షిత్ 2 1/2 జి కుటుంబరావు 2 1/2 డి వెంకయ్య 2 రెంటాల సుబ్రహ్మణ్యం 2 సి. వి. జి కె మూర్తి 2 సి. రామమూర్తి 1 సి ఎస్ కామేశ్వరరావు 1 కె వి వెంకయ్య 0 సి తిలక్ 0

గ్రామీణ ప్రజలపట్ల డాక్టర్ల బాధ్యత

అఖిలభారత వైద్యసభలో ముఖ్యమంత్రి హితవు

కాకినాడ డిసెంబరు 28

దేశ జనాభాలో నూటికి 80 మంది జీవిస్తున్న గ్రామీణ ప్రాంతాలలో వైద్యావసరాలను తీర్చవలసిన బాధ్యత డాక్టర్లపై గలదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ 40 వ అఖిల భారత వైద్య మహాసభను ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు.

గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళడానికి డాక్టర్లు సాధారణంగా నిరాకరిస్తున్నారని ఈ విషయంలో డాక్టరు తమ మనస్సు మార్చుకోవలసి వుందని ఆయన అన్నారు.

జాతీయాదాయానికి ప్రధానంగా ఆధారభూతమవుతున్న గ్రామీణ ప్రాంతాలలో వైద్యావసరాలను తీర్చవలసిన విద్యుక్తధర్మం డాక్టర్లపైన లేదా అని ఆయన ప్రశ్నించారు.

సీతానగరం రైలు ప్రమాదంలో 49 మందికి గాయాలు

మద్రాసు డిసెంబరు 29

విజయవాడ సమీపంలోని సీతానగరం దగ్గర నిన్న సంభవించిన రైలు ప్రమాదంలో 49 మంది ప్రయాణీకులు గాయపడ్డారని నేడిక్కడ అధికారరీత్యా ప్రకటించారు. వారందరికీ వెంటనే ప్రథమ చికిత్స జరిపించారు. గాయపడిన ప్రయాణీకులు అదే రైలుబండిలో తమ ప్రయాణాన్ని కొనసాగించారు.

సంయుక్త సోషలిస్టు పార్టీలో చీలిక

న్యూఢిల్లీ డిసెంబరు 28

సంయుక్త సోషలిస్టు పార్టీలో పొడచూపిన చీలిక తీవ్ర తరమైన సోషలిస్టుపార్టీ ప్రజా సోషలిస్టు పార్టీ ప్రాతిపదికపై సంఘటిత పడలేదని సోషలిజాన్ని విజయంగా కోరుతూ కాంగ్రెసును గద్దె దింపాలని కోరే వర్గానికి కాంగ్రెసును సహించే వర్గానికి మధ్య ఇప్పుడు చీలిక పొడసూపు తున్నదని వివరిస్తూ బీహారు శాసన సభలోని సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యులిద్దరు నేడొక ప్రకటన చేశారు.

నైజీరియాలో ఉద్రిక్తపరిస్థితి

లాగోస్ డిసెంబరు 29

నైజీరియాలో రేపు జనరల్ ఎన్నికలు జరుగబోతున్నవి.

ఈ ఎన్నికలను వాయిదా వేయాలని కొన్ని రాజకీయపక్షాలు గట్టిగా కోరుతున్నాయి. ఎన్నికలను అనుకొన్నప్రకారం జరపవలసిందేనని ప్రభుత్వం పట్టుదలగావుంది. దానితో దేశమంతటా పరిస్థితి ఉద్రిక్తతగా తయారైంది.

సాయుధ బలాలు పోలీసులు వీధులలో పహరా తిరుగుతున్నారు.

ఎన్నికలను వాయిదా వేయాలని కోరుతున్న కార్మిక సంఘాలవారు బైకాయింపు సమ్మె జరుపవలసిందిగా పిలుపు యిచ్చారు.

నైజీరియాలోని అనేక ప్రాంతాలలో పోలింగ్ కేంద్రాలు తగులబెడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.

పోర్చుగీసు గినీలో విమోచన దళాల ముందంజ

డాకార్ డిసెంబరు 28

48 మంది పోర్చుగీసు సైనికులను పోర్చుగీసు గినీ విమోచన దళాలు చంపివేసినట్లు నేడిక్కడ ప్రకటన వెలువడింది.

బిరోవద ఒక విమానాశ్రయాన్ని కూడా విమోచన దళాలు ధ్వంసం చేసినట్లు ఆ ప్రకటనలో ఉంది.

జకార్తాలో అధిక ధరల నిరసన ప్రదర్శన

ఆర్థిక మంత్రి రాజీనామా ఇవ్వాలని డిమాండ్

జకార్తా డిసెంబరు 29

ఇండొనీషియా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన గల యువజన మహిళా సంఘాలకు చెందిన 3 వేల మంది నేడిక్కడ అధిక ధరలకు నిరసనగా పెద్ద ప్రదర్శన జరిపారు.

వాణిజ్య మంత్రిత్వ కార్యాలయం ముందు ఆ ప్రదర్శన జరిగింది. వాణిజ్యమంత్రి ఆడమ్ మాలిక్ రాజీనామా ఇవ్వాలని ప్రదర్శకులు నినాదాలు చేశారు. ప్రభుత్వం నిత్య జీవితావసర వస్తువుల ధరలను తగ్గించాలని వారు డిమాండ్ చేశారు.

ఈ నినాదాలతోపాటు వారు అమెరికన్ వ్యతిరేక మలేషియన్ వ్యతిరేక నినాదాలు కూడా చేశారు.

ఆర్థిక అవినీతిపరులను చట్టా వ్యాపారులను శిక్షించాలి అని నినదించారు.

హైదరాబాద్ సింథటిక్ ఔషధాల ఫ్యాక్టరీ నిర్మాణంలో జాప్యం

కేంద్ర ప్రభుత్వశాఖల మధ్య సమన్వయం లోపించిన కారణంగా జూలైలో ప్రారంభం

హైదరాబాదు డిసెంబరు 29

హైదరాబాద్ సమీపంలో సోవియట్ సహాయంతో రు 20 కోట్ల వ్యయంతో నెలకొల్ప బడుచున్న సింథటిక్ ఔషధాల ఫ్యాక్టరీ ప్రథమ దశ వచ్చే జూలై నాటికి ఉత్పత్తి ప్రారంభించగలదని నేడిక్కడ తెలుస్తున్నది.

ఈ ఫ్యాక్టరీ ఈ ఏడాది ఆఖరుకే ఉత్పత్తి ప్రారంభించగలదని ప్రథమంలో భావించారు. అయితే కొన్ని రకాల పరికరాలకోసం భారత ప్రభుత్వం ఆర్డరు ఇవ్వడంలో జాగుచేసిన ఫలితంగా అనుకొనిన ప్రకారం కార్యక్రమ నిర్వహణకు అవకాశం లేకుండా పోయిందని తెలుస్తున్నది.

సోవియట్ ప్రభుత్వానికి సంబంధించినంతవరకు ఒప్పంద ప్రకారం తనవంతు కార్యక్రమాన్ని జయప్రదంగా పూర్తిచేసింది.

ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి అవసరమైన మొత్తం యంత్ర పరికరాలలో నూటికి 80 వంతుల పరికరాలను సోవియట్ ప్రభుత్వం ఇదివరకే సప్లయి చేసింది. అయితే సివిల్ కార్యక్రమాల నిర్వహణ విషయంలో భారత ప్రభుత్వ జాప్యంవల్ల ఈ యంత్ర సామాగ్రిని నిల్వ వుంచవలసివచ్చిందని తెలుస్తున్నది.

ఈ ఫ్యాక్టరీకి అవసరమైన సాంకేతిక నిపుణులకు సంబంధించినంతవరకూ భారతీయ సాంకేతికుల తొలిజట్టుకు ఇదివరకే సోవియట్‌లో శిక్షణ పూర్తిఅయింది. మరొకజట్టు ఇప్పటికే సోవియట్‌లో శిక్షణ పొందుతున్నది. ఇంకో రెండు మాసాలలోనే మూడవ జట్టు కూడా రష్యా వెళ్ళనున్నది.

సివిల్ పనుల్లో నిర్మాణంలోను ఫ్యాక్టరీ నిర్మాణానికి అవసరమైన ఉపపరికరాలకు ఆర్డరు ఇవ్వడంలోను విపరీతమైన ఆలస్యం జరగడానికి కారణం కేంద్ర ప్రభుత్వ ఆయా శాఖల మధ్య సహకార సమన్వయాలు లోపించడమేనని భావిస్తున్నారు.

చైనా నిర్మించిన కాఠ్మండూ-కొడారి రహదారి

నేపాల్ ప్రధాని ప్రశంస

లాసా టిబెట్ డిసెంబరు 28

చైనా నిర్మించిన 114 కిలో మీటర్ల పొడవుగల కాఠ్మండూ కొడారి రహదారి నిర్మాణం చైనా నేపాల్ స్నేహ సంబంధాల చరిత్రలో నూతన అధ్యాయాన్ని ప్రారంభించిందని నేపాల్ ప్రధాని డా తులసిగిరి అన్నారు.

సరిహద్దు పట్టణమైన లాసాలో తన గౌరవార్థం ఏర్పాటు చేయబడిన విందు సందర్భంలో ప్రసంగిస్తూ ఈ రహదారిపై ప్రయాణించ గలిగినందులకు తానెంతో సంతోషిస్తున్నానని ఈతవకతో తనకు అత్యంత సన్నిహిత సంబంధాలు కలవని ఆయన చెప్పారు.

నాగభూమిలో యుద్ధవిరమణ పొడిగింపు

కోహిమా డిసెంబరు 29

నాగ భూమిలో యుద్ధ విరమణ ఫిబ్రవరి నెల 6 వ తేదీ వరకూ పొడిగించబడింది.

దీనిని ఇలా పొడిగించడం ఇది మూడవ పర్యాయం క్రితం వారి పొడిగించిన కాలవ్యవధి ఒక మాసం జనవరి 6 వ తేదీతో ముగుస్తుంది. నేడు భారత ప్రభుత్వ ప్రతినిధులకూ, అజ్ఞాత నాగ నాయకులకూ మధ్య చెడిమావద్ద సాగిన సమావేశంలో ఈ నిర్ణయం చేశారు.

ఢిల్లీ మున్సిపల్ కార్మిక సమ్మె విరమణ

న్యూఢిల్లీ డిసెంబరు 29

గడచిన ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న ఢిల్లీ మున్సిపల్ కార్మికులు నేడు తమ పోరాటాన్ని విరమించారు. వారు రేపు తిరిగి పనులలో చేరుతారు.

ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెసు పక్ష నాయకుడు శ్రీ బ్రిజ్ మోహన్ చేసిన విజ్ఞప్తిని పాటించి ఢిల్లీ మున్సిపల్ కార్మిక సంఘం సమ్మెను విరమించడానికి నిర్ణయించింది.

పారిశ్రామిక విప్లవం జవహర్‌లాల్ నెహ్రూ

కేంద్రమంత్రి వివరణ

కలకత్తా డిసెంబరు 28

భారతదేశంలోని పారిశ్రామిక వ్యవస్థలో పబ్లిక్‌రంగం సహకారరంగం ప్రముఖస్థానం సంపాదించగలిగితేనే 1948 లో ప్రారంభమైన పారిశ్రామిక విప్లవం సార్థకమవుతుందని కేంద్ర పరిశ్రమల భారీ ఇంజనీరింగ్ శాఖ మంత్రి శ్రీ టి యన్ సింగ్ నేడిక్కడ 'పారిశ్రామిక విప్లవం : నెహ్రూ' అన్న అంశంపై మాట్లాడుతూ వక్కాణించారు.

ధనికులు మరింత ధనికులు కావటం నెహ్రూకు నచ్చే విషయం కాదని కొందరు వ్యక్తుల చేతులలో సంపద కేంద్రీకృతం కారాదనే ఆయన కోరుకుంటుండేవారని శ్రీ టి ఎన్ సింగ్ వివరించారు.

రామేశ్వరంవద్ద విమానాల సహాయక చర్యల సమాప్తి

మదురై డిసెంబరు 28

రామేశ్వరంవద్ద భారత వైమానిక దళంలోని విమానాలు నిర్వహిస్తున్న సహాయక కార్యక్రమాలు పూర్తి కావచ్చినందున వాటి నన్నిటిని ఉపసంహరించటం జరుగుతుందని వైమానికదళ పౌర సమాచార శాఖాధిపతి స్క్వాడ్రన్ నాయకుడు శ్రీ ఎన్ ఆర్ వర్మ నేడిక్కడ ప్రకటించారు.

ధనుష్కోటిలోను రామేశ్వరంలోను తుఫాను జలాల మధ్య చిక్కుకొన్న వేలాది జనానికి ఆహార పదార్థాలు, మందులు, మంచి నీరు అందించటంలోను తదితర సహాయ కార్యక్రమాలలోను భారత నౌకాదళానికి చెందిన డకోటాలు హెలికాప్టర్లు తదితర తేలికరకం రవాణా విమానాలు పాల్గొన్నాయి.

ఇక్కడ చిక్కుబడిన జనాన్ని సురక్షిత ప్రాంతాలకు చేర్చటం పూర్తికావచ్చినందున ఈ విమానాలు నిర్వహించే సహాయ కార్యక్రమాలు పరిసమాప్తమయ్యాయి. అందుచేత వాటిని ఉపసంహరించివేసి తిరిగి ఆయా నిర్దిష్ట స్థలాలకు పంపివేయటం జరుగుతుంది.

సింహళం ఉప్పెన బాధితులకు రష్యా రెడ్‌క్రాస్ సహాయం

మాస్కో డిసెంబరు 29

ఉప్పెనవల్ల సింహళంలో కష్టనష్టాలు పొందినవారి సహాయార్థం సోవియట్ యూనియన్ రెడ్‌క్రాస్‌సంస్థ మందులను ఆహారపదార్థాలను వస్త్రాలను ఓడలలో పంపుతున్నట్లు టాస్ వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

శ్రీ కరణ్‌సింగ్ సంతాప సందేశం

5 వేలు తుఫాను బాధితులకు విరాళం

న్యూఢిల్లీ డిసెంబరు 29

ధనుష్కోటివద్ద సంభవించిన తుఫాను బీభత్సంలో అసువులు బాసిన వారిపట్ల జరిగిన అపార నష్టంపట్ల తన గాఢ సంతాపాన్ని వ్యక్తపరుస్తూ తుఫాను బాధితులకు తన సానుభూతిని తెలియజేయవలసిందని జమ్ము-కాశ్మీర్ రాష్ట్ర సదర్ ఇ రియాసత్ శ్రీ కరణ్ సింగ్ మద్రాసు గవర్నర్‌కు వేరొక సందేశాన్ని పంపారు.

తుఫాను బాధితుల సహాయనిధికి 5 వేల రూపాయలను విరాళంగాకూడా పంపించారు.

మైసూరు ప్రభుత్వం విరాళం

రామేశ్వరం దీవి తుఫానుబాధితుల సహాయనిమిత్తం నేడు మైసూరు ప్రభుత్వం పదివేల రూపాయలను మంజూరు చేసింది.

ఈ పదివేల రూపాయలను మద్రాసు ప్రభుత్వం ఏర్పాటుచేసిన తుఫాను బాధితుల సహాయనిధికి పంపించటం జరుగుతుంది.

ధనుష్కోటివద్ద రామేశ్వరంవద్ద తుఫాను బీభత్సంలో మరణించిన వారిపట్ల సంతాపం వ్యక్తంచేస్తూ వెల్లూరు పురపాలక సంఘం నేడొక తీర్మానం చేసింది.

కరీంనగర్ జిల్లా కోరుట్ల చేనేత సహకార సంఘం, కార్యవర్గ ఎన్నికలు ఇటీవల జరిగాయి. శ్రీ యెక్కల్‌దేవి లక్ష్మణ హరిదాసు గారు అధ్యక్షుడుగా 11 మందిగల కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది.

ఇటలీ కొత్త అధ్యక్షుని పదవీస్వీకారం

శాంతికోసం పాటుబడతానని పార్లమెంటులో సారగాత్ శపథం

రోమ్ డిసెంబరు 29

సోషల్ డెమొక్రటిక్‌పార్టీ నాయకుడు ఇటలీ విదేశాంగమంత్రి సారగాత్ ఇటలీ అధ్యక్షుడుగా నిన్న ఎన్నికయ్యారు.

ఆయన నేడు పదవీస్వీకారం చేసినంతనే, ఒక ప్రకటన చేస్తూ శాంతి రక్షణకు స్వేచ్ఛా సంస్థల సుస్థిరతకు సామాజిక న్యాయం కోసం తాను పాటుబడతానని హామీ యిచ్చారు.

క్రమబద్ధమైన నిరాయుధీకరణను సాధించడం అంతర్జాతీయ అవగాహనను సహనభావాన్ని పెంపొందించడం రాజకీయంగాను ఆర్థికంగాను యూరప్ దేశాలను సమైక్యపర్చటం ముఖ్యమని ఆయన తన ప్రకటనలో వక్కాణించారు.

ఆయన నేడు పార్లమెంటు ఉభయ సభల సమావేశానికి రాగానే 900 మంది సభ్యులు లేచి నిలబడి హర్షధ్వానాలు చేస్తూ స్వాగతమిచ్చారు. ఆయన పార్లమెంటు ఉభయ సభల సమావేశంలో పదవీ స్వీకారం చేశారు.

తొలి వార్త

రోమ్ డిసెంబరు 28

సోషలిస్ట్ డెమొక్రటిక్ పార్టీ నాయకుడు, విదేశాంగ మంత్రి గ్వీసెప్పి సారగాత్ (66) నేడు ఇటలీ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.

ఈయన ఈ పదవిలో 7 సంవత్సరాలు ఉంటారు. ఈ పదవికి గత 13 రోజుల్లో 20 సార్లు ఎన్నిక జరిగినప్పటికీ పార్లమెంటు అధ్యక్షుని ఎన్నుకోలేకపోయింది.

అయితే కమ్యూనిస్టులు నెన్నీ సోషలిస్టులు సారగాత్‌ను బలపరచడంతో అధ్యక్షుని ఎన్నికలో ఏర్పడిన ప్రతిష్టంభన తొలగిపోయింది. 21 వ దఫా జరిగిన ఎన్నికలో సారగాత్ గెలుపొందారు.

ఇటలీ అధ్యక్షునిగా సారగాత్ ఎన్నికైనట్లు నేటిరాత్రి ప్రకటించారు.

అధ్యక్ష పదవికి 21వ దఫా ఎన్నికముగియగానే పార్లమెంటు అధ్యక్షుడు బ్రూనెట్టో బుసియరెల్లి దూసీ సారగాత్‌ను అధ్యక్షునిగా ప్రకటించారు. మొత్తం 927 ఓట్లలో 646 ఓట్లు సారగాత్‌కు అనుకూలంగా వచ్చాయి.

ధనుష్కోటి తుఫాను బాధితులపునరావాస సౌకర్యాలు

కోటిరూపాయల ఖర్చవుతుందని శ్రీ భక్తవత్సలం ప్రకటన

మధురై డిసెంబరు 29

ధనుష్కోటివద్ద సంభవించిన తుఫాను ఉప్పెన బీభత్సంలో ముఖ్యంగా జాలరులకు అపార నష్టం కలిగిందని వారి పునరావాససౌకర్యాలకు కనీసం 65 లక్షల రూపాయలవరకు అవుతుందని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఎమ్ భక్తవత్సలం నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

వీరికి వెంటనే పునరావాస సౌకర్యాలు కల్పించవలసివుంది అన్నారు.

వీరుగాక ఇతర తుఫాను బాధితులకు వెంటనే పునరావాస సౌకర్యాలు ఏర్పాటు చేయటానికి మరో 35 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని చెప్పారు.

వారింకా ఈ వివరాలు తెలిపారు:

రామేశ్వర వద్ద సత్రంలోను దేవాలయంలోను తలదాచు కొంటున్న నిరాశ్రయులైన సుమారు 1000 మంది తుఫాను బాధితులకు ప్రతిదినం భోజన సదుపాయాలు ఏర్పాటు చేయటం జరుగుతున్నది ప్రభుత్వ అధికారులకు దేవస్థాన అధికారులకు ఆహార పదార్థాలు సక్రమంగా అందటంలేదని వారు ఫిర్యాదులు చేశారు. వారికి ఒక నెలవరకు 5 వేల రూపాయల విలువజేసే ఆహార పదార్థాలు సప్లయి చేయటానికి రామనాథపురం దేవస్థాన వారు అంగీకరించారు.

రామేశ్వరం దీవిలో బియ్యానికిగాని అత్యవసర ఆహారపదార్థాలకుగాని కొరతలేదు. ఈ వారంకూడా వేయి రూపాయల విలువజేసే ఆహారపదార్థాలు అక్కడకు పంపటం జరిగింది.

మండపంవద్ద జరుగుతున్న సహాయ కార్యక్రమాలగురించి శ్రీ భక్తవత్సలం తెలుపుతూ మండపంవద్ద ఏర్పాటు చేసిన శిబిరాలలో సుమారు 1600 మంది వుంటున్నారని వారికి ప్రతిదినం ఆహార పదార్థాలు అందజేయబడుతున్నాయని, బట్టలు సప్లయిచేయటం జరిగిందని చెప్పారు.

తుఫాను కారణంగా రామనాథపురం జిల్లాలో అనేక చెరువులకు గండుపడ్డాయి. పంటలకు వర్షాధార మొక్కలకే మారం అని అన్నారు.

రామనాథపురం పట్టణంలో సుమారు 1800 మంది సహాయక కేంద్రాలలో గలరని వారికి ఆహారపదార్థాలు సప్లయి చేయటం జరుగుతున్నదని వీరు తెలియజేశారు.

రామేశ్వరం దీవిలో సుమారు 350 మంది మరణించి వుండవచ్చునని 300 మంది మరణించారని అధికారులు తెలుపుతున్నారని శ్రీ భక్తవత్సలం అన్నారు.

ఈ సంఖ్యలో రైలు ప్రమాదం కారణంగా సముద్రంలో కొట్టుకొనిపోయిన 115 మంది కూడా గలరని తెలిపారు.

మొత్తం మీద ఇక్కడ మృతి చెందిన వారు 350 వరకువుండవచ్చునని చెప్పారు.

మద్రాసు ప్రభుత్వం ప్రభుత్వం ఏర్పాటు చేసిన తుఫాను బాధితుల సహాయ నిధికి విరివిగా విరాళాలు ఇవ్వవలసిందిగా వీరు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మధుర మిల్స్‌వారు నేడు 10 వేల రూపాయలను విరాళం యిచ్చారు.

మధురైలోని కెనరా బ్యాంకువారుకూడా మరో పదివేల రూపాయలను తుఫానుబాధితుల సహాయనిధికి విరాళం ఇచ్చారు. రోటరీ క్లబ్ (మధురై) వారు వెయ్యి రూపాయల విరాళం ఇచ్చారు.

ధనుష్కోటి మృతులపట్ల సంతాపం

గత బుధవారం వచ్చిన తుఫాన్ సముద్రపు అలల దెబ్బకు గురయి మరణించిన వారిపట్ల గాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ ఐ ఎన్ టి యు సి 15 వ మహాసభ విషయ నిర్ణాయక సభ ఒక తీర్మానం ఆమోదించింది.

తుఫాన్‌రాగల ప్రమాదం గురించి ముందుగా వాతావరణ పరిశీలకులు హెచ్చరించే అవకాశమున్నప్పటికీ ఇంత పెద్దనష్టం ఎందుకు జరిగిందో ప్రభుత్వం విచారణ జరపాలని ఆ తీర్మానంలో కోరారు.

నెహ్రూ స్మారకనిధికి ఐయన్‌టియుసి విజ్ఞప్తి

హైదరాబాద్ డిసెంబరు 30

నెహ్రూ స్మారకనిధికి విరివిగా విరాళాలు యిమ్మనికోరుతూ విషయనిర్ణాయకసభ మరొక తీర్మానం చేసింది.

ఈతీర్మానాన్ని శ్రీకందూభాయి దేశాయిప్రతిపాదిస్తూ ప్రపంచప్రముఖ నాయకులలో నెహ్రూ ఒకరన్నారు. జాతీయ సెలవుదినాల్లో కార్మికులు పనిచేసి తద్వారా వచ్చిన వేతనాలను నెహ్రూ స్మారకనిధికి ఇవ్వాలని కోరారు.

తీర్మానాన్ని డాక్టర్ జి. యస్ మేల్కోటే బలపరుస్తూ ప్రపంచశాంతికోసం మానవాభ్యుదయానికి నెహ్రూ చేసిన కృషిని ప్రపంచ నాయకులంతా గుర్తించి, శ్లాఘించారని మన జాతి భవిష్యత్‌లో మనగలాలంటే నెహ్రూ రూపొందించిన మార్గాన్ని అనుసరించాలని చెప్పారు.

అంబేకర్ స్మారకనిధికి కూడా విరివిగా విరాళాలు ఇవ్వవలసిందని కార్మికవర్గానికి విజ్ఞప్తి చేసే మరో తీర్మానాన్నికూడా విషయ నిర్ణాయకసభ రూపొందించింది.

ఐ యన్ టి. యు. సి మాజీ అధ్యక్షుడు నిర్మాతలలో ఒకరు అయిన అంబేకర్ స్మారక చిహ్నాన్నినెలకొల్పడానికి కార్యనిర్వాహకవర్గం తగుపథకం రూపొందించాలని ఆ తీర్మానం అభ్యర్థించుకొంది.

నెహ్రూమృతికి సంతాపం

వలసదాస్యపు చెరనుండి బయటపడుతున్న దేశాలన్నింటికి నెహ్రూ ఒక ఆశాజ్యోతిఅని నెహ్రూ మృతికి సంతాపం వెల్లడిస్తూ ఆమోదించే తీర్మానంలో పేర్కొన్నారు.

కైరో సభ, చైనా సూచనలకు మాస్కో రేడియో సమర్థన

నిరాయుధీకరణ, అణ్వాస్త్ర నిషేధ సమస్యలు చర్చకు శిఖరాగ్రసభ అవసరమని వివరణ

టోకియో డిసెంబరు 28

అణ్వాస్త్రాలన్నింటిపైన నిషేధం విధించే విషయం చర్చించడానికి ప్రపంచ రాజ్యాల శిఖరాగ్రసభ జరగాలంటూ చైనా ప్రజారిపబ్లిక్ చేసిన ప్రతిపాదనను మాస్కో రేడియో నేడు బలపర్చింది.

జపాను భాషలో ప్రసారంచేస్తూ ఆ రేడియో యిలా పేర్కొన్నది :

కైరోలో జరిగిన అలీన రాజ్యాలసభ సూచించిన విధంగా ప్రస్తుత పరిస్థితులలో ప్రపంచ నిరాయుధీకరణ మహాసభ జరపడం ఉచితంగా వుంటుంది.

అణ్వాస్త్రాలన్నింటిని నిషేధించేవిషయమై చర్చించేందుకు ప్రపంచ శిఖరాగ్ర సభ జరగాలంటూ చైనా చేసిన ప్రతిపాదనను కూడా బలపరచవలసి ఉంటుంది.

సోవియట్ యూనియన్ అనేక పర్యాయాలు స్పష్టం చేసినదానికి చైనా ప్రతిపాదన అనుగుణంగా వున్నదని కూడా ఆ రేడియో పేర్కొన్నది.

ఊథాంట్ సంతాప సందేశం

న్యూయార్క్ డిసెంబరు 28

భారత సింహళ దేశాలలో తుఫాను ఉప్పెనలవల్ల కలిగిన అపార నష్టానికి ఐక్యరాజ్యసమితి ప్రధానకార్యదర్శి ఊథాంట్ సంతాపాన్ని వ్యక్తంచేస్తూ భారత విదేశాంగశాఖ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్‌కు సింహళ ప్రధాన మంత్రి శ్రీమతి సిరిమావో బండార నాయకేకు సందేశాలు పంపించారు.

పడమర బాపట్లలో కలరా: ఇద్దరి మృతి

పడమరబాపట్ల డిసెంబరు 30

గుంటూరుజిల్లా పడమర బాపట్ల పంచాయతీలో కలరావ్యాధి ఈనెల 20 వ తేదీన ప్రారంభమైంది. కొత్తపాలెం వెదుళ్ళపల్లిలో వ్యాధి తగిలినవారి సంఖ్య ఆరు చనిపోయిన వారు ఇద్దరు. 21 వతేదీ వేటపాలెం బ్లాక్ డవలప్‌మెంటు ఆఫీసరుకు, హెల్తు ఆఫీసరుకు తెలియపరచగా 22 వ తేదీన హెల్తు ఆఫీసరు డాక్టర్లు మొత్తం 5 రోజులు వచ్చి వెదుళ్ళపల్లి కొత్తపాలెం పోతున్న ప్రజలకు 12వందల మందికిపైగా ఇంజక్షన్లు చేశారు.

తంజావూరుజిల్లా తాలూకాలో తుపాను బీభత్సం

600 పాకలు, 20 పడవలు నాశనం

తంజావూరు డిసెంబరు 28

ఇటీవల ధనుష్కోటి వద్ద సంభవించిన తుపాను సందర్భంలో తంజావూరు జిల్లాలోని సముద్ర తీర తాలూకా అయిన పుత్తుకొట్టయి అనరాయనేంలలోకూడా సుమారు 600 పాకలు పూర్తిగా ఎగిరిపోవటంగాని నాశనం కావటంగాని జరిగిందని తంజావూరు జిల్లా కలెక్టర్ నేడు తెలిపారు.

ఈ సందర్భంలో ఇరవైపైగా జాలర్ల పడవలు నష్టపోవటం జరిగిందని 32 వేల రూపాయల విలువజేసే వలలు పాడయిపోయాయని వీరు తెలిపారు.

అత్యంత అధునాతన సర్వేనౌక 'దర్శక్'

విశాఖలో నిర్మాణం పూర్తయి జలప్రవేశోత్సవం

విశాఖపట్నం డిసెంబరు 82

భారతదేశంలో ప్రప్రథమంగానిర్మించబడిన సర్వే నౌక 'దర్శక్'ను నేడిక్కడ హిందూస్థాన్ నౌకాశ్రయంలో నౌకా ప్రధానోద్యోగి వైస్ అడ్మిరల్ శ్రీ బి యస్ సోమన్ ఆధ్వర్యాన జల ప్రవేశం కావించబడింది. భారతదేశంలో డీజెల్ ఎలక్ట్రిక్ ఇంజన్లతో నడిచే నౌక ఇదొక్కటే.

'దర్శక్' నౌకలో 22 మంది అధికారులు 210 మంది నావికులు ఉంటారు. భారత నౌకాదళంలోకల్లా అత్యంత అధునాతనమైనది. ఎయిర్‌కండిషన్డు చేయబడిన ప్రథమనౌక ఇదే. దీని పొడవు 320 అడుగులు వెడల్పు 44 అడుగులు మొత్తందీనిబరువు 2700టన్నులు.

కెప్టెన్ చందర్ కపూర్ ఈ నౌకకు అధిపతిగా నియమించ బడ్డారు.

ఈ జలప్రవేశోత్సవ సందర్భంలోఏర్పాటు చేయబడిన సభలో వైస్ అడ్మిరల్ బి యస్ సోమన్ ప్రసంగించారు. అంతకుముందు సభ సదులకు హిందూస్థాన్ షిప్‌యార్డు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ హెచ్ రాఘ్ స్వాగతం పలికారు.

చైనా ఆరోపణలలో వాస్తవంలేదు

భారత ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ డిసెంబరు 29

చైనా గగనసీమను భారత విమానాలు అతిక్రమించాయని పెకింగ్ చేసిన ఆరోపణలలో ఏమాత్రం వాస్తవంలేదని భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది

అవి ప్రచార ఉద్దేశంతో చేసిన ఆరోపణలు మాత్రమేననికూడ ఆ ప్రతినిధి తెలిపారు

స్పష్టంగా నిర్దేశించబడిన భారతదేశ సరిహద్దులనుదాటి వెళ్ళరాదని ఖచ్చితమైన ఆదేశాలు సంపామని ఈ ఆదేశాలను భారత విమానాలు పాటిస్తున్నామని ఆ ప్రతినిధి తెలిపారు

భారత చైనా సరిహద్దు పొడవునా ఉద్రిక్తతను పెంచటమే ఈ ఆరోపణల లక్ష్యమని ఆ ప్రతినిధి వివరించారు

రాజమండ్రిలో బాల్ బాడ్మింటన్ పోటీలు

రాజమండ్రి డిసెంబరు 29

ఆరవశేషారావు మెమోరియల్ బాల్‌బాడ్మింటన్ పోటీలు లీంకుపద్ధతిపైజరిగిన ఫైనల్స్‌లో మూడు ప్రత్యర్థి టీములను ఓడించి ఎస్ ఆర్ సి శ్రీకరనగరు ఘనవిజయం సాధించి ట్రాఫీ నిగెల్చుకున్నారు

రన్నర్స్‌గా పశ్చిమ గోదావరిజిల్లా మల్లయ్య ఫైవ్స్ వచ్చారు స్కోరు: 29 : 28 29 18

రాజమండ్రి భారత్ మోటార్స్ "ఏ" టీము మద్రాస్ కరం ఫైవ్సను 27 : 29 29 : 10 29 22 స్కోరుతో ఓడించి మూడవ స్థానం తెచ్చుకొన్నారు

ఈనెల 21 వ తేదీనుండి స్థానిక వేలూరి వారి గ్రౌండ్స్‌లో 27 వ తేదీ వరకు వారం రోజులు జరిగిన ఈ పోటీలలో వివిధప్రాంతాల నుండి 28 టీములు పాల్గొన్నాయి

కమిటీ అధ్యక్షులు శ్రీ వేలూరి వెంకట్రామయ్య అధ్యక్షతను జరిగిన సభలో పోటీలు నిర్వహించిన స్థానికభారత మోటార్స్ వారిని క్రీడాకారులను ప్రోత్సహించిన ప్రజానీకాన్ని అభినందిస్తూ శ్రీయుతులు రామలింగ మొదలియార్ మునిసిపల్ కమిషనర్ శ్రీ ఠాకూర్ లాల్ ప్రభృతులు ప్రసంగించారు

కమీషనర్ సతీమణి శ్రీమతి విమలాఠాకూర్ లాల్ బహుమతి ప్రదానం చేశారు

శ్రీ సి సత్యనారాయణమూర్తి బహుమతీ ప్రదానం చేశారు (వి. వి.)

ఆచార్య వినోబా భావే ఆరోగ్యం సంతృప్తికరంగా వున్నదని ఆయన్ను పరీక్షించినడాక్టర్ సుశీలానయ్యర్ ప్రకటించారు

టెండరు నోటీసు

పంచాయతీ కార్యాలయం నెలిమర్ల

విశాఖపట్నం జిల్లా విజయనగరం తాలూకా నెల్లిమర్ల గ్రామ పంచాయతీలో యీ దిగువ పనులు చేయుటకుగాను తేదీ 4 1-1965 న మధ్యాహ్నము 4 గంటల వరకు సదరు పంచాయతీ కార్యనిర్వాహణాధికారిచేగాని వారి అనుమతి పొందినవారిచేగాని సీలువేయబడిన టెండర్లు సదరు ఆఫీసువద్ద తీసుకోబడి అదే రోజున హాజరుకాబడ్డిన టెండరుదారుల సమక్షములో తెరువబడును వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును

వివరము

1 ఆఫీసు బిల్డింగునకు ముందు భాగమున గోటు గోడ కాలువకట్టుటకు.

ఎస్టిమేటు మొత్తము: రు. 3000/-
ధరావత్తు: రు 150/

2 మూడు ప్రక్కల కాంపౌండువాలు కట్టుటకు.

ఎస్టిమేటు మొత్తం: రు 5000/-
ధరావత్తు: రు. 250/-

3 ఈ ఆఫీసుకు స్టేషనరీ సామానులు సప్లయి చేయుటకు

ధరావతు: రు 20/

(సం) వి సత్యనారాయణ
కార్యనిర్వహణాధికారి నెడిమర్లపంచాయతీ

టెండరు నోటీసు

కృష్ణా జిల్లా నూజివీడు తాలూకా అక్కిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ ఏరియాలో ఈ దిగువ ఉదహరించిన పని చేయుటకు సీలు వేసిన టెండర్లు ది 4-1-1965 వ తేదీ సాయంకాలం 3 గంటల వరకు అక్కిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ ఆఫీసువద్ద పంచాయతీ సర్పంచ్‌గారిచేగాని లేక వారి అధికారం పొందిన వారిచేగాని తీసుకొనబడును టెండరు దాఖలు చేయువారు ఈ దిగువ ఉదహరించిన డిపాజిట్టు ముందుగా చెల్లించవలెను టెండరు ఫారమునకు జతపర్చవలెను టెండరు ది 4 1-1965 వ తేదీ సాయంకాలం 3½ గంటలకు టెండరుదార్ల సమక్షమున తెరువబడును టెండరు షరతులు ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును

పనివివరము

రమణక్కపేట పల్లపల్లి రోడ్డు నుండి కొండూరి వెంకట వరదాచార్యులుగారి ఇంటి ముందుగా కమ్మరకుంట వరకు మట్టి రోడ్డు పోయుట

ఎస్టిమేటు మొత్తం రు 2700
చెల్లించవలసిన డిపాజిట్టు రు 135

(సం) బరమా నాగేశ్వరరావు
సర్పంచ్
అక్కిరెడ్డి గూడెం గ్రామ పంచాయతీ
28 12-64

పట్టణాలలో దేశవ్యాపితరేషనింగ్ తక్షణావసరం

వినిమయధరలసూచీల సవరణకునిపుణులకమిటీని నియమించాలని ఐ ఎస్ టి యు సి డిమాండ్

హైదరాబాద్ డిసెంబరు 30

బొంబాయి అహ్మదాబాద్‌లలో మాదిరిగా జీవనవ్యయ సూచీలలో ఉన్న లోపాలను సరిదిద్దడానికి నిపుణుల కమిటీని వెంటనే నియమించాలని జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ 15 వ మహాసభ విషయ నిర్ణయక సంఘం ఆమోదించిన తీర్మానం విజ్ఞప్తి చేస్తున్నది దేశమంతటా పట్టణ ప్రాంతాలలో రేషనింగ్ ప్రవేశపెట్టాలని ఒక తీర్మానంలో కోరారు

ఈ రోజునుండి ప్రారంభమయ్యే మహాసభ ముందుంచవలసిన తీర్మానాలకు విషయ నిర్ణయకసభ నిన్న తుదిరూపం ఇచ్చింది.

కార్మికులకు చౌక దుకాణాల ఏర్పాటు బోనసు జీవనవ్యయ సూచీల సమస్య ఉద్యోగ భద్రత కార్మికుల గృహనిర్మాణ కార్యక్రమ పథకాలు వగైరా అంశాలతో పాటు భూఖండాలపై గరిష్ఠపరిమితి ఆదాయంపై పరిమితి మేనేజింగ్ ఏజెన్సీ పద్ధతి పన్నుల ఎగవేత దొంగడబ్బువగైరా అంశాల మీద విషయ నిర్ణయకసభ తీర్మానాలను రూపొందించింది

800 మందికంటె ఎక్కువమంది పనివారున్న ప్రతి పరిశ్రమలో మేనేజిమెంటు ఖచ్చితంగా చౌకదుకాణాలు నెలకొల్పాలని నిర్దేశించుతూ వెంటనే చట్టం చేయాలని చౌక దుకాణాలు - రేషనింగ్ అనే శీర్షికతో రూపొందించిన తీర్మానం ప్రభుత్వాన్ని కోరుతోంది దేశమంతటా పట్టణాలలో రేషనింగ్ పెట్టాలనికూడా ఈ తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరారు

బోనస్ విషయంలో ప్రభుత్వం రూపొందించే బిల్లు క్రియాశీలమైనదిగా వుండాలనీ తర్వాత చిక్కులు తెచ్చిపెట్టేదిగా వుండరాదని బోనస్ సమస్యపై రూపొందించిన తీర్మానంలో పేర్కొన్నారు

బోనస్ సమస్యపై చట్టం రూపొందివతర్వాత ఉత్పత్తిని కుంటుపర్చే పరిస్థితులు ఎటువంటివీ లేకుండా వుండాలని కోరారు

ఉద్యోగ భద్రత విషయమై రూపొందించిన తీర్మానంలో పారిశ్రామికవివాదాలచట్టాన్ని సవరించాలని క్రమశిక్షణ పేర కార్మికులపై యజమానులు తీసుకున్న చర్యలపై తీర్పు ఇవ్వడానికి లేబరు కోర్టులకు ట్రిబ్యునల్సుకు ఇంకా ఎక్కువ అధికారాలుండాలని కోరారు. ఈ విషయంలో ప్రభుత్వం ఏ మరుపాటు ప్రదర్శించినా లేక ఏ మాత్రం జాప్యంచేసినా అది సహించరాని విషయమని ఈ తీర్మానం హెచ్చరించుతోంది.

జీతాలపై కూడా పరిమితి విధించాలని కోరుతూ రూపొందించిన ఒక తీర్మానంలో గరిష్టవేతనం కనిష్ట వేతనంకంటే 10 రెట్లు మించి వుండరాదని డిమాండ్ చేసారు పట్టణ ప్రాంతాలలో ఆస్తులపై గరిష్టపరిమితి విధించాలని కూడాతీర్మానం కోరుతోంది.

కార్మికుల గృహనిర్మాణ పథకాలు సక్రమంగా అమలుజరగడానికి ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఇంకొక తీర్మానం కోరుతున్నది.

మేనేజింగ్ ఏజెన్సీ పద్ధతిని ప్రవేటు రంగంలో రద్దుచేస్తున్నందుకు హర్షం వెలిబుచ్చుతూ తిరిగి అటువంటి పద్ధతి ఏ రూపంలో వచ్చినాసరే తలెత్తకుండా జాగ్రత్త పడాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు

మేనేజింగ్ ఏజెన్సీ పద్ధతి ద్వారా కొన్ని గ్రూపులు అనేక పరిశ్రమలపై పెత్తనంచేస్తూ పన్నులు ఎగవేయటం దొంగ డబ్బును నిల్వచేయడంవంటి చర్యలపట్ల తమ ఆందోళనను వ్యక్తం చేసారు.

సింహళం నుండి స్వదేశానికి వచ్చే కార్మికులకు తేయాకు తోటలలో పనిచూపించాలని ఒక తీర్మానంలో కోరారు

కనీస వేతనాలచట్టం సక్రమంగా అమలు జరిగేటట్లు చూడటానికి ప్రత్యేక యంత్రాంగాన్ని నెలకొల్పమని ఇంకొక తీర్మానంలో కోరారు

విషయ నిర్ణయక కమిటీ సమావేశానికి శ్రీ కాశీనాథ్ పాండే అధ్యక్షత వహించారు

చౌక దుకాణాలు - రేషనింగ్ విషయంపై తీర్మానాన్ని డా యస్ యల్ కృషికార్ ప్రవేశ పెట్టారు.

పట్టణ ప్రాంతాలలో దేశ మంతటా వెంటనే రేషనింగ్ ప్రవేశ పెట్టి 10 సంవత్సరాల వరకు అమలు జరిపితే ధరల పెరుగుదలను చాలా వరకు అరికట్ట వచ్చునని ఆయన అన్నారు. లేకపోతే ద్రవ్యోల్బణం పెరిగి, నిత్యావసర వస్తువుల కరువు అధికమయి ధరలు చుక్కలంటి కార్మికుల నిజవేతనాలు ఘోరంగా పడిపోతాయని హెచ్చరించారు

800 మందికంటే ఎక్కువమంది ఉన్న ప్రతి పరిశ్రమలలో (పబ్లిక్ ప్రైవేటురంగాలలో) నిత్యావసర వస్తువుల సప్లయికి చౌక దుకాణాలు తెరవాలని కార్మిక స్థాయిసంఘం ఆమోదించిన తీర్మానం అమలు జరగలేదని అందువల్ల ఈ నిర్ణయం ఖచ్చితంగా అమలు జరగాలంటే చట్టం చేయటం అవసరమని తెల్పారు

తిండిగింజలకోసం కార్మికులు వెతుకులాట ప్రారంభించటం మొదలుపెడితే వారు ఉత్పత్తిపై తమ దృష్టి ఏ కేంద్రీకరించలేరనీ తద్వారా ఉత్పత్తి దెబ్బతింటుందని డాక్టర్ కృషికార్ అన్నారు

ఈ తీర్మానానికి పలువురు సభ్యులు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయాయి

ఆహారధాన్యాల వ్యాపారంలో ప్రైవేటు వ్యాపారాన్ని నిర్మూలించి సహకార సంఘాల ద్వారానే కొనుగోలు, పంపిణీ కార్యక్రమాలు జరగాలని శ్రీ జి వి ఆంజనేయశర్మ(ఆంధ్ర) ప్రతిపాదించిన సవరణ వీగిపోయింది

శ్రీ రామన్న (బెంగుళూరు) మాట్లాడుతూ) దేశమంతటా పట్టణప్రాంతాలలో రేషనింగ్ పనికిరాదన్నారు దానివల్ల అవినీతి బ్లాక్ మార్కెట్ పెరుగుతుందని చెప్పారు

శ్రీ యల్ డి గాంధీ (మహారాష్ట్ర) ప్రసంగిస్తూ ఆహారమండలాలను రద్దుచేయాలని కోరారు ఈ తీర్మానం ప్రజాభీష్టాన్ని ప్రతిబింబించటంలేదని అందువల్ల తాను బలపరచటంలేదనీ అన్నారు

కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే ఆహార విధానాన్ని కొనసాగిస్తే ఇంకా ఎక్కువకాలం అధికారంలో కూర్చోలేదని చెప్పారు

పన్నుల ఎగవేత - దొంగడబ్బు విషయమై నిర్ణాయకసభ ఆమోదించిన తీర్మానాన్ని శ్రీ ఆబిద్‌ఆలీ (మహారాష్ట్ర) ప్రతిపాదించారు

పెద్దఎత్తున పన్నుల ఎగవేత సాగిపోవటం దొంగడబ్బు కొందరివద్ద అపారంగా వుండట జాతీయ ప్రణాళికా పురోభివృద్ధికి ఆటంకమని ఈ తీర్మానంలో పేర్కొన్నారు ఈ విషయమై ప్రభుత్వం తీవ్రచర్యలుతీసుకోవాలని కోరారు

దొంగడబ్బును బయటికి లాగటంలో ఐ యన్ టి యు సి అనుబంధ సంఘాలు ప్రభుత్వానికి సహకరించాలని ఆ తీర్మానం విజ్ఞప్తిచేస్తున్నది

శ్రీ యస్ హెచ్ త్రివేది (మహారాష్ట్ర) మాట్లాడుతూ ఆదాయం పన్నుశాఖ ఆశాఖ నిపుణులు పన్నుల ఎగవేయటంలో ప్రజలకు తోడ్పడుతున్నారని విమర్శించారు పన్నుల ఎగవేసే పురానా పెద మనుషుల్ని ప్రభుత్వం ఏమీ చేయకుండా ఊరుకుంటున్నదని అన్నారు దొంగ డబ్బు కలిగివున్న వారి మీద పన్నులు ఎగవేసే వారిమీద ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ దేశంలో కోట్లాది రూపాయల దొంగడబ్బు వున్నదని ఇది అనేక సమస్యలను సృష్టించటంతో పాటు ధరల పెరుగుదలకు దోహదపడుతున్నదని ఈ తీర్మానంపై మాట్లాడిన సభ్యులు అన్నారు

మేనేజింగ్ ఏజెన్సీ పద్ధతిని గురించిన తీర్మానాన్ని కాళీ ముఖర్జీ (పశ్చిమ బెంగాల్) ప్రతిపాదించారు

ఈ మేనేజింగ్ ఏజెన్సీపద్ధతిద్వారా ప్రవేటు రంగంలో గుత్త పెట్టుబడిదారుల ప్రాబల్యం అధికమవుతున్నదన్నారు ఈ తీర్మానంపై ఎక్కువ చర్చ జరగకుండానే ఆమోదించారు.

బోనస్ సమస్యపై తీర్మానాన్ని శ్రీ జి రామానుజం (మద్రాసు) ప్రతిపాదించారు

నష్టం వచ్చిన సంవత్సరం కూడా వేతనాలలో 4 శాతాన్ని బోనస్‌గా ఇవ్వాలని కమిషన్ చేసిన సిఫారసు చాలా అభివృద్ధికరమయిన సిఫారసు అని రామానుజం అన్నారు ఈ సిఫారసువల్ల గతంలో బోనస్‌రాని 40 లక్షల మంది కార్మికులకు బోనస్ వస్తుందనిచెప్పారు

బోనస్ కమిషన్ సిఫారసులను కొదిగా ప్రభుత్వం సవరించినా కనీసబోనస్ కంటే ఎక్కువ బోనస్‌ను పొందుతున్న కార్మికులకు నష్టం కలగనీయనని ప్రభుత్వం తనకు హామీ యిచ్చిందని చెప్పారు గతంలో మేనేజిమెంటుకు కార్మికులకు మధ్య కుదిరిన ఒప్పందాలకు హాని ఏమీవుండదని అన్నారు

పార్లమెంటు ఎదుట ఉపాధ్యాయ ప్రదర్శన

బడ్జెటు సమావేశమప్పుడు

న్యూఢిల్లీ డిసెంబరు 29

ఆయా రాష్ట్రాలలో ఉపాధ్యాయ నియోజకవర్గాలను రద్దుచేయాలనే ప్రభుత్వ చర్యకు నిరసన తెలిపే నిమిత్తం బడ్జెట్ సమావేశం జరిగే సమయంలో పార్లమెంటు భవనం ఎదుట ప్రదర్శనలు జరపటానికి అఖిల భారత సెకండరీ ఉపాధ్యాయ ఫెడరేషన్ నిర్ణయించింది.

ఫెడరేషన్ కార్యవరం గత మూడు రోజులుగా సమావేశమయిన పిమ్మట ఈ నిర్ణయం తీసుకున్నదని ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ సత్యప్రియరాయ్ నే దిక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు

పాక్‌లో ప్రతిపక్ష కార్యకర్తల అరెస్టు

ఢాకా డిసెంబరు 29

ప్రతిపక్షాలన్నీకలిసి బలపరుస్తున్న ఫాతిమా జిన్నా అనుయాయులు ముఖ్య కార్యకర్తలు అయిన 11 మందిని కొమిల్లా చాంద్‌పూర్‌లలో ఒకేసారి పోలీసులు ఆకస్మికంగా అరెస్టు చేశారు

నేషనల్ అవామీ పార్టీ ఢాకానగర్ కమిటీ కార్యదర్శి అబుల్‌హలీమ్ మాజీమంత్రి డి ఎన్ దత్తాబాద అరెస్టు చేయబడినవారిలో ఉన్నారు

శాంతి భద్రతల చట్టం క్రింద వీరిని పోలీసులు అరెస్టు చేశారు

ఇదేవిధంగా ఢాకా మునిసిపల్ కమిటీ ఉపాధ్యక్షుడు క్వాజా మొహియుద్దీన్ అవినీతి నిరోధక చట్టంక్రింద అరెస్టుచేసారు

తిండిగింజల కొరతతో చేనేత కార్మికుల దుస్థితి: సత్యవేడు తా॥ కమ్యూనిస్టు నాయకుల ప్రకటన

వరదయ్యపాలెం, డిసెంబరు 28

చిత్తూరుజిల్లా సత్యవీడు తాలూకాలో చేనేత కార్మికులు తిండిగింజలు లభించక చాలా దురవస్థలకు లోనై ఉన్నారనీ కనుక రాష్ట్రప్రభుత్వం తగు చర్యలు తీసుకొని వారికి ఆహారధాన్యాలను సరఫరా చేయించాలని కోరుతూ సత్యవీడుతాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కల్లూరి బాలకృష్ణయ్యగారు నేడొక ప్రకటన చేశారు

ఆ ప్రకటనలో ఇలా తెలియజేశారు:

"సత్యవీడు తాలూకాలో అధిక సంఖ్యాక గ్రామాలలో చేనేత కార్మికులు కేవలం చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు వీరిలో ఎవ్వరికీ వ్యవసాయ మంటూలేదు రెక్కాడితే డొక్కాడుతుంది మాస్టరు వీవర్లపై ఆధారపడి - దాలీవాలది సంపాదనతో కుటుంబాల నెట్టుకొస్తుంటారు.

ఈ పరిస్థితులలో దేశవ్యాపితంగా సృష్టించబడ్డ కృత్రిమ కరువు యీ తాలూకాలోని చేనేత కార్మికులకు నెత్తిన పిడుగు పడ్డట్టు అయింది గ్రామాలలో గింజపుట్టడలేదు ఆ మాటకొస్తే యీ తాలూకాలో తిండి గింజలు నిల్వలు చుకొన్న భూస్వాములు, వ్యాపారస్తులు యీపాటికే 84 మద్రాసు శేర్ల బస్తా వడ్లు రు. 55-00 చొప్పున మద్రాసుకు పూర్తిగా తరలించేశారు ఈ తరలింపు నిరాఘాటంగా జరుగుతున్న రోజుల్లో కళ్ళుమూసుకొని రివెన్యూ పోలీసు వుద్యోగులు వుండిపోయారు

ఈ రోజు తిండి గింజల కొరత తారాస్థాయికిఅందుకున్నది అదినాదిదినంరెక్కలు ముక్కలుచేసి చేనేత కార్మికులు సంపాదించుకున్న రూకలకు తిండిగింజలు పుటడంలేదు కడకు బ్లాక్ మార్కెట్‌లో కూడా గింజలు పుటడ లేదు మరీ యీ మధ్య వరదయ్యపాళె గ్రామంలో ఒకసందర్భములో మద్రాస్ శేరు బియ్యం రు 2 ల వరకు అమ్మింది

ప్రభుత్వం నామమాత్రంగా చౌకడిపోలను స్థాపించిందేగాని వాటికి బియ్యం సప్లయిచేసే బాధ్యతను విస్మరించింది. ప్రజాందోళనను తట్టుకోలేక చౌకడిపోలనయితే కొన్ని గ్రామాలలో నెలకొల్పినారు గత మాసం రోజులుగా వాటిల్లో బియ్యంలేదు రెవెన్యూ వుద్యోగులను యీ విషయమై అడిగితే సత్యవీడు పట్టణంతప్ప మిగతా గ్రామాల సంగతి తమకు సంబంధంలేదని పంచాయతీసమితి బాధ్యత వహించాలని అంటున్నారు పంచాయతీ సమితి అధికారులు ప్రజల ఆలనాపాలనా చూస్తున్నట్లు లేదు. ఈ తాలూకాలోని ప్రత్యేక పరిస్థితి ఏమంటే - గ్రామాలకు గ్రామాలే చేనేత కార్మికులతో వున్నాయి అట్టి పరిస్థితులలో చేనేత కార్మికులకు చౌక డిపోల ద్వారా బియ్యం సప్లయి కావడంలేదు కడకు బ్లాక్ మార్కెట్టులోనూ బియ్యం లభ్యం కావడం లేదు

ఈ పరిస్థితులే మరొక వారం రోజులపాటు కొనసాగితే వెనుక బెంగాల్ కరువు సందర్భములో దాపురించిన చావులు నేడు సత్యవేడు తాలూకా చేనేత కార్మికుల్లో దాపురించగలవనుటలో సందియంలేదు

మరొక ప్రక్క - గ్రామాలలోవుండే వ్యవసాయకూలీ కార్మికులు-కడకు మధ్య తరగతి రైతులుకూడా నేడు తిండిగింజలకు పడుతున్న బాధలు వర్ణనాతీతం, భూస్వామ్యవర్గం బలంగా వున్న గ్రామాలలో ప్రతిసంవత్సరం వాళ్లు నిల్వచేసిన తిండిగింజలను గడ్డు నెలలయిన నవంబరు డిసెంబరు మాసాల్లో అధిక ధరలకు అమ్ముకోవడం - ప్రతి సంవత్సరం పరిపాటి కాని ఈ సంవత్సరం యేర్పడిన కృత్రిమ ఆహార కొరత దృష్ట్యా ప్రభుత్వం తన నిల్వలను స్వాధీనం చేసుకుంటుందనే భయంలో దీనికితోడు మద్రాసునగరం దాపునవుండికాబట్టి రెవిన్యూ పోలీసు ఉద్యోగులకు లంచాలుయిచ్చి తమ నిల్వలన్నింటినీ ఎప్పుడో మద్రాసుకు తరలింపు చేశారు

కడకు యీ రోజుల్లో వ్యవసాయ పనులకు వచ్చే వ్యవసాయ కార్మికులకు పేద రైతులకుకూడా భూస్వామ్యవర్గం డబ్బు యిస్తున్నారేగాని ప్రతి సంవత్సరం ఇచ్చే లాగ గింజలు యివ్వడంలేదు

ఒకమాసం రోజుల్లో యీ తాలూకాలో క్రొత్తపంట చేతికివచ్చిన వ్యవసాయముపై ఆధారపడే - వ్యవసాయ కూలీలకు నేడు పేదరైతులకు కాస్తా తిండిగింజలు లభ్యం కావచ్చునేమోగాని చేనేత కార్మికులు అధిక సంఖ్యాకులుగా వుండే గ్రామాలలో మాత్రం ఏ మాత్రం పరిస్థితులు మెరుగుకావు క్రొత్త పంట చేతికి వస్తుంది కదా అని ప్రభుత్వాధికార్లు వుదాసీనవైఖరి తీసుకోనున్నట్లు వార్తలు వస్తున్నాయి

కాని తక్షణమే ప్రభుత్వాధికారులు యీ తాలూకాలో చేనేతకార్మికులు అధిక సంఖ్యలో వున్న వరదయ్యపాళె కారిపాకు సత్యవీడు కుందరపాళెం పాలగుంట రాళ్ళకుప్పం ఈటుపాక మదనంబేడు కదూరు మర్దవాడ తదితర గ్రామాలలో శాశ్వతంగా చౌకడిపోలు కొనసాగిస్తూ తగినంత బియ్యం సప్లయిచేయని పక్షంలో క్రొత్తపంట చేతికివచ్చినా చేనేత కార్మికులుమృత్యువువాతపడే పరిస్థితులున్నాయి: ఏమంటే, యీ తాలూకా మద్రాసు నగరాని దాపుల్లో వుండి చేతికొచ్చిన క్రొత్తపంటను భూస్వామ్యవర్గం రెవిన్యూ పోలీసు వుద్యోగుల చేతుల్లో వేసుకొని - అధిక ధరలకు మద్రాసు నగరానికి తరలిస్తారే తప్ప యీ తాలూకాలో అమ్మకానికి పెట్టరు

ఈ అనుభవం గతపక్షం రోజులుగా తెలుస్తూంది బియ్యాకొంత చెదురుమదురుగాకోస్తున్న భూస్వామ్య వర్గం ఆ గింజలను మద్రాసు నగరానికి తరలిస్తున్నారు కళ్లున్న కబోదులుగా ప్రభుత్వాధికార్లున్నారు

కాన తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సత్యవీడు తాలూకా యెడల ప్రత్యేక శ్రద్ధతీసుకొని తగు చర్యలు తీసుకోకపోతే ప్రమాదకర పరిస్థితుల చేనేత కార్మిక వర్గానికి సంభవించగలవు"

వరదయ్యపాళెంలో శేరు బియ్యం రు. 2లు

ప్రభుత్వ దివాళాకోరు విధానాల ఫలితం

వరదయ్యపాళెం డిసెంబరు 28

సత్యవేడు తాలూకా వరదయ్యపాళెం గ్రామంలో యీమధ్య మద్రాసు శేరు పుప్పిడి బియ్యం రు 2/ అమ్మింది ఈ గ్రామంలోని జనాభా దాదాపు నాలుగువేలు ఇందులో మూడువేలకు పైబడి చేనేత కార్మికులు. ఇప్పుడు చౌకడిపో ఒకటివున్నా గత మాసం రోజులుగా అందులో ఒక్కగింజలేదు ఒక వేళ చౌకడిపోకు బియ్యం వచ్చినా నాలుగురోజులపాటు - యే రెండు వందల జనాభాకు మించి అందజేయడంలేదు కాళహస్తినుండి కొందరు వ్యాపారస్తులు బియ్యం తెచ్చి బ్లాక్ మార్కెటులో మద్రాసు శేరు పుప్పిడిబియ్యం రు 1 37 కు అమ్మేవారు ఈ ప్రభుత్వం ఆహార సమస్య యెడల అవలంబించే దివాళాకోరుతనంవలన బ్లాకు మార్కెట్లో నయినా కాళహస్తినుండి వచ్చే బియ్యం రాకడా నిలిచిపోయివుంటే వరదయ్యపాళెంలోని మూడువేలమంది చేనేత కార్మికులు మృత్యువు వాతపడి వుండేవారు

కాని యీ మాసం 15 వ తారీఖున కాళహస్తినుండి బ్లాక్ మార్కెట్ వ్యాపారస్తులు తీసుకొస్తున్న బియ్యాన్ని కాళహస్తి తాలూకా పోటీపార్టీ నాయకుడు శ్రీ పి. వెంకటప్పయ్యగారు కాళహస్తి బస్సుస్టాండులో అటకాయించి అక్కడికక్కడికే అప్పట ప్రజలకు సక్రమమైన ధరకు అమ్మించి వేయడంతో వరదయ్యపాళెంలో ఆ బియ్యం వస్తుందని కాచుకు వుండిన చేనేత కార్మిక కుటుంబాలు ఆ రోజు కటిక పస్తులతో గడిపాయి

ప్రజలకు తిండి పెట్టాల్సి కనీస బాధ్యత వుండి యీ ప్రభుత్వం తప్పుకున్నది. వున్న చట్టాల ఆధారంగా - ఎక్కడైనా ప్రజాప్రతినిధులు సక్రమ చర్యలు తీసుకుంటే యీ ప్రభుత్వాధికార్లు అందాలుమేస్తూ బ్లాక్‌మార్కెట్ దారులకుఉన్నన్న అవకాశాలు ఇందు ద్వారా అరికట్టబడి పరోక్షంగా ప్రజలకు తిండి పెట్టాల్సిన బాధ్యతను విస్మరించిన ఈ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలవలన ప్రజలు పస్తులు పడాల్సిన గతి ఏర్పడుతున్నది.

వరదయ్యపాళెంలో యేర్పడిన అత్యవసర పరిస్థితిని పునమోగించుకొని కొద్దిపాటి నిల్వలున్న వ్యాపారస్తులు మద్రాసు శేరు పుప్పిడిబియ్యం రు 2/ అమ్మారు ఆ ధరకైనా - చేనేత కార్మికులకు కావలసినంత బియ్యం లభ్యమైవుంటే అర్థాకలితోనైనా గడిపేవారు

చేనేత కార్మికు లందరూ ఆ ధరకైనా బియ్యం లభ్యం కానందున అధిక సంఖ్య ప్రజలు కటిక పస్తులతో ఉపవాస ప్రతాలు చేయాల్సివచ్చింది.

ఆ మరునటి రోజు పరెక్కనుండో - బియ్యం గ్రామం వచ్చేవరకు పిల్లాపిగా కుటుంబాలకు కుటుంబాలే కటిక పస్తులతో గడిపారు (వి. వి.)

ఎన్ జి ఓ ల కోర్కెలు న్యాయమైనవి, సమంజసమైనవని తాను వ్యక్తిగతంగా అభిప్రాయ పడుతున్నట్లు మైసూరు మంత్రి శ్రీ కె పుట్టుస్వామి తెలిపారు.

అనకాపల్లిలో 'అరదండాలు' నాటికా ప్రదర్శన

అనకాపల్లి డిసెంబరు 28

నేటిరోజున స్థానిక గౌరీసంఘం హాలులో శ్రీ పడాల రామారావుగారు రచించిన అరదండాలు నాటికను విజయనగరం ప్రజానాట్యమండలివారు ప్రదర్శించారు

ప్రదర్శనకు శ్రీ భమిడిపాటి కామేశ్వరరావుగారు అధ్యక్షత వహించి అల్లూరి సీతారామరాజు రచయిత శ్రీ పడాల రామారావును సభికులకు పరిచయం చేశారు అనంతరం శ్రీ పడాల సీతారామరాజు చరిత్రను అయన బ్రిటిష్ సామ్రాజ్యంపై జరిపిన సముజ్వల స్వాతంత్ర్యపోరాట విశిష్టతను వివరించారు

'ఆంధ్ర శ్రీ' (అల్లూరి సీతారామరాజు) నవలను ఇంగ్లీషులో ముద్రించుటకు అనకాపల్లి తాలూకా పౌరులు రు 1116 00 లను సమర్పించినందుకు వారి ఉదారమును శ్లాఘించారు ముఖ్యంగా రు 116/ లు ఇచ్చిన శ్రీ చీకరాల గురునాథంగారి రు 58 00 లు చదివించిన శ్రీ ఉప్పల పెద వెంకట రమణయ్య శ్రీ బుద్ధి వెంకటపతిరాజుగారి పేర్లను పేర్కొన్నారు అల్యూమినియం కార్మికులు కూడా యీ రు 1116-00 లు ఇవ్వడ లో పాలు పంచుకోవడం సీతారామరాజు చరిత్రపట్ల వారి కున్న చైతన్యమేనని చెప్పారు.

ఈ ధనసేకరణలో విశేషంగా తోడ్పడ్డ శ్రీ బుద్ధా సూరయ్య (మాజీ కౌన్సిలర్) ఆదారి సూరయ్య శ్రీ వాడపల్లి సుబ్బరాజు (తుమ్మపాల ప్రెసిడెంటు) శ్రీ కె అచ్యుత రామారావు శ్రీ శంకర్ గంగారాం శ్రీ ఇంజరపు ముత్యాలు శ్రీ జి నరసింహమూర్తి (మాజీ కౌన్సిలరు) శ్రీ శ్రీరాములు (తిమ్మరాజుపేట) శ్రీ ఆకాశం (నాగులాపల్లి ఉపాధ్యాయులు) గార్లకు తన అభినందనలను తెలియజేశారు

పుదుచ్చేరి రాష్ట్రంలో 15 వేల టన్నుల బియ్యం కొరత ఉందని పుదుచ్చేరి ఆర్థిక మంత్రి శ్రీ కంగేయాన్ నేడు తెలిపారు

తూర్పు సరిహద్దులో పాక్ సైనికుల కాల్పులు

షిల్లాంగ్ డిసెంబరు 29

కచార్ సిల్హట్ సరిహద్దులో పాకిస్తాన్ రైఫిల్‌దళాలు 26 వ తేదీనుండి ఎడతెగనిగా భారత సరిహద్దుపై ముమ్మరంగా కాల్పులు జరుపుతున్నవి

ఇంతవరకు యీ కాల్పుల్లో ఒక భారతీయ పౌరుడు గాయపడ్డాడు రెండు ఆవులు చనిపోయాయి

పాకిస్తానీయులు తేలిక రకం మరతుపాకులను కూడా వుపయోగిస్తున్నారు

భారతీయ సైనికులు యీ రోజే ఆత్మరక్షణకోసం యెదురు కాల్పులు జరిపారు.

కరాచీలో రాజకీయ పక్షాల ఘర్షణలు

తిరిగి కర్ఫ్యూ అమలు

కరాచీ డిసెంబరు 29

అయూబ్‌ఖాన్ అనుయాయులకు ఐక్య ప్రతిపక్షాలను బలపర్చేవారికి మధ్య డ్రిగ్ కాలనీ ప్రాంతంలో గత ఆదివారం నాడు జరిగిన సంఘర్షణలను పురస్కరించుకొని నిన్న రాత్రి కూడా తిరిగి కర్ఫ్యూ విధించారు

ఇది సాయంత్రం నుండి ఉదయంవరకు 12 గంటలకాలం అమలులో వుంటుంది.

గత ఆదివారంనాడు డ్రిగ్ కాలనీలో జరిగిన సంఘర్షణల సందర్భంలో ఒకడు మరణించటం జరిగింది

పాకిస్తాన్ అధ్యక్ష పదవికి జరగబోయే ఎన్నికలు దగ్గర పడుతున్నకొద్దీ వివిధ రాజకీయ పక్షాల మధ్య ఉద్రిక్తత పెరుగుతున్నది.

అయూబ్‌ఖాన్ అనుయాయులు మిస్ ఫాతిమాజిన్నా ఎన్నికల చిహ్నాలను క్రిందపడగొట్టి నాశనం చేయటం ప్రారంభించటంతో ఘర్షణలు చెలరేగాయి

ఐక్య ప్రతిపక్షాల కేంద్రకమిటీ నేడొక ప్రకటనచేస్తూ శాంతి భద్రతలకు తీవ్రప్రమాదమేర్పడిందని గత మూడురోజులనుండి పాలక పార్టీవారి మద్దతుతో గూండాలు ఒక పథకము ప్రకారం లూటీలు గృహదహనాలు ఇంకా ఇతరమైన నేరాలు విచ్చలవిడిగా చేస్తూ స్వైరవిహారం జరుపు తున్నప్పటికి ప్రజలకు రక్షణ కల్పించటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం కావటమేగాక అధ్యక్ష ఎన్నికలలో లాభం పొందాలనే దృష్టితో వారికి మద్దతు ఇవ్వటం కూడా జరుగుతున్నదని తీవ్రంగా విమర్శించింది

తూ. యూరప్ సోషలిస్టు దేశాల ఉమ్మడి మార్కెట్

ఉక్కు పరిశ్రమకు

మాస్కో డిసెంబరు 30

జనవరి నుండి తూర్పు యూరపులోని సోషలిస్టురాజ్యాలు 6 ఉమ్మడిగా ఉక్కు పరిశ్రమ విషయంలో ఒక ఉమ్మడి మార్కెట్‌ను యేర్పాటు చేసుకోవడానికి నిశ్చయించాయి

ఈ విషయాన్ని ప్రావ్దా నిన్న వెల్లడిచేసింది.

ఈ ఉమ్మడి మార్కెట్‌లో హంగరీ పోలెండ్ జకోస్లొవేకియా తూర్పుజర్మనీ బల్గేరియా సోవియట్‌యూనియన్ దేశాలకు సభ్యత్వం వుంది.

ఈసంస్థ నిర్మాణం విషయం గతవేసవిలోనే నిర్ణయం తీసుకోవటం జరిగి నదనీ యీ సంస్థ కేంద్రం బుడాపెస్టులోవుండి పనిచేస్తుందనీ ప్రావ్దా ప్రకటించింది

కేరళ ఎన్నికల కార్యక్రమంపై కాంగ్రెస్ చర్చలు

ఎర్నాకుళం డిసెంబరు 29

కేరళలో జరగబోయే రాష్ట్ర శాసనసభ ఎన్నికల విషయమై చర్చించటానికి కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనవరి 8 వ తేదీ ఉదయం నుండి ఆల్వేలో సమావేశమవుతున్నది.

కాంగ్రెస్‌పార్టీకి సంబంధించిన ఎన్నికల కార్యక్రమం విషయమై వీరు చర్చించగలరని అభ్యర్థుల నిర్ణయంకూడ జరిగే పర్యంతం ఈ సమావేశం ఇక్కడ కొన్ని రోజులు జరగగలదని కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ టి ఓ బావ నే దిక్కడ ప్రకటించారు.

గాజా సమీపంలో సంభవించిన ఒక రోడ్డు ప్రమాదంలో ఐరాస క్రింద పనిచేస్తున్న ఇద్దరు భారతీయులు (రాజా - బెంగుళూరు శ్యామ్‌సింగ్ - డెహ్రాడూన్) మరణించారని ఒకరు తీవ్రంగా గాయపడ్డారని నేడు కయిరోకు చేరిన వార్త ద్వారా తెలుస్తున్నది.

పూంచ్‌లో ఐ.రా.స పరిశీలకులపై పాక్ కాల్పులు

జమ్మూ డిసెంబరు 29

పూంచ్‌రంగంలో నిన్న ఒకచోట పాకిస్తాన్‌సైనికులు ఐరాస పరిశీలకులపై కాల్పులు జరిపారు

పూంచ్‌పట్టణంలోని భారతీయ గస్తీ కేంద్రానికి చాలా చేరువలోకి వచ్చి వారికి కాల్పులు జరిపారు

ఈ పట్టణం పోరాట విరమణరేఖపై వుంది ఈ కాల్పులు జరిగే సమయానికి ఐరాస పరిశీలకు లక్కడే వున్నారు

ఇది జరిగిన మరికొదినేపటికే నూర్‌కోట్ అనేచోటగూడా పాకిస్తానీలు కాల్పులుజరిపారు

ఐరాస పరిశీలకులు అటు వెళ్తుండగా వారిపై తిరిగి కాల్పులు జరిగాయి. వారిని కాపాడేందుకు భారతీయ సైనికులు యెదురు కాల్పులు జరిపారు

గోపాల్ గాడ్సేకు సన్మానాలు

హిందూమహాసభ సభ్యులు పాల్గొనలేదని శ్రీ రాంసింగ్ ప్రకటన

భోపాల్ డిసెంబరు 29

గాంధీజీ హత్యకేసులో జైలు శిక్ష అనుభవించి ఇటీవల విడుదలయిన గోపాల్ గోడ్సేకు సన్మానాలు జరిపిన వారిలో హిందూ మహాసభకు చెందిన సభ్యులు ఏ ఒక్కరూ లేరని హిందూ మహాసభ ఉపాధ్యక్షులు శ్రీ రామ్‌సింగ్ నే డిక్కడ పత్రికావిలేకరులతోజరిపిన గోష్ఠిలో తెలిపారు

గోపాల్ గోడ్సే విడుదలకు సంబంధించిన సమాచారంతమకు ముందుగా తెలియదని కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ఇతని విడుదలకై ఉత్తర్వు జారీచేసిన తరవాతనే తమకు ఆ విషయం తెలిసిందని వీరు చెప్పారు

గోపాల్ గోడ్సేకు జరిపిన పౌరసన్మానాలపై హిందూ మహాసభ అందించిందా అని విలేకరులు వీరిని అడుగగా ఈ సన్మానాలు తమ పార్టీకి సంబంధించిన విషయం గాదు కాబట్టి వీటిపై ఏమిచెప్పటానికి పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్ బెనర్జీ నిరాకరించారని వీరు తెలిపారు

షోంబేకు అమెరికా సైనిక మద్దతు

థామస్ కాంగా వెల్లడి

[illegible] డిసెంబరు 29

గత వేసవిలోనే అమెరికా మోషే షోంబేకు కొన్ని సైనిక పటాలాలను సమకూర్చి పెట్టడానికి వాగ్దానం చేసిందని కాంగో విముక్తి ఉద్యమం ప్రతినిధి స్టాన్లీవిల్లీ ప్రభుత్వ విదేశాంగ మంత్రి అయిన థామస్ కాంగా నిన్న యిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో వెల్లడించారు

లియోపాల్డ్‌విల్లీలోని అమెరికా రాయబారి గత జూలైలో షోంబేకు రాసిన ఒక లేఖలో యీ సమాచారం వున్నట్లూ ఆ లేఖ తమకు చిక్కినట్లు అయన చెప్పారు.

మలేషియా పక్షాన గుర్ఖా సైన్యం

సుకర్నో విమర్శ

జకార్తా డిసెంబర్ 30

ఉత్తర బోర్నియోలో స్వతంత్ర యోధులకూ వారికి అండగా నిలుస్తున్న ఇండోనీషియా వలంటీర్లకూ వ్యతిరేకంగా పోరాడేటందుకు గుర్ఖాసైనికులనుఅనుమతిస్తున్నందుకు ఇండోనీషియా అధ్యక్షుడు డా సుకర్నో నేపాల్‌రాజును విమర్శిస్తూ ఒక ప్రకటనచేశారు

'నేపాల్‌రాజు వలె సహజీవనం గురించి మాట్లాడటం తేలికే అయితే ఇండొనీషియా స్వతంత్రం కోసం పోరాడుతున్న యితర దేశాలు వలసవాదులతో సహజీవనం నెరపడం అసాధ్యం అని అయన యీ ప్రకటనలో చెప్పారు

ఇటలీ ప్రధాని రాజీనామా

రోమ్ డిసెంబరు 29

ఇటలీ ప్రధాని అల్డో మోరో నేడు నూతనంగా ఎన్నికయిన అధ్యక్షుడు సారగాట్‌కుతన రాజీనామాను అందచేశారు

నూతన అధ్యక్షుని ఎన్నిక తర్వాతప్రధాని రాజీనామా చేసే సంప్రదాయం ఇటలీలోవుంది ఈ రాజీనామాను సంప్రదాయానుసారం సారగాట్ తిరస్కరించవచ్చునని అనుకుంటున్నారు

ఇటలీ మాజీ అధ్యక్షుడు సెగ్నీకి మోరో తన కృతజ్ఞతను వెల్లడిస్తూ ఒకప్రకటనచేశారు. సారగాట్ తన కర్తవ్య నిర్వహణలో జయప్రదం కాగలరనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

కొత్త-పాత-వస్తువులు

ప్రతి ఆదివారం ఉదయం 9 గం॥ నుండే టైపుమిషన్సు రేడియోలు సోఫాలు సైకిల్లు గడియారములు, ఫర్నిచరు వాషింగు మిషన్సు యింకా యెన్నో రకముల వివిధ వస్తువులు వేలము వేయబడును ప్రతిరోజు వస్తువులు కొనుట అమ్ముట, ఆక్షన్‌కు తీసుకొనుటయు చేయబడును వస్తువులు తక్కువ ధరలకే లభించును ఇండ్లు అమ్ముకొనువారికి ఇండ్లుకొనుక్కొనువారికి మేమెంతయోఉపయోగపడగలము

వివరములకు: శ్రీ వెంకటేశ్వర - సైకిల్ అండ్ కో ఆక్షనీర్సు
తాలూకా ఆఫీసు ఎదుట, గాంధీనగర్ విజయవాడ 8

విజ్ఞులైన తల్లిదండ్రులు కుటుంబ నియంత్రణకై కొన్‌టాబ్ గర్భనిరోధక మరుగుమాత్రలనే వాడుతారు.
వాడకం అతి తేలిక నమ్మకమైనవి చౌకకు చౌక
ఇండియా ప్రభుత్వం అధికారపూర్వకంగా అనుమతించినవి
వాడక విధానంవివరంగా పెట్టెలోపలి కాగితంలో పేర్కొనబడింది
స్మిత్, స్టానిస్ట్రీట్ & కం, లిమిటెడ్
హైదరాబాద్ విజయవాడ

శుభోదయా వారి —
వారసత్వం
7 వ వారం

సంపాదకవర్గం: కొ(టగిరి రాజగోపాలరావు (అధ్యక్షులు) బుకూరు బలరామమూర్తి తుమ్మల వెంకటరామయ్య విశాలాంధ్ర విజ్ఞానసమితితరఫున ఎడిటర్ ప్రింటర్ అండ్ పబ్లిషర్ కొ(టగిరి రాజగోపాలరావు స్వతంత్ర అను ప్రెస్, విజయవాడ 4